

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

20-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 320 పేజీలు : 10+4 వెల : 6.50


**న్యూఇయర్ వేడుకలపై పోలీసు ఆంక్షలు** 3లో

**సమక్క సారక్క వర్సిటీకి రాష్ట్రపతి ఆమోదం** 7లో

# తేలని ఆ 'ఆరుగురు'

### మిగిలిన మంత్రి పదవులపై ఢిల్లీలో జరగని చర్చలు

### ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపైనే ప్రధానంగా సిఎం మంతనాలు

### ఓడిన ప్రముఖులకు కేబినెట్ ర్యాంక్ నామినేటెడ్ పోస్టులు?

### కాంగ్రెస్ అగ్రనేత కెసి వేణుగోపాల్‌తో చర్చలు

### అందుబాటులో లేని సోనియా, ఖర్గే, రాహుల్

**హైదరాబాద్, డిసెంబర్ 19,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు తీసుకొన్న తొలిసారి ఢిల్లీ గడపతొక్కిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రోజంతా కాంగ్రెస్ పెద్దలతో సమాలోచనలు చేశారు. లోక్‌సభలో ప్రతిపక్షనేతల సస్పెన్షన్ కారణంగా ఇదే రోజు "ఇండియా" కూటమి సమావేశం వుండటంతో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంకవధేరాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి భేటికి అవకాశం లభించలేదు. కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి కెసి వేణుగోపాల్‌తో మాత్రమే సమావేశమైనారు. మంత్రి మండలిలో ఆరు మంత్రిత్వశాఖలు ఇంకా పంపిణీ చేయాల్సి వున్నప్పటికి దానిపై చర్చ కొనసాగలేదని తెలిసింది.మంత్రివర్గంలో చోటు లభించని ఉమ్మడి నిజామాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి ఆదిలాబాద్ జిల్లాల నుంచి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆయా జిల్లాల ప్రజలు ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటన వల్ల ఏదైనా కొత్త పరిణామం చోటు చేసుకుంటుందని ఆశగా ఎదురు చూశారు. ఓడిన నాయకులు కూడా మంత్రి పదవులపై ఆశలు పెంచుకోకుండా ఇప్పటికే ఢిల్లీఅదిష్ఠానం తలుపులు మూసేసింది. మంత్రి మండలిలో స్థానం లభించని జిల్లాల ఎమ్మెల్యేలతో పాటు మరో 8మంది సీనియర్ ఎమ్మెల్యేలు మంత్రి మండలిలో స్థానం కోసం తీవ్రంగా పోటిపడుతున్నారు. అయితే కెసి వేణుగోపాల్‌తో మాత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నామినేటెడెడ్ పోస్టులు,శాసనమండలిలో ఖాళీగా వున్న ఎమ్మెల్సీ పోస్టుల భర్తీ, లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణలో అనుసరించాల్సి విదివిధానాలపై కూడా ≫2



ఢిల్లీలో మంగళవారం తెలంగాణ భవన్ అధికారులతో సిఎం రేవంత్

## తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే కొత్త భవన్

### రెండు రాష్ట్రాల భవన్‌లు, ఆస్తుల విభజనపై సిఎం సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్19:** తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా దేశ రాజధాని ఢిల్లీలో నూతన తెలంగాణ భవన్ నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ భవన్, రెండురాష్ట్రాల మధ్యఉన్న ఉమ్మడిఆస్తుల విభజనపై సిఎం ≫2



మంగళవారం పార్లమెంటు వద్ద ఆందోళన చేస్తున్న రాహుల్, ఇతర విపక్ష ఎంపీలు

## మరో 49 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు

### పార్లమెంట్ వద్ద విపక్ష ఎంపీల ఆందోళన

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** ఈ రోజు లోక్‌సభలో గందరగోళం సృష్టించిన 49 మంది ఎంపిలను సస్పెండ్ చేశారు. ఈ ఎంపిలు మొత్తం శీతాకాల సమావేశాల్లో పాల్గొనే అవకాశం లేకుండా పోయింది. ఈ చర్యతో ప్రస్తుత సెషన్‌లో సస్పెన్షన్‌కు గురైన ఎంపిల సంఖ్య 141కి చేరింది. సోమవారం 33 మంది లోక్‌సభ ఎంపిలు, 45మంది రాజ్యసభఎంపిలు అంటే మొత్తం78మంది ఎంపిలు సస్పెన్షన్‌కు గురయ్యారు. ≫2



వి శేషాద్రి



రిజ్వీ

## 19 మంది ఐఎఎస్‌లకు పదోన్నతులు

### ముఖ్య కార్యదర్శులుగా వి శేషాద్రి, రిజ్వీ

### కార్యదర్శిగా దేవసేన

**హైదరాబాద్, డిసెంబర్ 19 , ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఐఎఎస్‌లకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇద్దరు సీనియర్ ఐఎఎస్‌లకు ముఖ్య కార్యదర్శులుగా పదోన్నతికల్పించింది. మరోక ఐఎఎస్‌కు కార్యదర్శిగా ప్రమోషన్ ఇచ్చింది. అదే విధంగా 2015 బ్యాచ్ ఐఎఎస్‌లకు జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ పే గ్రేడ్, 2011 బ్యాచ్‌కు చెందిన ఇద్దరు అధికారులకు సెలెక్షన్ గ్రేడ్ పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యకార్యదర్శులుగా పదోన్నతి పొందిన వారిలో సిఎం ముఖ్య కార్యదర్శి వి శేషాద్రి (1999) ≫2

## మళ్లీ భారీగా ఐపిఎస్‌ల బదలీ



రవిగుప్తా



అంజనీకుమార్



ఆనంద్



రాజీవ్ రతన్

### డిజిపిగా రవి గుప్తా కొనసాగింపు... రోడ్ సేఫ్టీ డిజిగా అంజనీ కుమార్, ఎసిబి చీఫ్‌గా ఆనంద్

### విజిలెన్స్ బాస్‌గా రాజీవ్ రతన్, సిఐడి చీఫ్‌గా శిఖా గోయల్, రైల్వేకు మహేష్ భగవత్

**హైదరాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరోసారి భారీగా ఐపిఎస్ అధికారుల బదిలీ జరిగింది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి మంగళవారం ఆ దేశాలు జారీ చేశారు. ఎన్నికల సమయంలో ఎన్నికల సంఘం ఆదేశాలతో అనూహ్యంగా డిజిపిగా నియమితులైన రవి గుప్తాను అదే పోస్టులో కొనసాగిస్తూ సర్కారు ఆ దేశాలు జారీ చేసింది. అంతకు ముందు డిజిపిగా వున్న అంజనీ కుమార్‌ను రోడ్ సేఫ్టీ డిజిగా నియమించారు. ఎన్నికల సమయంలోనే ఎన్నికల సంఘం విధుల నుంచి తొలగించిన అప్పటి సిటీ పోలీసు కమిషనర్ ఆనంద్‌ను ఎసిబి డిజిగా నియమించారు. పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఎండిగా వున్న రాజీవ్ రతన్‌ను విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ డిజిగా నియమించారు. సిఐడి విభాగం అదనపు డిజిగా మహిళా భద్రత విభాగం చీఫ్‌గా వున్న శిఖా గోయల్‌ను నియమించారు. సిఐడి ≫2

### 'జూడా'లతో చర్చలు

## సఫలం

### ప్రతి నెల 15న స్టైపెండ్ విడుదల

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ జూనియర్ డాక్టర్లతో వైద్య, ఆరోగ్య మంత్రి దామోదర రాజనర్సింహ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. సకాలంలో స్టైఫండ్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు పిలుపునిచ్చిన జూనియర్ డాక్టర్లతో మంత్రి మంగళవారం సచివాలయంలో చర్చలు జరిపారు. దీంతో సమ్మె చేయాలని నిర్ణయించిన జూడాలు తాత్కాలికంగా సమ్మెను విరమించాలని నిర్ణయించుకున్నారు. మంత్రితో చర్చల అనంతరం జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. స్టైఫండ్ క్రమబద్ధీకరణ కోసం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయడానికి మంత్రి అంగీకరించినట్టు జూడాలు తెలిపారు. అలాగే ప్రతినెలా 15వ తేది వరకు స్టైఫండ్ విడుదల చేస్తామని మంత్రి హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించిన కొత్త సాఫ్ట్‌వేర్‌ను 20 రోజుల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్టు చెప్పారు. డీఎన్‌బీ విద్యార్థులకు 8 నెలలుగా పెండింగ్‌లో ఉన్న స్టైఫండ్ ≫2






మంగళవారం న్యూఢిల్లీలో సమావేశమైన ఇండియా కూటమి నేతలు

## సీట్ల సర్దుబాటుపై 'కూటమి' కమిటీ

### ఎంపీల సస్పెన్షన్‌పై 22న దేశవ్యాప్త ఆందోళనకు 'ఇండియా' పిలుపు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 19:** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్షాల కూటమి 'ఇండియా' నేతలు మరోసారి భేటీ అయ్యారు. ఢిల్లీలోని అశోక హోటల్ ఈ సమావేశానికి వేదికైంది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ, శరద్‌పవార్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్, ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్, పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ, రాహుల్ గాంధీ, ఉద్ధవ్‌ఠాక్రే ఇతర ముఖ్య నేతలు హాజరయ్యారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఎదుర్కొనే వ్యూహాలు, ఉమ్మడి ప్రచారం, పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వంటి అంశాలే ప్రధాన అజెండాగా ≫2

## కరోనా కొత్త వేరియంట్‌పై రాష్ట్రం అప్రమత్తం



### గాంధీ ఆసుపత్రిలో ఏర్పాట్లు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** దేశంలో కొవిడ్ కేసుల సంఖ్య మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసిన నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వం కూడా తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ బారినపడి ఆరుగురు మృతి చెందారు. ఈ పరిణామాలు ప్రజలను మళ్లీ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కరోనా కేసుల పెరుగుదల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమై రాష్ట్రాలకు కీలక సూచనలు చేసింది. రెండేళ్ల క్రితం ఉన్న ఒమిక్రాన్ వేరియంటే కొత్తగా సబ్ వేరియంట్‌గా జేఎన్-1 వేరియంట్‌గా వచ్చి ప్రజలను భయాందోళనలకు గురి చేస్తోంది ఈ వేరియంట్ మూలంగా జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్ప లక్షణాలు ఉంటాయన్నారు. కొంతమందిలో శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కొత్త వేరియంట్ నేపథ్యంలో కేసులు పెరిగితే టెస్టులు చేయడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. రాబయే పండుగల సీజన్ల దృష్ట్యా ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలని, మాస్కులను ధరించాలని ప్రజలకు అధికారులు సూచిస్తున్నారు. కరోనా కేసులకు నోడల్ కేంద్రంగా ఉన్న గాంధీ ఆసుపత్రిని కొత్త వేరియంట్ కేసులు వస్తే చికిత్స నిర్వహించడానికి సిద్ధం చేస్తున్నారు. కొవిడ్ కేసుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు ≫2

### మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటు

## వివరాలివ్వండి

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

### విచారణ రెండు వారాలు వాయిదా



**హైదరాబాద్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై పూర్తివివరాలు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటితో కూడిన ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను వాయిదా వేసింది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటు, భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ), తీవ్రనేరాల దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని అభ్యర్థిస్తూ టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు జి నిరంజన్ దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం సిజే ధర్మాసనం విచారించింది. బ్యారేజ్ కుంగుబాటు తర్వాత నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటి అధికారులు సందర్శించి నిర్మాణంపై పలు అనుమానాలు వ్యక్తం చేశారని, కుంగుబాటుపై ప్రజల్లో కూడా ఆందోళన నెలకొన్నదని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. నేషనల్ డ్యాంసేఫ్టీ అథారిటికి కూడా పలు ఫిర్యాదులు ఆందాయని నివేదించారు. పిల్లర్లు కుంగిన విషయాన్ని రాష్ట్రపతి, గవర్నర్ ,కేంద్ర ప్రధాన ఎన్నికలకమీషనర్, సిఎస్‌కు లేఖలు రాసినట్లు కోర్టుకు తెలిపారు. ఎన్నికల కమిషనర్‌కు ≫2



## నేడు అసెంబ్లీలో శ్వేతపత్రం

### గత పదేళ్లలో ఆర్థిక లోటుపాట్లపై ప్రభుత్వం సమీక్ష

### విద్యుత్ రంగంపై కూడా ఇచ్చేందుకు సిద్ధం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణ పగ్గాలు చేపట్టిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, విద్యుత్ సంస్థల నిర్వహణ గుర్చి ప్రజల ముందుంచాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో బుధవారం తిరిగి ప్రారంభం అవుతున్న అసెంబ్లీ సమావేశాల్లో వీటిపై శ్వేత పత్రాన్ని విడుదల చేయబోతోంది. రాష్ట్ర ఆవిర్భావం నుండి కేసీఆర్ సర్కార్ అధికారంలో ఉన్నంత వరకూ వివిధ రూపాల్లో ఖజానాకు వచ్చిన ఆదాయం, చేసిన వ్యయం, తెచ్చిన అప్పులు తదితర రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి సంబంధించిన పూర్తి వివరాలతో శ్వేత పత్రం విడుదల చేయనుంది. ప్రత్యేకించి అప్పుల విషయమై 2014 నుండి క్రమంగా బడ్జెట్ ఏ విధంగా లోటులోకి వెళ్లిందనే దానిపై సభ ముందుంచనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఇప్పటికే నివేదికలు రూపకల్పనలో చివరి దశలో ఉన్నట్లు సమాచారం. ఆర్థిక శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో మొత్తం రూ.2.59 లక్షల కోట్ల ఆదాయం వస్తుందని బడ్జెట్‌లో పేర్కొనగా అక్టోబరు వరకూ రూ.2.16 లక్షల కోట్లు వచ్చింది. అదే నవంబరు నాటికి రూ.1.15 లక్షల కోట్లు సమకూరాయి. ఇందులో అప్పులు, కేంద్ర గ్రాంటులు ఉన్నాయి. కేంద్రం నుండి రూ.41,259.17 కోట్లు వస్తుందని అంచనా వేయగా అక్టోబరు నాటికి రూ. 3,835.91 కోట్లు వచ్చింది. అప్పుల విషయానికి వస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ. 38,234 కోట్లు తీసుకోవాలను కుంటే ఈ మొత్తం అసెంబ్లీ ఎన్నికల ఫలితాల కంటే ముందే నవంబరులో తీసుకుంది. ఈవిధంగా సగటున నెలకు దాదాపు రూ. 5 వేల కోట్లు అప్పు తెచ్చింది. దీంతో రాష్ట్ర అప్పు ప్రస్తుతం దాదాపు రూ.5.3 లక్షల కోట్లను దాటింది. 2014 జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ ప్రభుత్వ అప్పు రూ.75,577 కోట్లగా ఉండగా, ఇప్పుడది సెప్టెంబరు నాటికి రూ.5 లక్షల కోట్ల దాటింది. ఈ అప్పులకు 8 నుండి 16 శాతం వరకూ వడ్డీలు చెల్లిస్తోంది. ప్రతీ నెలా ఈ లెక్కన అసలుకింద సుమారు 213 కోట్ల రూపాయలు, ≫2

## నిజామాబాద్ హత్యల కేసులో నిందితుల అరెస్టు



3లో

పథకం ప్రకారమే ఈ దారుణం

కామారెడ్డి ఎస్పీ సింధు శర్మ వెల్లడి



హైదరాబాద్‌లో మంగళవారం ప్రజావాణికి పోటెత్తినజనం

## ప్రజావాణికి పోటెత్తిన జనం

3లో

### ఒకేరోజు 5126 దరఖాస్తులు

### వినతులను స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్



ప్రజావాణిలో వినతులు స్వీకరిస్తున్న మంత్రి పొన్నం



గువాహతిలో మంగళవారం జనావాసాల్లోకి వచ్చిన పులిని పట్టుకొని తరలిస్తున్న అధికారులు

# తేలని ఆ 'ఆరుగురు'

≫ చర్చలు కొనసాగినట్లు విశ్వసనీయవర్గాల భోగట్టా. ఈ క్రమంలో ఆరు మంత్రి మండలి పోస్టుల ఖాళీల భర్తీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓ నిర్ణయానికి వచ్చినా రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గే నుంచి మాత్రం ఏలాంటి సంకేతాలు రాలేదు. షెడ్యూల్ కంటే ముందుగానే లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి సంక్రాంతి పండుగ తరువాత అభ్యర్థులను ప్రకటిస్తామని గాంధీభవన్‌లో సోమవారం జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీలో రేవంత్‌రెడ్డి ప్రకటించారు. వీటిపై కాంగ్రెస్ పెద్దలతో సమాలోచనలు చేశారు. అయితే ఈ అంశాలపై తుదినిర్ణయం చేసే ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ,రాహుల్,ప్రియాంకతో ముఖ్యమంత్రి చర్చించే అవకాశం దొరకలేదు. కెసి వేణుగోపాల్‌తో మాత్రమే నామినేటెడ్ పోస్టులు ఎమ్మెల్యే పదవుల భర్తీపై చర్చలు సాగించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన వారికి మంత్రి మండలిలో తీసుకోవద్దని ఇప్పటికే ఖరాఖండిగా విధానపరమైన నిర్ణయం తీసుకున్నారు. అయితే ఓడిపోయిన ప్రముఖులు షబ్బీర్ అలీ, తూర్పుజయప్రకాశ్‌రెడ్డి, మొగిలి సునీత వంటి వారికి క్యాబినెట్ ర్యాంకుతో సమానమైన కార్పొరేషన్‌చైర్మన్ పదవులు ఇచ్చేందుకు కాంగ్రెస్‌హైకామాండ్ యోచించే అవకాశం వుందని తెలిసింది. ముఖ్యంగా రేవంత్‌రెడ్డి తొందరగానే నామినేటెడ్ పోస్టులు కాంగ్రెస్ శ్రేణులకు ఇవ్వాలనే సంకల్పంతో వున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్రంగా కృషిచేసిన కాంగ్రెస్ శ్రేణులకు నాయకులకు ప్రజాసేవ చేయడానికి అవకాశాలు కల్పించి వారికి గుర్తింపు ఇవ్వాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందే నామినేటెడ్ పదవుల పందేరం చేస్తే మరింత ఉత్సాహంతో కార్యకర్తలు పనిచేస్తారని ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్ణయాన్నిఅదిష్ఠాం ముందుపెట్టారు.

# భారీగా ఐపిఎస్‌ల బదిలీ

≫ చీఫ్‌గా ఒక మహిళా అధి కారి నియమితులవడం ఇదే తొలిసారి. తెలంగాణ పోలీసు అకాడమి డైరెక్టర్‌గా పోలీసు సంక్షేమం, క్రీడల విభాగం అదనపు డిజిగా వున్న అభిలాష్ బిస్త్‌ను నియమించా రు. సౌమ్యా మిశ్రాను జైళ్ల శాఖ అదనపు డిజిగా నియమించారు. సిఐడి చీఫ్‌గా వున్న మహేష్ భగవతను రైల్వే విభాగం అదనపు డిజిగా నియమించారు. పోలీసు ఆర్గనైజేషన్ విభాగం అదనపు డిజిగా కూడా ఆయన వుంటారు. వెయిటింగ్‌లో వున్న అనిల్ కుమార్‌ను ఎస్‌ఐబీ చీఫ్‌గా నియమించారు. సైబరాబాద్ కమిషనర్‌గా పనిచేసి న స్టీఫెన్ రవీంద్రను హోంగార్డుల విభాగం ఐజిగా నియమించారు. పోలీసు సంక్షేమం, క్రీడల బాధ్యతలను కూడా ఆయన చూస్తారు. రాచకొండ అదనపు పోలీసు కమిషనర్‌గా వున్న డాక్టర్ తరుణ్ జోషిని మల్టీ జోన్ 2 ఐజిగా నియమించగా అక్కడ వున్న చంద్రశేఖర్ రెడ్డిని పోలీసు పర్సనల్ విభాగానికి బదిలీ చేశారు.

డ్రగ్స్ కంట్రోల్ బోర్డు ఐజిగా వున్న కమలాసన్ రెడ్డికి అబ్కారీ విభాగం కమిషనర్ బాధ్యతలను కూడా అప్పగించారు. తెలంగాణ పోలీసు అకాడమి అదనపు డైరెక్టర్‌గా వున్న ఎ.ఆర్ శ్రీనివాస్‌ను ఎసిబి డైరెక్టర్‌గా నియమించారు. పి అండ్ ఎల్ ఐజిగా వున్న ఎం.రమేష్‌ను పోలీసు హౌసింగ్ బోర్డు అదనపు బాధ్యతలను కూడా నిర్వహిస్తారు. జోన్ 3 డిఐ జిగా వున్న రమేష్ నాయుడును సిఐడిలో నియమించారు. వెయిటింగ్‌లో వున్న వి.సత్యనారాయణను సిటీ సాయుధ బలగం జాయింట్ సిపిగా నియమించగా అక్కడ వు న్న శ్రీనివాసులును డిజిపి కార్యాలయానికి బదిలీ చేశారు. మహిళా భద్రతా విభాగం డిఐజిగా వున్న సుమతిని నిఘా విభాగ కార్యకలాపాలను పర్యవేక్షించే ఎస్‌ఐబి డిఐజిగా నియమించారు. ఎస్‌ఐబి విభాగంలో ఒక మహిళా అధికారి నియమితులవడం ఇదే తొలిసారి. పోలీసు అకాడమిలో డిప్యూటీ డైరెక్టర్‌గా వున్న శరత్‌చంద్ర పవార్‌ను సిటీ పోలీసు విభాగంలో సెంట్రల్ జోన్ డిసిపిగా నియమించారు. కాగా తాజా బదిలీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మహిళా భద్రతా విభాగానికి బాస్ లే కుండా పోయారు. ఈ విభాగం చీఫ్‌గా వున్న శిఖా గోయల్ సిఐడి బాస్‌గానూ అమెకు డిప్యూటీగా వున్న సుమతిని ఎస్ఐబిలోనూ నియమించారు. కాగా మల్టీ జోన్ 1 ఐజిగా వున్న షా నవాజ్ ఖాసీంను సిఎం రేవంత్ రెడ్డి పేషీలో కార్యదర్శిగా నియమించిన వారం రోజులు కావస్తుండగా ఆయన స్థానంలో ఇంకా ఎవరిని నియమించలే దు. దీంతో పాటు పలు జోన్లలో డిఐజి పోస్టులు, పలుచోట్ల ఎస్‌పి స్థాయి పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇదే సమయంలో పలువురు అధికారులు తమ పోస్టులతో పా టు అదనంగా మరికొన్ని పోస్టుల బాధ్యతలను నిర్వహిస్తున్నారు.

# నేడు అసెంబ్లీలో శ్వేతపత్రం

≫ వడ్డీ కింద దాదాపు 1,750 కోట్ల రూపాయలను చెల్లిస్తోంది. దీంతో ఆదాయం పోను నెలకు సుమారు రూ.2 వేల కోట్లు లోటు ఏర్పడుతోంది. ఇక విద్యుత్ రంగానికి వస్తే దీనిపైన కూడా అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల చేయాలని ప్రస్తుత సర్కార్ నిర్ణయించింది. విద్యుత్ సంస్థలు తీసుకున్న అప్పులు రూ. 81,516 కోట్లు, నష్టాలు రూ.50,275 కోట్లు ఉన్నాయి. ఇవి కాకుండా ప్రభుత్వ కార్యాలయాలు, ఎత్తిపోతల పథకాలకు వాడుకున్న కరెంటుకు సంబంధించి నెల నెల బిల్లులు చెల్లించకపోవడంతో అవి 28,861 కోట్ల రూపాయలకు చేరాయి. వీటిలో 2014 జూన్ నుండి ఈ ఏడాది అక్టోబరు వరకూ రావాల్సిన బకాయిల్లో అత్యధికంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి రూ.14,172 కోట్లు, మిషన్ భగీరథ రూ.3,559 కోట్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ రూ.3,932 కోట్లు, పంచాయితీరాజ్ రూ.3,993 కోట్లు, మున్సిపల్ రూ.1,183 కోట్ల బకాయిలు ఉన్నాయి. 2023-24లో కరెంట్ బిల్లుల ద్వారా రూ.43,221 కోట్ల ఆదాయం వస్తుందని, అయితే రూ.54,060 కోట్ల ఆదాయం అవసరమవుతుందని అంచనా వేశాయి. ఇక ఖర్చుకు సంబంధించి డిస్కంలకు రూ.43,525 కోట్లు అవుతుందని లెక్కకట్టాయి. మొత్తంగా రెండు పంపిణీ సంస్థలు రూ.10,535 కోట్ల లోటులో ఉంటాయని తేల్చాయి. కాగా సబ్సిడీ కింద రాష్ట్ర ప్రభుత్వం నుండి దాదాపు 55 వేల కోట్లకు పైగా రావాల్సి ఉండగా, వీటి వసూళ్లకు విద్యుత్ సంస్థలు ఎప్పుడూ ఒత్తిడి తెచ్చిన దాఖలాలు లేవు. వీటన్నింటినీ శ్రేత పత్రంలో పేర్కొనే అవకాశాలు ఉన్నట్లు అధికవర్గాలు వెల్లడించాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:19/12/23

DAY - SINGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 126845
2nd Prize Rs.7000/- 04872
3rd Prize Rs.3500/-
13836 20385 28792 56292 56498
71423 83856 87543 89372 99698
4th Prize Rs.200/-
0906 1291 2147 2285 3319 4188 5096
6008 6300 9927
5th Prize Rs.100/-
1282 1883 2110 2601 6019 6602 8575
9028 9475 9477
6th Prize Rs.50/-
0022 1352 2590 4731 6585 7736 8890
0048 1491 2605 4909 6599 7794 8960
0172 1560 2927 5046 6672 7809 9066
0178 1574 3364 5188 6716 7886 9174
0266 1702 3478 5415 6740 7892 9327
0360 1842 3672 5511 6876 8210 9361
0473 1897 3843 5538 6907 8320 9421
0746 1946 3885 5587 6941 8408 9437
0794 1970 3891 5859 7005 8443 9518
0848 2031 4037 5968 7093 8586 9841
0948 2340 4146 6031 7214 8604
1203 2387 4239 6067 7230 8729
1220 2399 4307 6210 7231 8738
1233 2412 4339 6405 7301 8801
1236 2568 4547 6459 7321 8804

DAY - KUIL SERIES Dr No:218
1st Prize Rs.100000/- 417284
2nd Prize Rs.7000/- 61924
3rd Prize Rs.3500/-
00842 09850 19908 38953 43529
47179 49662 79701 82744 99051
4th Prize Rs.200/-
0383 0704 3313 4696 5992 6328 7994
8114 8804 9638
5th Prize Rs.100/-
1073 2303 3421 3553 3802 4394 4856
7090 8309 9191
6th Prize Rs.50/-
0022 1348 2733 4398 6219 8085 9219
0025 1480 2734 4646 6240 8252 9534
0176 1581 2956 4759 6424 8323 9573
0219 1653 3188 4776 6735 8415 9664
0264 1712 3559 4920 6743 8486 9678
0354 1813 3586 4990 6746 8489 9688
0359 1903 3640 5002 6897 8552 9730
0361 2063 3645 5042 7005 8611 9780
0447 2064 3820 5242 7219 8708 9786
0490 2105 4038 5266 7332 8777 9960
0647 2213 4156 5497 7384 9003
0738 2384 4159 5823 7689 9062
0823 2528 4167 5951 7914 9108
1035 2538 4179 6116 7924 9143
1209 2708 4350 6206 7969 9171

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:19/12/23

DAY - ROSA SERIES Dr No:218
1st Prize Rs.100000/- 174949
2nd Prize Rs.7000/- 94206
3rd Prize Rs.3500/-
03804 12146 38750 44113 57800
60773 64700 68915 83116 85602
4th Prize Rs.200/-
0708 1882 2421 2860 3664 5226 5571
6744 7565 9246
5th Prize Rs.100/-
0543 1993 2079 3654 5125 5172 7901
7932 8852 8901
6th Prize Rs.50/-
0011 1577 3214 4028 5706 7017 8550
0054 1623 3249 4155 5732 7047 8621
0422 1799 3261 4245 5942 7125 8988
0503 1948 3264 4311 5981 7137 9015
0587 2036 3306 4364 6103 7251 9080
0630 2296 3352 4551 6309 7307 9230
0646 2304 3476 4578 6415 7342 9308
0705 2360 3504 4741 6483 7430 9506
0706 2538 3584 4807 6487 7528 9707
0809 2595 3691 4827 6580 7594 9821
0930 2647 3710 4835 6582 7660
0952 2664 3740 5132 6692 7665
0994 3020 3887 5210 6747 8145
1339 3082 3923 5427 6759 8273
1529 3126 3942 5474 6818 8289

DAY - DEAR SERIES Dr No:218
1st Prize Rs.100000/- 739303
2nd Prize Rs.7000/- 26719
3rd Prize Rs.3500/-
14126 26735 27714 38649 39666
47533 63727 70432 78308 91027
4th Prize Rs.200/-
1659 2355 4706 5594 5596 7655 7662
8652 8928 9243
5th Prize Rs.100/-
0418 0496 1889 2834 5147 5879 7217
8409 8476 8911
6th Prize Rs.50/-
0099 1342 3159 5514 6931 8142 9480
0114 1495 3277 5604 6953 8170 9504
0158 1674 3534 5770 7144 8179 9595
0495 1679 3711 5847 7317 8486 9607
0522 1864 4277 5891 7333 8765 9689
0586 2087 4417 5911 7504 8822 9762
0654 2103 4433 5976 7526 8887 9811
0748 2264 4531 6240 7597 8969 9823
0759 2354 4546 6470 7608 9103 9881
0823 2615 4673 6539 7623 9141 9939
0871 2619 4701 6576 7737 9296
1120 2650 5074 6602 7786 9319
1149 2705 5301 6619 7815 9385
1175 2910 5379 6733 8015 9407
1295 3104 5511 6859 8054 9425

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:19/12/23

DAY - THANGAM SERIES Dr No:218
1st Prize Rs.100000/- 252115
2nd Prize Rs.7000/- 61458
3rd Prize Rs.3500/-
00175 29104 30715 40546 50467
55977 66274 77920 80822 94476
4th Prize Rs.200/-
0037 1586 2013 3689 4392 5928 8637
8940 9942 9989
5th Prize Rs.100/-
1031 1951 2010 5803 6990 7441 8054
8176 8555 8933
6th Prize Rs.50/-
0056 1670 2800 4472 5893 7374 9010
0087 1751 3162 4500 5980 7451 9080
0095 1855 3301 4529 6020 7478 9109
0247 2017 3611 4734 6308 7498 9213
0356 2024 3645 4910 6353 7730 9235
0436 2077 3665 5094 6497 7811 9462
0588 2171 3680 5097 6549 8225 9540
0606 2179 3747 5104 6655 8303 9794
0824 2211 4031 5309 6659 8315 9828
0915 2316 4034 5345 6667 8459 9935
1075 2361 4129 5363 6918 8504
1109 2408 4251 5367 6921 8550
1163 2561 4277 5779 6954 8707
1227 2718 4301 5824 7121 8743
1274 2784 4368 5839 7308 8852

DAY - VAIRAM SERIES Dr No:77
1st Prize Rs.50000/- 386891
2nd Prize Rs.7000/- 13003
3rd Prize Rs.3500/-
32845 56415 58096 74922 78214
82569 87627 88388 88755 90322
4th Prize Rs.200/-
0090 1679 1888 2388 3435 4794 5469
5644 6055 7047
5th Prize Rs.100/-
1491 1944 1960 3404 3483 5208 6442
7762 8042 8997
6th Prize Rs.50/-
0037 1167 2580 3782 6181 8229 9377
0114 1260 2660 4272 6393 8242 9484
0243 1419 2716 4314 6453 8298 9505
0255 1426 2906 4604 6589 8392 9513
0333 1477 2917 4891 6606 8448 9520
0377 1547 2970 5053 6724 8520 9726
0458 1749 3006 5178 6846 8650 9762
0495 1759 3019 5231 6871 8677 9803
0550 1822 3047 5289 7044 8737 9834
0696 1851 3122 5414 7108 8764 9892
0699 2263 3371 5588 7151 8850
0945 2342 3497 5605 7550 8923
1023 2437 3535 5706 7759 9115
1047 2444 3657 5740 7761 9204
1103 2556 3686 6166 7832 9298

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:19/12/23

DAY - NALLANERAM SERIES Dr No:218
1st Prize Rs.50000/- 292174
2nd Prize Rs.7000/- 80311
3rd Prize Rs.3500/-
05844 10001 21186 50572 54963
66355 66707 67303 77590 91598
4th Prize Rs.200/-
0352 0827 1306 2971 3853 4872 4917
5159 6508 6546
5th Prize Rs.100/-
1291 1663 1855 2846 3612 4314 5418
7158 7173 8455
6th Prize Rs.50/-
0189 2448 4173 5730 7187 8342 9517
0531 2458 4184 5750 7269 8357 9536
0752 2567 4346 5833 7294 8454 9623
0847 2810 4365 5960 7335 8524 9639
0939 2998 4433 6135 7357 8525 9670
0967 3055 4442 6419 7403 8580 9690
1073 3126 4510 6428 7551 8723 9693
1150 3165 4685 6544 7610 8829 9697
1382 3505 4712 6566 7840 8856 9915
1617 3618 4974 6625 7946 8870 9916
2022 3633 5219 6854 7988 8874
2164 3636 5355 6872 8015 8984
2233 4003 5413 6882 8025 9004
2309 4113 5628 7096 8204 9071
2360 4149 5700 7144 8279 9117

DAY - MANI SERIES Dr No:77
1st Prize Rs.50000/- 697492
2nd Prize Rs.7000/- 57359
3rd Prize Rs.3500/-
00434 14491 38730 38765 40880
55409 62733 73889 78839 87253
4th Prize Rs.200/-
0999 1946 4399 5102 6116 7347 7844
8498 8801 9507
5th Prize Rs.100/-
1637 3222 3986 6903 7227 8067 8311
8714 9652 9721
6th Prize Rs.50/-
0151 1304 2933 4089 5245 6746 9189
0260 1459 3014 4105 5304 7162 9413
0323 1554 3068 4391 5368 7175 9471
0396 1557 3088 4442 5406 7369 9500
0450 1797 3097 4489 5410 7402 9551
0551 1853 3276 4503 5473 7496 9587
0557 2027 3283 4816 5632 7650 9631
0615 2154 3330 5004 5777 7767 9837
0756 2178 3451 5019 5876 8264 9913
0774 2272 3489 5021 5883 8365 9944
1040 2318 3510 5039 6122 8485
1079 2632 3562 5040 6131 8657
1163 2641 3765 5135 6153 8918
1217 2687 3805 5197 6230 9099
1247 2832 3981 5232 6422 9166

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:19/12/23

DAY - KUMARAN SERIES Dr No:218
1st Prize Rs.50000/- 425146
2nd Prize Rs.7000/- 36764
3rd Prize Rs.3500/-
07594 09389 11565 19441 32550
53741 58082 58379 61526 70421
4th Prize Rs.200/-
0597 0824 1086 3040 4626 6023 6078
7516 8430 9417
5th Prize Rs.100/-
0634 2395 2434 3434 4847 5534 6612
8288 8712 9031
6th Prize Rs.50/-
0001 1551 2826 4095 5777 7076 8793
0094 1612 2934 4135 5906 7081 8864
0203 1660 3042 4136 5943 7216 8985
0265 1715 3156 4229 5948 7269 9087
0343 1817 3206 4247 6019 7331 9563
0613 1853 3227 4366 6028 7420 9624
0620 1972 3315 4445 6121 7457 9684
0767 1974 3461 4600 6151 8012 9918
0860 2119 3464 4978 6726 8092 9950
0984 2125 3644 5058 6785 8127 9967
1059 2211 3713 5085 6836 8191
1190 2230 3860 5098 6895 8319
1200 2478 3975 5246 6905 8343
1239 2672 3990 5402 7039 8511
1248 2759 4027 5737 7052 8623

DAY - VISHNU SERIES Dr No:218
1st Prize Rs.50000/- 534241
2nd Prize Rs.7000/- 53347
3rd Prize Rs.3500/-
11149 35436 38921 55717 57569
67750 88438 90891 92953 97332
4th Prize Rs.200/-
1123 2268 2470 2573 3594 5938 6157
6395 7292 8076
5th Prize Rs.100/-
0390 1216 1279 5441 6370 6499 7417
7811 8323 9733
6th Prize Rs.50/-
0167 1256 2624 4954 6789 8197 9484
0207 1275 2644 4972 7019 8276 9515
0219 1302 2663 5024 7104 8295 9618
0258 1331 2734 5154 7295 8381 9643
0279 1355 2748 5166 7328 8578 9654
0317 1676 2787 5378 7411 8611 9719
0318 1743 3233 5399 7433 8721 9777
0574 1901 3290 5506 7584 8826 9814
0691 2038 3300 5521 7699 8853 9825
0779 2258 3441 6084 7769 8984 9919
0821 2337 3818 6312 7800 9120
1050 2346 3969 6352 7880 9299
1054 2517 4406 6447 7934 9412
1078 2568 4758 6656 8002 9434
1253 2616 4785 6753 8148 9437

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:19/12/23

SWARNALAXMI SERIES Dr No:218
1st Prize Rs.50000/- 843327
2nd Prize Rs.7000/- 54464
3rd Prize Rs.3500/-
19364 21622 32210 32759 43919
65448 76139 76900 87455 98637
4th Prize Rs.200/-
1898 2314 3246 6493 6853 7117 7576
8014 8450 9129
5th Prize Rs.100/-
0402 0622 0950 1381 3231 4320 4349
8256 8596 8792
6th Prize Rs.50/-
0002 0876 2257 3307 4744 5971 8182
0105 1017 2305 3430 4753 6029 8200
0126 1042 2309 3519 4774 6274 8606
0227 1062 2556 3563 4877 6585 8635
0277 1127 2674 3584 4998 6589 8854
0290 1200 2687 3626 5025 6795 8987
0341 1341 2761 3865 5030 6813 9504
0354 1434 2819 3899 5113 7012 9652
0445 1527 2853 3974 5134 7129 9747
0458 1551 2894 4019 5253 7342 9851
0612 1684 3030 4107 5344 7484
0679 1794 3047 4136 5385 7545
0698 1802 3084 4173 5465 7600
0711 1836 3232 4286 5611 7762
0803 1911 3263 4705 5885 8034

DAY - LION SERIES Dr No:77
1st Prize Rs.50000/- 742977
2nd Prize Rs.7000/- 42146
3rd Prize Rs.3500/-
18137 29418 31626 39917 42212
53384 64986 75732 86244 97727
4th Prize Rs.200/-
0148 1511 4680 5006 5040 5936 6878
8197 8489 8932
5th Prize Rs.100/-
1270 1704 4511 5429 6186 6611 8831
9291 9296 9826
6th Prize Rs.50/-
0113 0984 2565 4969 6094 7113 8712
0209 1103 2970 5077 6099 7182 8897
0303 1456 3172 5163 6103 7314 9167
0311 1600 3216 5287 6130 7322 9262
0340 1734 3329 5289 6324 7387 9308
0377 1800 3388 5425 6385 7420 9399
0445 2002 3551 5467 6432 7646 9490
0471 2024 3654 5503 6514 7695 9692
0515 2152 3820 5561 6609 8073 9743
0643 2185 3845 5596 6681 8110 9964
0723 2245 4024 5699 6725 8247
0731 2257 4062 5749 7022 8313
0732 2267 4141 5776 7033 8324
0762 2429 4405 5993 7080 8332
0976 2522 4562 6068 7101 8705

# మరో 49 మంది ఎంపీలపై సస్పెన్షన్ వేటు

≫ సస్పెండ్ అయిన ఎంపీల్లో డానిష్ అలీ, ప్రతిభాసింగ్, దినేష్ చంద్ర యాదవ్, ఎస్టీ హసన్, శశిథరూర్, సుప్రియాసూలే, డింపుల్ యాదవ్, రవనీత్ సింగ్ బిట్టు ఉన్నారు. దీంతోపాటు ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సుశీల్ కుమార్ రింకూ, కాంగ్రెస్‌కు చెందిన మనీష్ తివారీ, చంద్రశేఖర్ ప్రసాద్, మాలారాయ్, కార్తీ చిదంబరం కూడా సస్పెండ్ అయ్యారు. ఎంపీల సస్పెన్షన్ ప్రతిపాదనపై పలువురు విపక్ష సభ్యులు నినాదాలు చేస్తూనే ఉన్నారు. ఎంపీని తిట్టినవాడు సభలో కూర్చుంటాడని, ప్రశ్నించిన వారిని సస్పెండ్ చేస్తున్నారని, ఇది ఏ ప్రజాస్వామ్యమని ఓ ఎంపీ అన్నారు. నియంతృత్వానికి నిస్సిగ్గ పలకాలి. లోక్‌సభలో ప్లకార్డులతో నిరసన తెలిపి, హెచ్చరించిన తర్వాత కూడా రచ్చ కొనసాగించినందుకు ఈ ఎంపిలను సస్పెండ్ చేశారు. మహాబలిసింగ్, ఎం.ధనుష్‌కుమార్, ఎస్.సెంథిల్‌కుమార్, దినేశ్వర్ కామత్‌లను కూడా సస్పెండ్ చేశారు. కొత్త సభకు ఎవరూ ప్లకార్డులు తీసుకురాకూడదని ఇప్పటికే నిర్ణయించామని, అయినా అదే చేశారని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అన్నారు. ఈ ఎంపిలందరినీ శీతాకాల సమావేశాల మొత్తానికి సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ తర్వాత, డింపుల్ యాదవ్ మాట్లాడుతూ, మేము మా అభిప్రాయాలను తెలియజేయాలనుకుంటున్నాము కాబట్టి ఈ చర్య తీసుకున్నాము. పార్లమెంట్ భద్రత విషయంలో జరిగిన పొరపాట్లపై చర్చ జరగాలని, ప్రభుత్వం సమాధానం చెప్పాలని మాత్రమే కోరుతున్నామని అన్నారు. పోలీసులంతా అమిత్ షా ఆధ్వర్యంలోనే ఉన్న తర్వాత ఇక్కడికి వచ్చి ఎందుకు మాట్లాడలేకపోయారని ఫరూక్ అబ్దుల్లా అన్నారు.

# సీట్ల సర్దుబాటుపై 'కూటమి' కమిటీ

≫ ఈ సమావేశంలో చర్చించనున్నన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తుల కోసం చర్చలు జరిపేందుకు కాంగ్రెస్ పార్టీ అయిదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేసింది. 22న దేశవ్యాప్త ఆందోళనకు ఇండియా కూటవమి పిలుపు నిచ్చింది. ఎంపిల సస్పెన్షన్‌కు నిరసగా కూటమి దేశవ్యాప్త ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించింది. జాతీయ కూటమి కమిటీ పేరుతో ఏర్పాటు చేసిన ఈ కమిటీ కన్వీనర్‌గా పార్టీ సీనియర్ నేత ముకుల్ వాస్నిక్‌ను నియమించింది. రాజస్థాన్, చత్తీస్‌గఢ్‌ల మాజీ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాత్, భూపేష్ బఘేల్, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, సీనియర్ నేత మోహన్ ప్రకాశ్‌లు ఈ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. ఇది తక్షణమే అమలులోకి వస్తుందని పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. లోక్‌సభ ఎన్నికల్లో ఇతర పార్టీలతో పొత్తులు ఏర్పరచుకునే విషయమై అన్ని అంశాలను ఈ కమిటీ పరిశీలిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిగా మల్లికార్జునఖర్గే పేరును ఈ సమావేశంలో పశ్చిమబెంగాల్ సిఎం, టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ప్రతిపాదించారు. పిఎం రేసులో తన పేరును తెరపైకి తతీసుకురావడం పట్ల ఖర్గే విముఖత వ్యక్తం చేస్తూ సున్నితంగా తతిరస్కరించారని విపక్ష కూటమి వర్గాలు తెలిపాయి. లోక్‌సభ ఎన్నికల ముందు ఇండియా కూటమి ప్రధాని అభ్యర్థిపై ఎలాంటటి నిర్ణయం తీసుకోదనని, ఎన్నికల అనంతరమే ప్రధాని ఎవరనేది ఖరారు చేస్తారని మమతా సోమవారం వెల్లడించగా మరుసటటి రోజే ఈ విషయంలో ఆమె యూటర్న్ తీసుకున్నారు. ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్ నిర్వహిస్తున్న ఈ నాలుగవ సమావేశంలో లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల షేరింగ్ అంశమే ఈ సారి సమావేశంలో కీలక ఎజెండాగా ఉంది. పార్లమెంట్‌లో భద్రతా ఉల్లంఘన వ్యవహారంలో హోం మంత్రతి అమిత్ షా ప్రకటన చేయాలనే డిమాండ్‌పై విపక్షాలకు,బిజెపికి మధ్య రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో ఇండియా కూటమి సమావేశం జరుగుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, లోక్‌సభలో సీట్ల షేరింగ్ కోసం అయిదుగురు సభ్యులతో కూడిన నేషనల్ అలయెన్స్ కమిటీని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. సీట్ల సర్దుబాటు వ్యవహారంపై కూటమి భాగస్వాములతో కమిటీలోని నలుగురు సీనియర్ నేతలు సంప్రదింపులు జరుపుతారు. ఈ కమిటీకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మోహన్ ప్రకాష్ సారథ్యం వహిస్తారు. ఆయన కమిటీ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. కమిటీ సభ్యులుగా మాజీ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్, భూపేష్ బఘేల్, కేంద్ర మాజీ మంత్రులు సల్మాన్ ఖుర్షీద్, ముకుల్ వాస్నిక్ ఉంటారు. 2024 సార్వత్రిక ఎన్నికల కోసం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే నేషనల్ అలయెన్స్ కమిటీని ఏర్పాటు చేశారని, తక్షణం ఇది అమల్లోకి వస్తుందని పార్టీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రకటించారు.



తమిళనాడులోని తూతుకుడిలో వరదలు ముంచెత్తడంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం

# తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే కొత్త భవన్

≫ రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. ఈ మేరకు ఢిల్లీలోని తన నివాసంలో మంగళవారం తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్,భవన్ ఓఎస్డీ సంజయ్ జాజుతో ఆయన సమీక్ష జరిపారు. భవన్ మొత్తం విస్తీర్ణం ఎంత? అందులో ఉన్న భవనాలు,వాటి స్థితి,అందులో తెలంగాణ వాటా వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడిగా 19.781 ఎకరాల భూమి ఉందని అధికారులు తెలిపారు. ఇందులో ఉమ్మడి భవన్ పరిధిలోని 8.781 ఎకరాల్లో శబరి బ్లాక్,అంతర్గత రోడ్లు,గోదావరి బ్లాక్,3.359 ఎకరాల్లో ఓల్డ్ నర్సింగ్ హాస్టల్, 7.641 ఎకరాల్లో పటౌడి హౌస్ ఉన్నాయని అధికారులు తెలిపారు. తెలంగాణ వాటా కింద ఎంత భూమి వస్తుందని సిఎం ప్రశ్నించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం మన రాష్ట్రం తెలంగాణకు 8.245 ఎకరాల భూమి వస్తుందని,ఏపీకి 11.536 ఎకరాలు(41.68:58.32 నిష్పత్తిలో) వెళుతుందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ప్రస్తుత భవనాల స్థితి, అధికారులు,సిబ్బంది నివాస గృహాల స్థితిపై సిఎం ఆరా తీశారు.మూడు,నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించినవి కావడంతో చాలా వరకు శిథిలావస్థకు చేరాయని, మరమ్మతులు చేయిస్తున్నామని రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్ తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేలా నూతన భవనం నిర్మించుకుందామని ఈ సందర్భంగా సిఎం అన్నారు. అంతకు ముందు రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తుల విభజనపై దృష్టి సారించాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన ప్రస్తుతం భవన్ మ్యాప్‌ను పరిశీలించారు. ఆస్తుల విభజనపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఇదిలా ఉండగా, సిఎం రేవంత్‌రెడ్డి ఒక రోజు పర్యటన ముగించుకుని బుధవారం ఉదయం తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు.

# కరోనా కొత్త వేరియంట్‌పై రాష్ట్రం అప్రమత్తం

≫ చేస్తున్నారు. ఎప్పుడు రోగులు వచ్చినా చికిత్సలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశించగా.. అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా కరోనా వార్డులో బెడ్స్‌ను సైతం ఏర్పాటు చేస్తున్నారు. రాబోయే రోజుల్లో క్రిస్‌మస్, న్యూ ఇయర్ వేడుకలు, సంక్రాంతి పండుగ సందర్భంలో కొత్త వేరియంట్ కట్టడికి అందరూ సిద్ధంగా ఉండాలని అధికారులు, ప్రభుత్వం సూచించింది.

**రాష్ట్రంలో మళ్లీ కోవిడ్ కేసులు... 4 కేసులు నమోదు**

తెలంగాణ రాష్ట్రంలో మరోసారి కోవిడ్ కేసుల కలకలం మొదలైంది. కొత్తగా నాలుగు కోవిడ్ పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. మంగళవారం ఆరోగ్య సిబ్బంది402 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 9 కోవిడ్ యాక్టీవ్ కేసులు ఉన్నట్లు వైద్య ఆరోగ్య శాఖ బులిటెన్‌లో తెలిపింది. వారు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నట్లు తెలిపింది. దాదాపు 6 నెలల తర్వాత రాష్ట్ర ప్రభుత్వం కోవిడ్ బులిటెన్ విడుదల చేసింది.

# వినియోగదారుల సంతృప్తికే అత్యంత ప్రాధాన్యత

## దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ఫరూఖీ

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** వినియోగదారులకు సంతృప్తికరమైన సేవలు అందించడానికే అత్యంత ప్రాధాన్యత నివ్వాలని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ ఫరూఖీ స్పష్టం చేశారు. ఇందుకు అనుగుణంగా సిబ్బంది పనిచేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం మండల, సర్కిల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యమైన విద్యుత్ సఫరా చేయడంతో పాటు, వినియోగదారులకు సత్వర సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతగా పేర్కొన్నారు. అధికారులు తనిఖీలు నిర్వహించి వినియోగదారుల ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది అందరూ తమ పరిధిలో తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. కార్యాలయాల సమయాల్లో, అవసరమైన సమయాల్లో వినియోగదారులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి క్రమశిక్షణా రాహిత్యాన్ని సహించకూడదని హెచ్చరించారు. వినియోగదారుల నుండి ఫిర్యాదులు ఎల్లప్పుడూ స్వీకరించాలని, ఈ విషయంలో వారికి తగిన గౌరవం ఇవ్వాలని తెలిపారు. వీటన్నింటిపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులను సిఎండి ఫరూఖీ ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 20-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
అష్టమి మ.1.07, ఉత్తరాభాద్ర రా.11.10,
వ.ఉ.7.24-8.55, దు.ఉ.8.44-9.28,
2) రా.10.47-11.38
శుభసమయం లేదు, మూల కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** గంటలు గంటలుగా ప్రతివిషయంలోనూ ఆలోచించే విధానాలకు స్వస్తి చెబుతారు.

**వృషభం :** పొరపాటు సమాచారాన్ని విని నిజమని నమ్ముతారు. పొదుపు పథకాలపైన దృష్టిని సారిస్తారు.

**మిథునం :** మీ ప్రణాళికలు ఆలోచనలు, పద్ధతులు నిర్దిష్టమైన రూపాన్ని సంతరించుకోగలుగుతాయి.

**కర్కాటకం :** ఆధునిక కాలానికి తగిన విధంగా వ్యవహార శైలిలో మార్పులను చేయాలని భావిస్తారు.

**సింహం :** అనుకూలమైన ఉత్తర్వులను అందుకుంటారు. చురుకుదనాన్ని కలిగి ఉంటారు.

**కన్య :** గృహం మార్పు చేయాలన్న ఆలోచనలు చోటు చేసుకుంటాయి. ఓర్పు కలిగి ఉంటారు.

**తుల :** అధిక ధనవ్యయం ఉన్నప్పటికీ సర్దుబాట్లను చేయగలుగుతారు. ఆర్థిక స్థితి ప్రతికూలంగా ఉంటుంది.

**వృశ్చికం :** చాలా వరకు నేడు మీ అభిప్రాయాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడతాయి. ధనలాభం.

**ధనుస్సు :** వస్త్రధారణ, అలంకరణ పట్ల ఎక్కువ శ్రద్ధను కనబరుస్తారు. సమస్యలు తగ్గుముఖం పడతాయి.

**మకరం :** ఉన్నత విద్య, విధి నిర్వహణలో సంతృప్తిని వ్యక్తపరుస్తారు. వస్తు కొనుగోలు.

**కుంభం :** ఇంచుమించుగా ప్రతివిషయంలోనూ ఎంతోకొంత అనుకూలతను సాధిస్తారు.

**మీనం :** నిజమైన ప్రేమాభిమానాలను కనబరచే వారిని గుర్తించగలుగుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# కుంగుబాటు వివరాలివ్వండి

≫ ఎందుకు లేఖలు రాశారని పిటిషనర్ న్యాయవాదిని సిజె ప్రశ్నించగా, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున లేఖ రాయాల్సి వచ్చిందని నివేదించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల కమిషనర్ పంపిన లేఖపై సిఎస్ చర్యలు తీసుకున్నారా ? అని అదనపు అడ్వకేట్ జనరల్ రజినికాంత్ రెడ్డిని ధర్మాసనం ప్రశ్నించింది. వాదనలు విన్న ధర్మాసనం పూర్తి వివరాలు సమర్పించాలని సిఎస్, సాగునీటి శాఖ ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. విచారణ వాయిదా వేసింది.

# ఐఎఎస్‌లకు పదోన్నతులు

≫ విద్యుత్ శాఖ జెఎండి సయ్యద్ ముర్తుజా అలీ రిజ్వీ (1999 ) ఉన్నారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌గా ఉన్న శ్రీదేవసేన (2008) కు సూపర్‌టైం స్కేల్ పదోన్నతి కల్పిస్తూ అదే పోస్టులో నియమించింది. అదే విధంగా 2011 బ్యాచ్‌కి చెందిన పాటిల్ ప్రశాంత్ జీవన్ , కిల్లు శివకుమార్ నాయుడుకు సెలెక్షన్ గ్రేడ్ (లెవల్13 ) పదోన్నతి కల్పించింది. 2015 బ్యాచ్‌కి చెందిన 14 మంది ఐఎఎస్‌లకు జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ గ్రేడ్ స్కేల్ పదోన్నతులు ఇచ్చింది. పదోన్నతులు పొందిన వారిలో పమేలి సత్పతి, అనురాగ్ జయంతి, గౌతమ్ పొట్రు, రాహుల్ రాజ్, భవజ్ మిశ్రా, ఎం సత్యశారదాదేవి, నారాయణరెడ్డి, ఎస్ హరీష్, జి రవి, కె నిఖిల, అయేషా మస్రత్ ఖతూన్, ఎస్ సంగీత సత్యనారాయణ, ఎస్కె యాస్మీన్ బాషా, ఎస్ వెంకటరావు ఉన్నారు. పదోన్నతులు కల్పిస్తూ వారు ప్రస్తుతం పనిచేస్తున్న పోస్టుల్లోనే కొనసాగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

# 'జూడా'లతో చర్చలు సఫలం

≫ త్వరలోనే విడుదల చేసేందుకు మంత్రి అంగీకరించారని వెల్లడించారు. ప్రైవేటు కాలేజీల పీజీ, ఇంటర్న్‌షిప్ విద్యార్థుల స్టైఫండ్‌పై సంబంధిత అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చినట్టు జూడాలు తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రికి నూతన భవనం నిర్మించేందుకు మంత్రి అంగీకరించారని, రెండు నెలల్లో శంఖుస్థాపన చేస్తామని చెప్పారని జూడాలు తెలిపారు.పెరిగిన వైద్య సీట్లకు అనుగుణంగా హాస్టళ్ల సదుపాయం మెరుగుపరిచేందుకు కూడా మంత్రి సానుకూలంగా స్పందించారని జూడా నేతలు తెలిపారు. పీజీ, ఇంటర్న్‌షిప్ వైద్య విద్యార్థుల పనివేళలకు సంబంధించి విధి విధానాలు ఖరారు చేసేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని చర్చల్లో నిర్ణయించినట్టు జూనియర్ వైద్యుల సంఘం నేతలు తెలిపారు.

# రామాలయం థీమ్‌తో వజ్రాల హారం

**అయోధ్య, డిసెంబరు 19:** అయోధ్యలో రూపుదిద్దుకుంటున్న రామాలయం ప్రారంభోత్సవం తేదీ దగ్గర పడుతుండడంతో భక్తులలో ఉత్సాహం నెలకొంటోంది. మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా తన వెంట రామందిర ప్రతి రూపాన్ని తీసుకెళ్లారు. తాజాగా సూరత్‌లో ఒక వ్యాపారి రామ మందిరం నేపథ్యంలో వజ్రాల హారాన్ని తయారు చేయించారు. ఈ వజ్రాల హారంలో ఐదువేల అమెరికన్ వజ్రాలు ఉపయోగించామని సదరు వ్యాపారి తెలిపారు. హారం తయారీలో రెండు కిలోల వెండిని వినియోగించామన్నారు. అలాగే 40 మంది కళాకారులు ఈ డిజైన్‌ను 35 రోజుల్లో పూర్తి చేశారన్నారు. దీనిని ఎలాంటి వాణిజ్య ప్రయోజనం కోసం తయారు చేయలేదని, అయోధ్యలోని రామాలయానికి కానుకుగా అందజేస్తామని తెలిపారు. అయోధ్యలోని శ్రీరామ జన్మభూమిలో నూతనంగా నిర్మితమైన ఆలయంలో జనవరి 22న బాల రాముని విగ్రహ ప్రతిష్ట జరగనుంది. ప్రపంచంలోని కోట్లాది మంది రామ భక్తులు ఈ వేడుకల కోసం ఎదురు చూస్తున్నారు. శ్రీరాముని ప్రాణప్రతిష్ట వేడుకలు జనవరి 16 నుంచి ప్రారంభం కానున్నాయని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కానున్నారు. వివిధ సంప్రదాయాలకు చెందిన సాధువులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ వేడుకల భద్రతా ఏర్పాట్ల గురించి అయోధ్య రేంజ్ ఐటీ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ అయోధ్యలో భద్రతా ఏర్పాట్లు ఎప్పుడూ కట్టుదిట్టంగా ఉంటాయన్నారు. సీఆర్‌పీఎఫ్, యూపీ ఎస్ఎస్ఎఫ్, పీఎస్ఇ, సివిల్ పోలీసులు నిత్యం పహారా కాస్తారన్నారు. కొత్త భద్రతా ప్రణాళికల ప్రకారం ఇక్కడికి వచ్చే ప్రతీ ఒక్కరినీ తనిఖీ చేస్తామని అన్నారు. అనుమతి లేకుండా డ్రోన్లు ఎగరేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే నదీతీరం గుండా కూడా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. వేడుకల సందర్భంగా 37 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.




# వందేళ్ల స్కూలుకు వందనం

## హైదరాబాద్ పబ్లిక్ స్కూలు శతాబ్ది వేడుకల్లో రాష్ట్రపతి ముర్ము

## విద్యార్థులను ఉన్నతస్థాయికి చేర్చిన గురువులకు కృతజ్ఞతలు

**హైదరాబాద్ (బేగంపేట) డిసెంబరు 19, ప్రభాతవార్త :** హైదరాబాద్ పబ్లిక్ స్కూలు శతాబ్ది ఉత్సవాల్లో తాను పాల్గొనడం సంతోషదాయకంగా ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. బేగంపేట హైదరాబాద్ పబ్లిక్ స్కూలు (హెచ్‌పీఎస్) శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల ప్రారంభోత్సవం కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమానికి ద్రౌపదిముర్ముతోపాటు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మంత్రి సీతక్క, అతిథులుగా హాజరై ప్రారంభించారు. ముందుగా హైదరాబాద్ పబ్లిక్ స్కూలు వంద సంవత్సరాల ప్రస్థానాన్ని తెలియజేస్తూ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మ్యూజియాన్ని రాష్ట్రపతి సందర్శించారు. పాఠశాల ప్రారంభమైన రోజు నుంచి నేటి వరకు హెచ్‌పీఎస్ సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ మ్యూజియంలో ఏర్పాటు చేసిన ఫోటోలను ఆమె ఆసక్తిగా తిలకించారు. ముఖ్యంగా పాఠశాలలో విద్యను అభ్యసించి జాతీయ, అంతర్జాతీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారి వివరాలను ఇక్కడ పొందుపరిచారు. వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలలో ఉన్న ప్రముఖుల గురించి హెచ్‌పీఎస్ సొసైటీ ప్రతినిధులు రాష్ట్రపతికి వివరించారు. పాఠశాల ప్రారంభమైన నాటి పరిస్థితులతో పాటు కాల క్రమంలో మారుతూ వస్తున్న పాఠశాల ప్రస్తుత పరిస్థితులను ఫోటోల రూపంలో కళ్లకు కట్టినట్లు ఏర్పాటు చేసారు. చదువుతో పాటు క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యత, క్రీడా ప్రాంగణాలు, వసతుల గురించి వివరిస్తూ విధ్యార్థులు సాధించిన విజయాల గురించి ప్రస్తావించారు. అనంతరం పలువురు విద్యార్థులతో రాష్ట్రపతి ముచ్చటించారు. వారి భవిష్యత్ ఆలోచనలు, ప్రస్తుతం చదువుల తీరు, క్రీడలు తదితర అంశాల గురించి రాష్ట్రపతి వారితో ముచ్చటించి తెల్సుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము మాట్లాడుతూ ఈ వంద సంవత్సరాలలో విధ్యార్థులను చదువులో ఉన్నత స్థాయికి తీసికెళ్లిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. మైక్రోసాఫ్ట్ సిఇఒ పద్మభూషన్ నాగేశ్వరరావు లాంటి అనేక మంది ఈ హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో చదివిన వారున్నారని అన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూలులో చదువినటువంటి విధ్యార్థుల ప్రతిభ వల్ల భారతదేశ గౌరవం కూడా పెరుగుతూ వస్తుందన్నారు. పాఠశాలలోని విధ్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాద్యత గురువుల దేనని అన్నారు. విద్యార్థులు పర్యావరణం మరియూ ప్రకృతి పైన మరింత అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులందరూ తమ స్వార్ధ ప్రయోజనాలు కాకుండా వేరేవారికి సహాయపడేలా అలవాటు చేసుకోవాలన్నారు.

### గరుడపక్షిని జ్ఞాపికగా అందజేసి అభినందన

హెచ్ పీ ఎస్ లో చదివిన విధ్యార్థులు గరుడ పక్షిలా ఉన్నత స్థాయిలో విహరించాలనేది యాజమాన్యం సిద్దాతం. అందుకూ పాఠశాలకు గరుడ పక్షిని చిహ్నంగా పెట్టారు. అలాంటి గరుణ పక్షి చిహ్నంతో రూపొందించిన ఫోటో ఫ్రేమ్‌ను రాష్ట్ర పతి ద్రౌపది ముర్ముకు హెచ్ పీ ఎస్ సొసైటీ అధ్యక్షుడు గుస్తీ జే నోరియా జ్ఞాపికగా అందజేసారు. అంతకు ముందు చిన్నారులతో కల్సి ఆయన రాష్ట్రపతికి మొక్కను బహుకరించగా, రాష్ట్రపతి చిన్నారులకు చాక్లెట్లను అందించారు.

### ఆకట్టుకున్న సంప్రదాయ నృత్యప్రదర్శనలు

ఈ ముగింపు వేడుకల సందర్భంగా ప్రారంభోత్సవ వేదికపై ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కూచిపూడి, తెలంగాణా సంప్రదాయ నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఒకే వేదికపైన విభిన్నమైన నృత్యాలు, చిన్నారుల డ్యాన్సులతో చిన్నారులు ఆహుతులను మంత్రముగ్దులను చేసారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, గవర్నర్ తమిళిసై, మంత్రి సీతక్కలు నృత్యాలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు, హెచ్‌పీఎస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం హైదరాబాద్ పబ్లిక్ స్కూలు శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, మంత్రి సీతక్క తదితరులు

# నకిలీ విత్తనాల నష్టం కంపెనీలే చెల్లించాలి

## వ్యవసాయ మంత్రి నాగేశ్వరరావు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** నకిలీ విత్తనాల వల్ల రైతులకు ఏదైనా నష్టం సంభవించినట్లయితే అందుకు విత్తన కంపెనీలదే బాధ్యతని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఇందుకుగాను నష్ట పరిహారాన్ని విత్తన కంపెనీలే చెల్లించాలని చెల్లించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన సమావేశంలో పేర్కొన్నారు. నకిలీ విత్తనాల సరఫరా లేకుండా చూడాలన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ, విత్తన ధృవీకరణ, వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు, విత్తన కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ల వారీగా భూముల డిజిటల్ సర్వే చేపట్టాలి

## సిఎం రేవంత్‌కు చాడ లేఖ

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సర్వే నంబర్ల వారీగా భూముల డిజటల్ సర్వే చేపట్టాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డికి ఆయన మంగళవారం లేఖ రాశారు. ధరణి పోర్టల్‌లోని లొసుగులను తక్షణమే పరిష్కరించేందుకు అఃలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. 90 సంవత్సరాల క్రితం భూసర్వే జరిగిందని, ప్రస్తుతం చాలా చోట్ల సర్వే నంబర్ల హద్దు రాళ్ళు లేనందువల్ల భూ వివాదాలు పెరిగిపోతున్నాయని లేఖలో పేర్కొన్నారు.

**BEFORE THE HONE'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 799 of 2023**

HDFC Bank Ltd., ...Applicant
AND
M/s. Classic Chemist And Another ...Defendant(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **M/s. Classic Chemist,** Rep By its proprietor, Mr. Vijay Kumar Kanodia, H. N. 4-1-833, Big Bazar, Maheshwari Palace Mall, Abids, Hyderabad, Telangana State - 500001. Email ID: vkkanodia9999@gmail.com, vkumar9999@yahoo.co.in ..**Defendant No. 1**
2. **Mr. Vijay Kumar Kanodia,** S/o. Mr. K. Gajanan, Age: Major, Occ: Business, H. NO. 5-9-1108-2b and 2c, New Bharatiya Vidhya Bhavan, Gunfoundry, King Koti, Himayathnagar, Hyderabad, Telangana - 500029. Email ID: vkkanodia9999@gmail.com, vkumar9999@yahoo.co.in ...**Defendant Mo. 2**
...**Defendents**

Please take the summons in the above **O. A. No.799/2023** filed by the Applicant for Recovery of money of **Rs. 68,61,950/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"Vaartha" Telugu Daily** Hyderabad District Edition newspaper and posted the matter to **23-01-2024.**

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are hereby required to show cause on **23.01.2024 at 10.30 a.m.** at Debts Recovery Tribunal–II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001 in person or by an Advocate duly instructed as to why the reliefs prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this Day of 7th December 2023.
(By order of the Court)
**Asst. Registrar**
**Debts Recovery Tribunal - II**
**Hyderabad.**

# నిజామాబాద్‌లో ఆరుగురి హత్య కేసు.. నిందితుల అరెస్టు

## పథకం ప్రకారమే ఈ దారుణం.. కామారెడ్డి ఎస్‌పి సింధుశర్మ

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన నిజామాబాద్ జిల్లా మాక్లూర్‌లో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురి దారుణ హత్య కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఆస్తిని కాజేసేందుకే ప్రశాంత్ అనే వ్యక్తి తన సహచరులతో కలిసి ఈ దారుణానికి ఒడిగట్టినట్లు కామారెడ్డి ఎస్‌పి సింధు శర్మ మంగళవారం నాడు మీడియాకు వెల్లడించారు. ప్రసాద్ అనే వ్యక్తికి మాక్లూర్‌లో ఓ ఇల్లు వుందని, అయితే వ్యక్తిగత కారణాలతో అతను తన కుటుంబంతో కలిసి మరో ప్రాంతంలో వుంటున్నాడని, ఈ క్రమంలో మాక్లూర్‌లో గల అతని ఇంటిని కాజేసేందుకు ప్రశాంత్ అనే వ్యక్తి కుట్ర పన్నాడని ఎస్‌పి తెలిపారు. ఇందులో భాగంగా ప్ర సాద్‌కు బ్యాంకు నుంచి రుణం ఇప్పిస్తానని నమ్మించి అతని ఇంటిని ప్రశాంత్ తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించు కున్నాడని ఎస్‌పి తెలిపారు. అనంతరం బ్యాంకు నుంచి రుణం ఇప్పించకపోవడం తో ఇద్దరి మధ్య తగాదాలు జరిగాయని, దీంతో ప్రసాద్‌పై కక్ష పెంచుకున్న ప్రశాంత్ గత నవంబర్ రెల 29వ తేదీన మాక్లూర్‌లోని మదన పల్లి అటవీ ప్రాంతంలో నిర్జన ప్రదేశానికి ప్రసాద్‌ను తీసుకువెళ్లి తన అనుచరులు బానోత్ వంశీ, గగులోత్ విష్ణుతో పాటు మరో మైనర్ బాలుడితో కలిసి శవాన్ని అక్క డే పూడ్చి పెట్టాడని ఎస్‌పి వెల్లడించారు. దీని తరువాత ప్రసాద్‌ను పోలీసులు అరెస్టు చేసి జైల్లో వుంచారని నమ్మించి అతని భార్య శాన్వికను నిజామాబాద్‌లోని బాసర వంతెన వద్దకు తీసుకువచ్చి హత్య చేసి శవాన్ని నదిలో పడవేశారని ఎస్‌పి తెలిపా రు. అదే రోజున ప్రసాద్ చెల్లి శ్రావణిని మెదక్ జిల్లా వడియారం వద్దకు తీసుకువెళ్లి హత్యచేసి శవాన్ని తగులపెట్టారని ఎస్‌పి తెలిపారు. కాగా ఈ నెల నాలుగవ తేదీన ప్రసాద్ ఇద్దరు కవల పిల్లలను మెండోరా సోన్ బ్రిడ్జి వద్ద చంపేసి శవాలను నీళ్లలో పడవేశారని సింధు శర్మ తెలిపారు. కాగా ఈ నెల 13వ తేదీన ప్రసాద్ మరో చెల్లి స్వప్నను సదాశివనగర్ మండలం భూంపల్లి మండలం వద్ద చంపేసి శవాన్ని తగుల పెట్టారని ఎస్‌పి తెలిపారు. ప్రసాద్ కుటుంబాన్ని అంతం చేసేందు కు ప్రశాంత్ పథకం ప్రకారం వారిని ముందుగా నిజామాబాద్ లాడ్జిలో వుంచి ఒకరి తరువాత మ రొకరిని హత్య చేశాడని ఎస్‌పి వెల్లడించారు. ఆరుగురిని ప్రసాద్ తో పాటు అతని అనుచరులు గగులోత్ విష్ణు, బానోత్ వంశితో పాటు మరో మైనర్ బాలుడు హత్య చేయగా ఇందులో ప్రసాద్ తల్లి వడ్డమ్మ పాత్ర కూడా వుందని ఎస్‌పి తెలిపారు. హతులలో నలుగురి మృతదేహాలు లభించగా మరో ఇద్దరివి ఇంకా లభించలేదని వీటి కోసం గాలిస్తున్నామని ఆమె తెలిపారు. ఆరుగు రిని చంపిన ప్రశాంత్ చివరగా ప్రసాద్ తల్లిని కూడా చంపాలని యత్నించగా ఆమె నిజామాబాద్‌లో లాడ్జి నుంచి పారిపోవడంతో ప్రాణాలతో బయటపడిందని ఎస్‌పి వివరించారు. నిందితుల వద్ద నుంచి హతుల మృతదేహాలను తరలించేందు కు వాడిన కారు, ఒక బైక్, ఐదు సెల్‌ఫోన్లు, 30 వేల రూపాయల నగదు, ప్రసాద్ ఇంటికి సంబంధించిన భూ పత్రాలు స్వాధీనం చేసుకున్నామని ఆమె తెలిపారు. ఐదు సెల్‌ఫోన్లు హతులవని నిర్ధారణ అయ్యింద ని, సదాశివనగర్‌లో ఈ కేసును విచారిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కేసును మరింతగా విచారించేందుకు నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారించనున్నామని సింధుశర్మ చెప్పారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసిన పోలీసులను ఎస్‌పి అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్‌పి సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి పోటెత్తిన జనం

## ఒకేరోజు 5,126 దరఖాస్తులు

## భూసమస్యలు, ఇళ్లు, ఉద్యోగాల గురించే అధికం

## వినతులను స్వీకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ప్రజాసమ్యలపై దరఖాస్తులు స్వీకరించేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి జనం పోటెత్తారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో చేపట్టిన ఈ కార్యక్రమానికి రాష్ట్రం లోని వివిధ జిల్లాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చారు. ప్రజావాణికి వచ్చిన వారి నుంచి బిసిసంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ వినతులను స్వీకరించారు. పింఛన్లు, ఇళ్లు, ఉద్యోగాలు, రవాణా రంగంలో బిల్లులు తగ్గించాలనే వినతులతో పెద్దఎత్తున జనాలు రావడంతో ప్రజాభవన్ ముందు భారీగా ట్రాఫిక్ ఏర్పడింది. వాహనాలను క్రమబద్ధీకరించిన పోలీసులు ఆర్జీదారులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అధికశాతం ఫిర్యాదులు ధరణి పోర్టన్ వల్ల తమ భూములు పోయాయని, సిట్టింగ్ ఎమ్మెల్యేలు తమ భూములను ఖబ్జా చేశారని, టిఎస్‌పిఎస్‌సీపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలంటూ ప్రభుత్వాన్ని వేడుకున్నవే ఉన్నట్లు సమాచారం.

గత ప్రభుత్వం పరిష్కారం చూపని ప్రజల సమస్యలను ఈప్రభుత్వమైన పరిష్కరిస్తుందన్న నమ్మకంతో వినతి పత్రాలతో ప్రజావాణికి వస్తున్నామని ఆర్జీదారులు చెబుతున్నారు. చాలాఏళ్లుగా స్పౌజ్ బదిలీలపై ఉద్యోగులకు అనేక ధర్నాలు ర్యాలీలు చేపట్టినా సమస్య తీరకపోవడంతో ప్రజావాణికి వచ్చామని పలువురు టీచర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈసర్కారైనా తమ సమస్యలు పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంతో తాము నష్టపోతున్నామంటూ ఆటో డ్రైవర్లు వాపోతున్నారు. తమ సమస్యను పరిష్కరించాలని ప్రజాభవన్‌కు వచ్చిన యూనియన్ నేతలు ఆటో యూనియన్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. అందరినీ దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఉచిత ప్రయాణం వల్ల గిరాకీ లేక తాము భారీగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆటోకార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టిసారిస్తుందని ఎవరు తొందరపడొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు.



మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో చేపట్టిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ తదితరులు

# నూతన సంవత్సర వేడుకలపై ఆంక్షలు

## వేడుకలకు పది రోజుల ముందే అనుమతులు తీసుకోవాలి

## అనుమతి లేకుండా మద్యం సరఫరా చేయరాదు

## పబ్‌లు, బార్లలో అశ్లీలనృత్యాలు ఉండకూడదు: కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేదీన జంట నగరాలలో జరగనున్న నూతన సంవత్సర వేడుకలపై సిటీ కొత్వాల్ ఆంక్షలు విధించారు. ఈ వేడుకలు నిర్వహించే త్రీ స్టార్ అంతకు పైస్థాయి హోటళ్ల నిర్వాహకులు ఇతర సంస్థలు పదిరోజుల ముందుగానే అనుమ తులు తీసుకోవాలని అర్ధరాత్రి ఒంటిగంట వరకే వేడుకలను కొనసాగించాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహించే సంస్థలు కచ్చితంగా అన్ని ద్వారాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, సిసి టివి ఫుటేజిలను రికార్డు చేసే సౌకర్యం కూడా కలిగి వుండాలని ఆయన ఆదేశించారు. దీంతో పాటు ఈ వేడుకలకు వచ్చే వారి భద్రత, వారి వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలని, తగినంత సెక్యూరిటీ సిబ్బందిని ముందుగానే నియమించాలని ఆయన తెలిపారు. పబ్‌లు, బార్‌లు, స్టార్ హోటళ్లు సహా ఇతర సంస్థల్లో నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అశ్లీల నృత్యాలు వుండరాదని కమిషనర్ తెలిపారు. వేడుకల్లో ధ్వని 45 డెసిబుల్స్‌కు మించరాదని, వేడుకలకు వచ్చే వారు ఎలాంటి మారణాయుధాలను తీసుకురాకుండా నిర్వాహకులు చూడాలని ఆయన కోరారు. వేడుకల్లో స్థాయికి మించి టికెట్లు, పాస్‌లు ఇవ్వరాదని నిర్వాహకులను కమిషనర్ కోరారు. నిర్వాహకులు సాధారణ ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుగానే ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన కోరారు. పబ్‌లు, బార్‌లలో జరిగే వేడుకలకు మైనర్లను అనుమతించవద్దని నిర్వాహకులను కమిషనర్ ఆదేశించారు. వేడుకలు నిర్వహించే సంస్థలు మాదకద్రవ్యాల విషయంలో కచ్చితంగా వుండాలని, ఒక వేళ ఎవరైనా దీనిని తీసుకువస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. నూతన సంవత్సర వేడుకల్లో మద్యం సరఫరా చేసే విషయంలో నిబంధనలను అతిక్రమించరాదని కమిషనర్ ఆదేశించారు. పబ్‌లు, బార్‌లకు వచ్చే వారు మద్యం సేవించిన తరువాత డ్రై వింగ్ చేయకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని, ఈ సమయంలో డ్రైవర్లను సమకూర్చాలని ఆయన కోరారు. నూతన సంవత్సర వేడుకల్లో ఎక్కడా బాణా సంచా కాల్చరాదని కమిషనర్ ఆదేశించారు. ఎక్కడా గొడవలు జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. వేడకలకు వచ్చే వారు మద్యం సేవిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలను నడపరాదని, ఇలా చేస్తే పది వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు ఆరు నెలల జైలు శిక్ష పడే వీలుందని కమిషనర్ తెలిపారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని కమిషనర్ హెచ్చరించారు. ద్విచక్ర వాహనల సైలెన్సర్లను తొలగించి రోడ్లపై న్యూసెన్స్ చేయడాన్ని తీ వ్రమైన నేరంగా పరిగణిస్తామని కమిషనర్ హెచ్చరించారు. వేడుకలకు వచ్చే వారు కూడా తప్పనిసరిగా పోలీసుల సూచనలను పాటించాలని, వాహనాలను మితిమీరిన వేగంతో తోలరాదని ఆయన కోరారు.

# 28 నుంచి కొత్త రేషన్‌కార్డులకు దరఖాస్తులు

## పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈనెల 28వ తేది నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. దీంతో పాటు రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులు, తప్పులు సరిచేయడం తదితర అంశాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించనున్నారు. రాష్ట్రంలో ప్రతిగ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తామని, కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లు, హౌజిం గ్‌పై గ్రామ సభల్లో నిర్ణయం మేరకు లబ్దిదారులను ఎంపిక చేస్తామన్నారు. రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసే బియ్యం పక్కదారి పట్టకుండా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ మంత్రి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.

# నాపై నమోదైన కేసును కొట్టేయండి

## హైకోర్టులో మాజీమంత్రి మల్లారెడ్డి పిటిషన్

## విచారణ ప్రజాప్రతినిధుల కోర్టుకు బదలీ

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** శామీర్‌పేట పోలీసులు తనపై నమోదు చేసిన అక్రమ కేసును కొట్టివేయాలని అభ్యర్థిస్తూ మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి హైకోర్టును ఆదేశించారు. మేడ్చల్ మండలం మూడు చింతల పల్లి మండలం కేశవాపురం గ్రామంలో తాను భుములు కబ్జా చేశానన్న ఆరోపణలపై శామీర్‌పేట పోలీసులు తనపై కేసు నమోదు చేశారని, కేసు నమోదు చేయడం అక్రమమని తన పిటిషన్‌లో మల్లారెడ్డి కోర్టుకు నివేదించారు. ఈ పిటిషన్ మంగళవారం జస్టిస్ కె సురేందర్ ధర్మాసనం ముందుకు రాగా ప్రజాప్రతినిధుల కేసులను విచారించే ధర్మాసనానికి బదలీ చేయాలని న్యాయమూర్తి రిజిస్ట్రీని ఆదేశించారు. తదుపరి విచారణను వాయిదా వేశారు.

# బిగ్‌బాస్ ఫ్యాన్స్ వీరంగం కేసులో నిందితుల అరెస్టు

**హైదరాబాద్ (ఫిల్మ్‌నగర్), డిసెంబరు 19, ప్రభాతవార్త:** బిగ్‌బాస్ విజేత పల్లవి ప్రశాంత్‌ను రెండోసారి అన్నపూర్ణ స్టూడియోస్ వద్దకు ర్యాలీగా తెచ్చిన ఇద్దరు కారు డ్రైవర్స్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. పల్లవి ప్రశాంత్ పోలీసుల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ, ప్రశాంత్ ఆదేశాలతో రోడ్డు మీద కార్లను ఆపడంతోనే అభిమానులు రెచ్చిపోయారని అన్నారు. దాంతో కేసులో వారిని కూడా పోలీసులు నిందితులుగా చేర్చి అదుపులోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వారిలో సాయికిరణ్, రాజులు ఉన్నారు. విధ్వంసానికి పాల్పడిన వారిని గుర్తించేందుకు పోలీసులు విడియోలను జల్లెడపడుతున్నారు. ఇదిలా ఉండగా గత ఏడు సీజన్లుగా జరుగుతున్న బిగ్‌బాస్ కార్యక్రమానికి పెరుగుతున్న ఆదరణతో, విన్నర్ ఫలితం రోజున వేలాది మంది అభిమానులు ఈ కార్యక్రమానికి వస్తారని తెలిసినా, యాజ మాన్యం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడంపై కూడా చర్యలు చేపట్టాలని పలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**తెలంగాణ ప్రభుత్వం**
**బోడుప్పల్ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం, మేడ్చల్ జిల్లా**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన**
Lr.No.MCB/E1/22/2023-24 తేది: 19.12.2023
బోడుప్పల్ మునిసిపల్ కార్పోరేషన్‌లో జనరల్ నిధులు రూ.17.50 లక్షల మొత్తంతో CC రోడ్ వేయడానికి నమోదిత కాంట్రాక్టరుల నుండి http://tender.telangana.gov.in ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్ ఫాంపై ఆన్‌లైన్ టెండర్లు ఇందు మూలముగా కోరబడుతున్నవి మరియు దిగువ పేర్కొన్న షెడ్యూల్ యొక్క తేదీలలో ఇ-ప్రొక్యూర్‌మెంట్ పై దర్శించవచ్చును. 1. బిడ్ యొక్క ప్రారంభం : 19.12.2023 మ.01.00గం. వద్ద. 2. బిడ్ ముగింపు : 21.12.2023 మ.1.00గం.వద్ద. 3. బిడ్ మూల్యాంకన : 21.12.2023 మ.01.01గం. వద్ద. మరి ఏ ఇతర వివరాలకైనా మీరు కార్యాలయ వేళలలో దిగువ సంతకందారుని సంప్రదించవచ్చును.
సం/-. కమిషనర్, బోడుప్పల్ మునిసిపల్ కార్పోరేషన్.
**DIPR.No.8804-PP/CL/Advt/1/2023-24 తేదీ: 19.12.2023**

**తెలంగాణ ప్రభుత్వం**
**రోడ్లు మరియు భవనముల శాఖ**
నిట్ నం. 68/EE/R&B/ABD/2023-24 తేది: .12.2023
పనిపేరు: హైదరాబాద్ తెలంగాణ లెజిస్లేటివ్ అసెంబ్లీ P/o లోని గ్రంధాలయ భవనానికి పక్కన MS మెట్ల వరుస ఏర్పాటు. పనుల సంఖ్య-1. 1 పనులకు మొత్తం ఖరీదు రూ.5,87,025/-. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ: 19.12.2023 మ.2.00గం. వద్ద. మరియు బిడ్ దాఖలు ముగింపు తేదీ: 22.12.2023 మ.2.00గం. వద్ద. తదుపరి వివరాలు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://www.tender.telangana.gov.in ఫోన్ నం 9440818113 చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (R&B), అసెంబ్లీ బిల్డింగ్స్ డివిజన్, హైదరాబాద్.
**DIPR.No.2302-DP/CL/Advt/1/2023-24 తేదీ: 19.12.2023**

hmda
**హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ**
స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, 4వ అంతస్తు, అమీర్‌పేట, హైదరాబాద్-500038
**బహిరంగ ప్రకటన ప్రణాళికా విభాగం**
ఫైల్ నం.011788/BP/HMDA/2622/SKP/2023
RR జిల్లా, రాజేంద్రనగర్ (M) పుప్పలగూడ (V) వద్ద వున్న సర్వే నం.లు 310 (P), 311, 318,& 319 (P)లోని గ్రౌండ్ ఫ్లోర్ కార్యాలయ స్థలం మరియు బ్లాక్-A, B, & C కలిగివున్న 14.95 మీటర్ల ఎత్తుతో స్టిల్ట్+5 అప్పర్ ఫ్లోర్లతో వేరుగా LIG /EWS భవనం మరియు గ్రౌండ్ ఫ్లోర్+1వ ఫ్లోర్‌తో వేరుగా సౌకర్యాల బ్లాక్‌తో A, B, C, D & E ఐదుబ్లాక్‌లు కలిగివున్న సెల్లార్లు+ స్టిల్ట్+18 అప్పర్ ఫ్లోర్స్ కలిగివున్న బహుళ అంతస్తుల భవనం అనుమతిని M/s. గ్రేట్ ఇండియా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు పొందివున్నారు. ఫైల్ నం. 7903/MSBP/ORR/Plg/HMDA/2012 తేది: 25.03.2017 ప్రకారం ఎ.39.96 (లేదా) 1,93,406.40 చ.గజాలు (లేదా) 1,61,713. 72 చ.మీటర్లు విస్తీర్ణం. తదుపరి వారికి Lr.No. 042072/ ZOA/R1/U6/HMDA/2012021 తేది: 22.09.2021, 148462.77 చ.మీటర్ల యొక్క విస్తీర్ణంలో దానికి అనుమతి లభించింది. మరియు స్టిల్ట్+5 అప్పర్ ఫ్లోర్స్‌తో LIG /EWS బిల్డింగ్ తీసివేత గ్రౌండ్+4 అప్పర్ ఫ్లోర్లతో 2 సెల్లార్లు+స్టిల్ట్+22 అప్పర్ ఫ్లోర్ల మరియు సౌకర్యాల బ్లాక్ కలిగిన ఒక్కొక్క బ్లాక్ A2, B2, C2, D2, E2-5 బ్లాక్‌ల కొరకు 2వ ఫేజ్‌కు అనుమతి పొందివున్నారు. ఇప్పుడు M/s. గ్రేట్ ఇండియా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు ఇంతకు ముందు అనుమతి పొందిన Lr.No. 042072/ZOA/R1/U6/HMDA/2012021 తేది: 22.09.2021 ప్రకారం గ్రౌండ్+4 అప్పర్ ఫ్లోర్స్‌తో సౌకర్యాల బ్లాక్ మరియు 2 సెల్లార్లు+స్టిల్ట్+22 అప్పర్ ఫ్లోర్లు కలిగివున్న ఒక్కొక్క బ్లాక్ A2, B2, C2, D2, E2-5 బ్లాక్‌లు నివాసిత అపార్ట్‌మెంట్‌ల యొక్క బహుళ అంతస్తుల భవన అనుమతి ముందు ఆమోదం కొరకు గ్రౌండ్ ఫ్లోర్ కలిగివున్న సౌకర్యాల భవనం (క్లబ్ హౌస్) చేరుస్తూ అనుమతి కొరకు సవరణ ప్రతిపాదన సమర్పించారు. మరియు 30,141.65 చ.మీటర్లు లేదా ఎ.7.18 గుంటలు విస్తీర్ణం తీసివేతతో మరియు (4) టవర్‌లు (A,B,C,D) ఒక్కొక్కటవర్‌కు 3 సెల్లార్లు+1 గ్రౌండ్+37 అప్పర్ ఫ్లోర్‌లు మరియు సౌకర్యాలతో 3 సెల్లార్లు+1 గ్రౌండ్+37 అప్పర్ ఫ్లోర్‌లు మరియు 4 అప్పర్ ఫ్లోర్లు మెజ్జానైన్‌తో మొదటి ఫ్లోర్ ఫైల్ నం. 0101587/BP/HMDA/2334/SKP/2023 ఈ కార్యాలయంలో ముందు అనుమతి పొందిన స్థలం ఏరియా 1,39,174.49 చ.మీటర్లు లేదా ఎ.34.39 పెండింగ్‌లో వున్నదో అందులోనే నివాసిత భవనం యొక్క వేరుగా ప్రత్యేక నిర్మాణానికి ప్రతిపాదించారు. ముందుగా ఆమోదం పొందిన ఆ స్థలానికి సంబంధించి Proc.No. 7903/MSBP/ORR/Plg/HMDA/2012 తేది: 25.03.2017 ప్రకారం మరియు సర్వే.నం. 310/P, 311, 318 & 319/P లలో R.R. జిల్లా, గండిపేట మండలం, పుప్పాలగూడ (V) వద్ద వున్న ఆస్తలం నికర స్థల ప్రాంతం 109808.16 చ.మీటర్లు లేదా ఎ.27.05 గుంటలు HMDA చే ముందుగా ఆమోదింపబడింది. అందువలన R.R. జిల్లా, గండిపేట మండలం, పుప్పాలగూడ (V) వద్ద వున్న సర్వే నం. 310/P, 311, 318 & 319/Pలోని Proc.No.7903/MSBP/ORR/Plg/ HMDA/2012 తేది: 25.03.2017 మరియు 042072/ZOA/ R1/U6/ HMDA/2012021 తేది: 22.09.2021 HMDA చే నివాసిత అపార్ట్‌మెంట్ భవనం యొక్క ఫ్లాట్ యజమానులు/ కొనుగోలుదారులు/అగ్రిమెంట్ హోల్డర్లు ముందుగా HMDA చే అనుమతిపొందినవారు వారి అభ్యంతరాలు/సూచనలు రాతపూర్వకంగా ఈ నోటీస్ ప్రచురింపబడిన తేదీ నుండి 15 రోజులలో ఈ కార్యాలయానికి దాఖలు చేయవచ్చును. ఎట్టి అభ్యంతరాలు/ సూచనలు, పైన పేర్కొన్న కాలంలో అందకపోతే, సౌకర్యాల బిల్డింగ్(క్లబ్ హౌస్) ముందుగా ఆమోదం పొందిన బహుళ అంతస్తుల భవన అనుమతి యొక్క నివాసిత అపార్ట్‌మెంట్లు అనగా 5 బ్లాకులు A2, B2, C2, D2, E2 ఒక్కొక్క బ్లాక్‌కు 2 సెల్లార్లు+ స్టిల్ట్+22 అప్పర్ ఫ్లోర్లు మరియు సౌకర్యాల బ్లాక్ గ్రౌండ్+4 అప్పర్ ఫ్లోర్స్‌తో మరియు 30,141.65 చ.మీటర్లు లేదా ఎ.7.18 గుంటలు, లోగడ అనుమతి పొందిన స్థలవిస్తీర్ణ ఏరియా 1,39,174.49 చ.మీటర్లు లేదా ఎ 34.39 లోంచి తీసివేయబడిన నికర స్థల ప్రాంతం 109808.16 చ.మీటర్లు లేదా ఎ. 27.05 గుంటలు స్థలం ఈ కార్యాలయంలో అందుబాటులో ఉన్న పేపర్‌ల మెటీరియల్ ఆధారంగా ఎమినిటీస్ బిల్డింగ్ (క్లబ్‌హౌస్) చేర్పు అనుమతి కొరకు రివిజన్ ప్రతిపాదన అభ్యర్థన పరిగణించబడుతుంది.
**DIPR No. 8809-PP/CL/Advt/1/2023-24 తేదీ: 19.12.2023** సం/-. డైరెక్టర్ ప్లానింగ్.

వార్త

మహాత్ములు మరణిస్తూ కాలమనే ఇసుకపై వారి పాదముద్రలను విడిచిపెడతారు.

-లాంగ్‌ఫెలో

# కలవరపెడుతున్న కరోనా?


కరోనా రక్కసి మళ్లీ విస్తరిస్తున్నదన్న వార్తలు సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. పూర్తిగా కనుమరుగైపోయిందని భావిస్తున్న ఈపిశాచి మళ్లీ దేశంలో బుసలుకొట్టేందుకు ప్రయత్నిస్తున్నదనే సమాచారంతో అధికారవర్గాలు అప్రమత్తమయ్యాయి. వాతావరణంలో వచ్చిన మార్పులో, ఇతర కారణాలో ఏమోకానీ ప్రపంచం మొత్తాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి శాంతించడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అస్తవ్యస్తమైన ప్రజాజీవితంలో సాధారణ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రయాణ సౌకర్యాలు, బస్సులు, రైళ్లు, విమానాలతోపాటు, హోటళ్లు, వాణిజ్యసముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు గత యేడాదిగా యధావిధిగా నడుస్తున్నాయి. ట్రాఫిక్ పరిస్థితి మామూలుస్థాయి కంటే పెరిగిపోయింది.కరోనాకాలంలో వచ్చిన నష్టాన్ని పూడ్చుకునేందుకు కొందరు వ్యాపారులు ఇష్టానుసారంగా ధరలు పెంచారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం పతాకస్థాయికి చేరింది. పాలకులు కూడా ఆదాయం పెరుగుతున్నదని సంతోషపడ్డారు. మొన్న జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ప్రచారాలు ఉధృతంగానే నిర్వహించుకున్నారు. కరోనా విషయాన్ని ఎవరూ పట్టించుకోలేదనే చెప్పొచ్చు. దాదాపు కరోనా అంతర్ధానమైందనే అనుకుంటున్న సమయంలో మళ్లీ ఆ మహమ్మారి దేశంలోకి ప్రవేశించింది. కొవిడ్ కేసులు పెరుగుతున్నాయని, గత 24 గంటల వ్యవధిలో కొత్తగా 260 కేసులు నమోదు కాగా ఐదుగురు మృతి చెందినట్లు సోమవారం కేంద్ర, ఆరోగ్యశాఖ వెల్లడించింది. కేరళలో నలుగురు మరణించగా, ఉత్తరప్రదేశ్‌లో మరొకరు పరలోకానికి పయనం కట్టారు. కేరళలో ఈ కరోనా కొత్తరూపంలో జెఎన్-1 బయటపడినట్లు కేంద్రప్రభుత్వం అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా అరవై ఏళ్లపైబడిన వారు ఇతర అనారోగ్య సమస్యలున్నవారు తప్పనిసరిగా మాస్క్‌లు ధరించాలని సూచించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సోమవారం లేఖ రాసింది. జిల్లాల్లో అవసరం మేరకు కొవిడ్ పరీక్షలు జరిగేలా చూడాలని, ఆర్టీపిసిఆర్ టెస్ట్‌లను పెంచాల్సిందిగా సూచించింది.ముఖ్యంగా రాబోయే పండుగల సందర్భంగా వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కేంద్రం సూచించింది. జెఎన్-1 ఇన్ఫెక్షన్ ఇతర వేరియంట్ల కంటే భిన్నంగా వ్యాధి లక్షణాలను కలుగచేస్తుందా? అనే అంశంపై ఇంకా స్పష్టతలేదని కేంద్రం పేర్కొంది. పొరుగునున్న సింగపూర్‌లో భారీగా కేసులు నమోదవుతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే లాక్‌డౌన్ దిశగా ఆ దేశం అడుగులు వేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. మలేషియాలో కూడా కొత్త కేసులు వెలుగుచూస్తున్నాయి. డిసెంబరు రెండోవారంలోనే ఇరవైవేల కేసులకుపైగా నమోదయ్యాయి. జెఎన్-1 వేరియంట్ సోకిన వారికి జలుబు, సాధారణ జ్వరం, దగ్గు,ముక్కుకారడం,తలనొప్పి,ఒంటినొప్పులతోపాటు సాధారణ వైరల్ ఫీవర్ లక్షణాలు ఉండొచ్చని డాక్టర్లు చెబుతున్నారు. ఏదిఏమైనా పొరుగు రాష్ట్రాల్లో, దేశాల్లో వైరస్ పెరుగుతుండడంతో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇది ఏ రూపంలో ఎలా ఎవరికి సోకుతుందో ఇప్పటికీ శాస్త్రజ్ఞుల అంచనాలకు అందడం లేదు. డాక్టర్లకే అంతుబట్టడం లేదు. అసలు ఈ కరోనా సూక్ష్మక్రిములు ఆయా దేశాల వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కొత్త కొత్త రూపాలతో,గుణాలతో విస్తరిస్తుందనేది మరొకవాదన. అయితే ఈ వ్యాధి సోకిన తర్వాత ప్రజల ప్రాణాలు కాపాడుతారనే నమ్మకం ప్రజల్లో రాను రాను సన్నగిల్లుతుందనే చెప్పొచ్చు.అందుకు కారణాలు ఎన్నోఉన్నాయి.అవసరమైన డాక్టర్లు కిందిస్థాయి సిబ్బంది లేకపోవడం అటుంచి మందుల కొరత కూడా తీవ్రంగానే ఉంది. మొదటిదశ, రెండోదశ కరోనా రక్కసివిజృంభణ తరుణంలో మనదేశ వైద్యఆరోగ్యవ్యవస్థ డొల్లతనం బయటపెట్టింది. ప్రాణవాయువు లాంటి కనీస అవసరాలు తీర్చలేకపోవడంతో ఎందరోప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది పాలకులనే. పొరపాట్లు,తప్పులు చేయడం మానవ సహజం. ఎండకు ఎండని,వానకు తడవని మనుషులు ఎలాఉండరో తప్పులు,పొరపాట్లు చేయని మానవులు ఉండరు.కానీ పొరపాట్లు, తప్పులు జరిగినప్పుడు అవే తప్పులు పొరపాట్లు మళ్లీమళ్లీ జరగకుండా తమను తామే సంస్కరించుకోవాల్సిన గురుతర బాధ్యత విజ్ఞుల లక్షణం. కరోనా మొదటి దశ ప్రారంభమైనప్పుడు దాని కదలికలో చేసే నష్టాల గూర్చి అంతగా తెలియకపోవచ్చు. కొన్ని నెలలసమయం మొదటి దశలో ఉన్నా ఆ ప్రయత్నం చేయలేదు.చప్పట్లు, దీపాలు లాంటి కార్యక్రమాలతో కాలం గడిపారే తప్ప పటిష్టమైన చర్యలు చేపట్టలేదు.ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు అలాంటివి ఉపయోగపడి ఉండొచ్చు.చివరకు లాక్‌డౌన్‌వరకు వెళ్లాల్సివచ్చింది.లాక్‌డౌన్ వల్ల దేశంఎంత నష్టపోయిందో వేరేచెప్పక్కర్లేదు. కోట్లాదిమంది కార్మికులు పడిన కష్టాలు వర్ణనాతీతం.ఒకరకంగా చెప్పాలంటే ప్రజాజీవితమే స్తంభించిపోయింది.ఆర్థికనష్టాన్ని అంచనా వేయలేం. ఇన్ని అనుభవాలు, ఇంతటి అపార నష్టం వాటిల్లిన తర్వాత కూడా రెండోదశగూర్చి అంచనా వేయలేకపోవడం పాలకులకు ముందుచూపు లేకపోవడమే.రెండో దశలో కూడా అవే తప్పులు, అవే పొరపాట్లతో భారీ నష్టాన్ని చవిచూడాల్సి వచ్చింది.ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడే అసలువిషయం బయటపడుతుంది. ఇప్పుడు మళ్లీకరోనా కదలికలు కన్పిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకులు ప్రజారోగ్యంపై దృష్టిపెట్టాలి. అవసరం మేరకు నిధులు కేటాయించాలి. మొత్తం వైద్యరంగానికే చికిత్స చేయాలి.

మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్యఔషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

మహాత్ములు సంపద కలిగినప్పుడు వికసించిన తామర పువ్వులా ఉంటారు. ఆపదలను ఎదుర్కొనేటప్పుడు పెద్ద గండ శిలవలె ధైర్యం చెదక ఉండరు.



భర్తృహరి

## ప్రజావాక్కు



### స.హ కమిషన్‌లను నియమించాలి

సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధం లాంటిది.పాలనలో పారదర్శకత పెంచి అవినీతిని నిర్మూలనకు బీజం వేసి, జవాబుదారీతనం పెంచే ఈ చట్టం అమలులోకి వచ్చి సుమారు 18 సంవత్సరాలు అవుతూ ఉన్నది. కొత్తగా కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సమాచార కమిషనర్ పోస్టులను భర్తీ చేయాలి. గత ప్రభుత్వం ప్రజలకు అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలం అయింది. ఈచట్టంప్రకారం ప్రతిప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన ప్రజా సమా చారఅధికారి,సహాయ ప్రజా సమాచార అధికారి అందు బాటులో ఉంటారు.సమాచార బోర్డులు ఉండాలి. ప్రజలు వివిధ సమాచారం కోరుతూ అధికారులకు దరఖాస్తు చేస్తే నెల రోజులలోపు సమాచారం ఇవ్వాల్సి ఉన్నా ఏదో ఒక వంక చెబుతున్నారు.ఎన్ని అప్పీలు చేసినా కమిషన్ లేకపోవడం వల్ల చట్టం పూర్తిగా నీరుగారిపోయింది.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### బోగస్ ఓట్లు తొలగించండి

రాష్ట్రంలో బోగస్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి.దీనివల్ల మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశం లేకుండా పోతుంది. మరణించినవారి ఓట్లను తొలగించాలి. ఒకే వ్యక్తికి రెండు చోట్ల అంటే స్వగ్రామంలో, వలసవెళ్లి పనిచేసే చోట ఓటు హక్కు కలిగి ఉంటున్నారు.అలాగే మహిళలు పెళ్లిఅయిన తరువాత ఇటు అత్తవారిఊరిలో, అటు కన్నవారిఊరిలో ఓటు హక్కు కలిగి ఉంటున్నారు. వీటిని తొలగించాలి. ప్రలోభాలకు ఆశపడి రెండు చోట్ల ఓటు హక్కుకలిగి ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఓటర్ ఐడికి కచ్చితంగా ఆధార్ నంబర్ లింక్ చేయబడితేనే ఓటు వేసే అవకాశం ఇవ్వాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

### ఉపాధి కల్పించాలి

అర్హులైన నిరుద్యోగులకు వారిప్రతిభను బట్టి ఉపాధి అవకాశాలు కల్పించాలి.కూర్చుండితింటే గుట్టలు కూడా కరిగిపోతాయి. పైగాప్రభుత్వం అత్తగారిచ్చే కానుకగా భావించి వారు బద్ధకస్తులుగా తయారయ్యే అవకాశాలు మెండుగా ఉంటాయి.ఆర్థికంగాకుంటుపడిన వ్యవస్థనుగాడిలో పెట్టుటకు కొత్త ప్రభుత్వం జీవనోపాధి కల్పిస్తే వారి కాళ్లపై వారేనిలబడతారు. నిరుద్యోగులకు ఊపిరి పోసినట్లే.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### సమస్యలు పరిష్కరించాలి

అంగన్‌వాడీ ఉపాధ్యాయులు,ఆయాలు రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు 12వ తేదీ నుండి నిరవధికంగా సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి సమ్మెను ఉపసంహరింపచేయకుండా అంగన్‌వాడీ పిల్లలను ప్రభుత్వపాఠశాలకు అటాచ్ చేసి మిడ్ డే మీల్ పెట్టమని చెప్పడాన్ని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య వ్యతిరేకించడం జరిగింది. కానీ నంద్యాల జిల్లా కలెక్టర్ అంగన్‌వాడీ ఉపాధ్యాయుల విధులు ప్రభుత్వ ఉపాధ్యాయులకు కేటాయించారు. దీన్ని ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ ఉపాధ్యాయుల మీద పని ఒత్తిడి అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం అంగన్ వాడీ విధులు కూడా ఉపాధ్యాయులకు చేర్చడం వల్ల ఉపాధ్యాయుల బోధనా విధులకు ఆటంకం కలుగుతుంది.కావున ప్రభుత్వం వెంటనేఅంగన్‌వాడీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### ఉచిత ప్రయాణం ఎందుకు?

అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పేరుతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందిస్తుంది. మహిళలకు చేయూతనివ్వడం మంచిదే కానీ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు ఈ పథకాన్ని అందించనవసరం లేదు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం అప్పులోఉంది. ఇలాంటి సందర్భంలో ఎలాంటి నిబంధనలు లేకుండా ఈ పథకాన్ని కొనసాగించడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం అవుతుంది. పూర్వపరాలు అన్ని పరిశీలించి అర్హులకు మాత్రమే పథకం అందించేలా చర్యలు తీసుకోవడం ఎంతో అవసరం.

–ముక్కపల్లి సాగర్, సిద్దిపేట జిల్లా

### ధర్నాచౌక్‌ని ఏర్పాటు చేయాలి

తెలంగాణ ప్రభుత్వం మరో సముచితమైన నిర్ణయం తీసుకున్నది.ప్రజలకు నిరసన తెలిపే హక్కు ఉన్నదని వారి ప్రాథమిక హక్కులలో అది కూడా అంతర్భాగం అని రాజ్యాంగంలో ఉన్నదని గుర్తించి ధర్నాచౌక్‌ను నిరసన స్థలంగా గుర్తించడమే దాని పరమార్థం.ఆర్టికల్ 19ఏప్రకారం తమ అభిప్రాయాలను వ్యక్తం చేసే ఉందని 19 బి ప్రకారం సమావేశాలు నిర్వహించుకునే హక్కు ఉందని 19సి ప్రకారం సంఘాలు స్థాపించే హక్కు ఉందని మనకు తెలుసు. స్వయంగా పోలీసు కమిషనరే ధర్నా చౌక్‌ని పరిశీలించాలి.

-భారత అవినాష్, జనగామ

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సామాజిక న్యాయానికి కులగణన ఏకైక సాధనం!

***1931 వరకు జనగణనతో కలిసి కులగణన జరిగింది. కానీ 1951తర్వాత జాతీయ ఐక్యతపేరుతో కులగణన నిర్వహిం చడం నిలిపివేశారు. జనాభా గణనతోపాటు ఎస్సీ,ఎస్టీల వివరాలు సేకరించడం జరుగుతుంది. కానీ ఓబిసిలు, ఇతర కులాలకు సంబంధించిన వివరాలను జనగణనలో సేకరిం చడం లేదు.కులగణన చేయడం ద్వారా కులవ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక విభజనకు దారి తీస్తుంది అనే విమర్శలు ఉన్నప్పటికీ సామాజిక అసమానతలను రూపుమాపి వెనుకబడిన తరగతుల వారికి సమాన అవకాశాలు కల్పించడానికి సామాజిక న్యాయాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన ఒక బలమైన ఏకైక సాధనం.***

జి. వెంకటేశ్వరరావు

చారిత్రకంగా భారతదేశంలో సామాజిక ఆర్థిక అంశాలు కులం ఆధారంగా నిర్ణయించబడ్డాయి. అందువలన కులం ఆధారంగానే రిజర్వేషన్లు అమలు జరుగుతున్నాయి. అయితే రిజర్వేషన్లు ఒక్కటే అసమానతలను రూపుమాపలేవని 75 వసంతాలు అమలు తర్వాత కూడా మనకళ్లకు కనబడుతున్న సత్యం. అంతేకాక 1990ల తర్వాత నూతన ఆర్థిక సంస్కరణలు అమలులో భాగంగా ప్రైవేటీకరణ పెరిగిన తర్వాత రిజర్వేషన్ల ఫలితాలు నానాటికి కుదించుకుపోతున్నాయి. మొత్తం ఉద్యోగాలలో కేవలం రెండు శాతం మాత్రమే ప్రభుత్వ ఉద్యోగాలున్నాయి.ప్రస్తుతం 90 మంది కేంద్ర ప్రభుత్వం కార్యదర్శిలో ముగ్గురు మాత్రమే ఒబిసిలు ఎందుకు ఉన్నారు అనిప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. ఉద్యోగ అవకాశాలు పొందడానికి అవసరమైన ఉన్నత విద్యలో 2020-21 ప్రకారం జిఇఆర్ బిసీలు 35.8శాతం, ఎస్సీలు 23.1శాతం,ఎస్టీలు 18.9శాతం ఉంది.ఇది పెరిగినా ఉన్నత విద్య ఆకాంక్షలకు అవకాశాలకు మధ్య అంతరాన్ని సూచిస్తుంది. ఉన్నతవిద్యలో ప్రభుత్వ పెట్టుబడి పూర్తిగా తగ్గించడం, ప్రైవేటీకరణ పెరగడం వంటి కారణాలు వెనుకబడిన వర్గాల వారు వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత విద్య అవకాశాలను పొందడానికి ఆటంకంగా మారాయి. ఎఐఎస్‌హెచ్‌ఇ ప్రకారం భారతదేశంలో 65.1శాతం కాలేజీలుప్రైవేట్ రంగంలో 21.4శాతం మాత్రమే ప్రభుత్వరంగంలో ఉన్నాయి.ప్రభుత్వ కాలేజీల్లో ప్రవేశాలు 35శాతం మాత్రమే. ఓబిసిలు కేంద్రప్రభుత్వం ఉద్యోగాలలో రిజర్వేషన్ కోటా కూడా చేరుకోలేకపోతున్నారు. కేంద్రబడ్జెట్ గణాంకాల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య 2014లో 33.38 లక్షల నుండి 2022 నాటికి 31.69లక్షలకు, గ్రూప్ ఎ సర్వీసులలో ఈ సామాజిక తరగతులు కోటా కన్నా తక్కువగా ఉన్నారు. 2014 నుండి 2022 మధ్య ప్రభుత్వరంగ సంస్థలలో ఐదులక్షల ఉద్యోగాలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు 8.86 లక్షల (2012-13) నుండి 7.5 లక్షలకు తగ్గారు. ఈ గణాంకాలు వెనుకబడిన తరగతుల ఉద్యోగ అవకాశాలను ఎంత తీవ్రస్థాయిలో కుదించి వేస్తున్నాయో తెలియచేస్తున్నాయి. ఇటీవలకాలంలో బీహార్‌లో నిర్వహించిన కులగణనల్లో వాస్తవాలు వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి ప్రభుత్వ జోక్యం చేసుకోవలసిన అవసరాన్ని తెలియచేస్తుంది. మొత్తం జనాభాలో అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతం, మధ్యస్థవెనుకబడిపోయినవారు 27.13 శాతం, మొత్తం వెనుకబడిన తరగతులు 63.13 ఉన్నారు. కానీ రాష్ట్రంలో 16శాతంతో మైనారిటీగా ఉన్న ఉన్నత కులాల వారి చేతుల్లో అత్యధిక శాతం భూమి, ఇతర వనరులున్నాయి. ప్రభుత్వరంగ సంస్థల ఆధిపతుల లో కూడా వారే అధికంగా ఉన్నారు. అత్యధికంగా ఉన్న దిగువ తరగతులవారు అనగా బిసి,ఎస్సీ,ఎస్టీలు భూమిలేని పేదలుగా, పట్టణాలలో కార్మికులుగా మిగిలారు. ఈ నేపథ్యంలో మేమెంతో మాకు అంత అనే వాదన పెరగడం సహజమైన, న్యాయమైన విషయం. దాని కొరకు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని డిమాండ్ వెనుకబడిన తరగతుల నుండి పెరిగింది. దీనికి దాదాపు మెజార్టీ రాజకీయ పక్షాలు మద్దతుగా నిలుస్తున్నాయి. కానీ కేంద్రంలో అధికార పార్టీ కులగణనను ఎస్సీ,ఎస్టీలకు మినహా మిగిలిన కులాల లెక్కలు సేకరించే ఉద్దేశ్యంలేదని పార్లమెంటు సాక్షిగా ప్రకటించారు. భారతదేశంలోని సమగ్రమైన సామాజిక విస్తృతిని తెలుసుకొనడానికి సామాజిక అసమానతలు రూపుమాపడానికి, వనరులను జనాభా ప్రాతిపదికన పంపిణీ చేయడానికి, సామాజికంగా వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి తగిన పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన మాత్రమే సమర్థవంతమైన సాధనం.రాజ్యాధికారంలో కూడా జనాభా అనుగుణంగా ప్రాతినిధ్యం ఉండాలి. ఎస్సీ,ఎస్టీలకు అసెంబ్లీ, లోక్‌సభ సీట్లలో రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన జనగణన ఆధారంగానే కేటాయించడం జరుగుతుంది. అదేవిధంగా వెనుకబడిన తరగతుల కులగణన నిర్వహించి రాజకీయ రంగంలో కూడా రిజర్వేషన్లను కల్పించడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది.



భారత రాజ్యాంగం ఆర్టికల్ 340 ద్వారా సామాజికంగా వెనుకబడిన తరగతుల స్థితిగతులు అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది.మొదటి వెనుకబడిన తరగతుల కమిషన్ను 1953లో కాక కలేల్కర్ ఆధ్వర్యంలో నియమించిన కమిషన్ నివేదికను 1955లో ఇచ్చారు.కానీ దీనిని కేంద్రప్రభుత్వం అమలు చేయలేదు. రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ను బి.పి. మండల్ చైర్మన్‌గా 1978లో నియమించిన మండల కమిషన్ నివేదికను 1980లో ఇచ్చారు. మండల కమిషన్ మొత్తం జనాభాలో 52శాతం మంది వెనుకబడిన వారు ఉన్నారని కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలలో 12.5 శాతం మాత్రమే ఉన్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ఆర్టికల్ 15(4), 16(4)లపై వ్యాఖ్యానిస్తూ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించకూడదని అభిప్రాయపడింది. కానీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఉన్నత కులాలలోని వారికి ఈడబ్ల్యూఎస్ పేరిట 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సూచించింది. దీనిని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం 1989లో అమలు చేసింది. దీనికి వ్యతిరేకంగా ఆనాటి బిజెపి పార్టీ ప్రచారం నిర్వహించింది. ఆనాడు మండల్ వర్సెస్ కమాండల్‌గా గుర్తింపు పొందింది. 102వ రాజ్యాంగ సవరణ ద్వారా వెనుకబడిన తరగతులను గుర్తించే అధికారం రాష్ట్రపతికి మాత్రమే కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు ఆ అధికారం లేకుండా తొలగించారు. కానీ 127వ రాజ్యాంగ సవరణ ద్వారా కేంద్రస్థాయిలో వెనుకబడిన తరగతులు గుర్తించే అధికారం రాష్ట్రపతికి, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వాలకు వారి సొంత వెనుకబడిన తరగతుల జాబితాను తయారు చేసే అధికారాన్ని ఇచ్చింది. దీని ఆధారంగా బీహార్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రస్థాయిలో కులగణన చేపట్టింది. 1931 వరకు జనగణనతో కలిసి కులగణన జరిగింది. కానీ 1951తర్వాత జాతీయ ఐక్యతపేరుతో కులగణన నిర్వహించడం నిలిపివేశారు.జనాభా గణనతోపాటుఎస్సీ,ఎస్టీల వివరాలు సేకరించడం జరుగుతుంది. కానీ ఓబిసిలు, ఇతర కులాలకు సంబంధించిన వివరాలను జనగణనలో సేకరించడం లేదు.కులగణన చేయడం ద్వారా కులవ్యవస్థ మరింత బలపడుతుందని, సామాజిక విభజనకు దారి తీస్తుంది అనే విమర్శలు ఉన్నప్పటికీ సామాజిక అసమానతలను రూపుమాపి వెనుకబడిన తరగతుల వారికి సమాన అవకాశాలు కల్పించడానికి సామాజిక న్యాయాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కులగణన ఒక బలమైన ఏకైక సాధనం. •

# వ్యవసాయరంగంలో సంస్కరణలు అవసరం

మోటె చిరంజీవి

దేశంలో వ్యవసాయ రంగం యేటేటా అతివృష్టి లేకపోతే అనావృష్టి కోరల్లో విలవిల్లాడుతుంది. అందువల్ల ఈ రంగంలోని కొన్ని అంశాలలో సంస్కరణలు చేపట్టవలసి ఉంది. దేశంలో ఆహార భద్రతకు ఢోకాలేని నేపథ్యంలో వ్యవసాయాభివృద్ధి మందకొడిగా ఉందని చెప్పవచ్చు.ఇది ప్రస్తుత వ్యవసాయరంగ ముఖచిత్రం.ఆహార భద్రత ఇప్పుడొక సమస్య కాకపోయినప్పటికీ వ్యవసాయరంగంలో ప్రపంచ దేశాలమధ్యపోటీలు పెరిగిన దృష్ట్యా, భారత ప్రభుత్వం ఈ రంగాన్ని అభివృద్ధి చేయవలసిన అవసరం ఏర్పడింది. నేటికీ ఆర్థిక రంగంలో వ్యవసాయం బలమైన శక్తి అని తక్కిన అన్ని రంగాలు దీని చుట్టూ పరిభ్రమిస్తాయనే విషయాన్ని విస్మరించారు. మరి ఈ వ్యవసాయం అభివృద్ధి సాధించాలంటే దానికి వెన్నుముఖ గ్రామ రైతు. గాంధీజీ చెప్పినట్లు గ్రామ స్వరాజ్యం, గ్రామం నుండి మొదలవుతుంది అన్నట్లుగా దేశ ప్రగతికి పట్టుకొమ్మలు గ్రామాలని చెప్పవచ్చు. రోజురోజుకు వ్యవసాయం చేసే వారి సంఖ్య తగ్గిపోతుంది. మరి వ్యవసాయం తగ్గడానికి కారణాలు ఎన్నో ఉన్నాయి.అలాగే వాటికి అడ్డంకులు, సంస్కరణలు కూడా కచ్చితంగా అవసరమని చెప్పకనే చెప్పవచ్చు. దురదృష్టవశాత్తు ఆర్థిక రంగాన్ని పరిపుష్టం చేయడానికి వ్యవసాయం శక్తివంతమైన సాధనం అనే విషయాన్ని భారత విధాన నిర్ణేతలెవరూ గ్రహించడం లేదు. ఆర్థిక సంస్కరణలు ఊపందుకున్న తర్వాత ఆర్థిక పెరుగుదలకు వాణిజ్య, పారిశ్రామిక రంగాలపైనే దృష్టిని కేంద్రీకరించారు. వ్యవసాయ రంగాన్ని కూడా పరిశ్రమగా గుర్తించే విషయంలో నేటివరకు చిత్తశుద్ధిగా ప్రయత్నం జరగలేదనే చెప్పాలి. వ్యవసాయాభివృద్ధి మందకొడిగా ఉండడం,లాభాలు తగ్గిపోవడం ఆందోళన కలిగించే అంశాలలో ముఖ్యమైనవి.వ్యవసాయరంగంలో దినదినం లాభాలు చాలా తగ్గిపోతున్నాయి.ఈ పరిస్థితి నివారించడం నేటికీ జరగ లేదనే చెప్పాలి.ఇంతవరకు వ్యవసాయరంగంతో ప్రమేయం ఉన్న ప్రతిరంగం దేనికదే విడివిడిగా వ్యవహరించిందే తప్ప అవి పరస్పర సమన్వయంతో కుంటుపడ డానికి ఇది కూడా ముఖ్య కారణం. వ్యవసాయాభివృద్ధికి ఈ గందరగోళ పరిస్థితి నివారించాలన్నది అందరూ అంగీకరించిందే.అయితే లాభాల



కోసం వ్యవసాయాభివృద్ధికి వ్యవసాయోత్పత్తుల పెరుగుదలకు, ఇతర కీలకరంగాల సంస్కరణల ఫలితాలను ఒక్కతాటి మీదకి తీసుకురావాలన్న విషయం మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదు. ఏదిఏమైనా వ్యవసాయం చేస్తున్న రైతు నలుదిక్కులా చూస్తున్నాడే తప్పఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటున్నాడు. దీనికితోడు వాతావరణం కూడా సహకరించడం లేదు. వర్షాకాలంలో వర్షాలులేవు. చలికాలంలో చలిఉండదు.ఇలా ఏ కాలంలో అవిలేక పంట చేతికివచ్చే సమయంలో అకాల వర్షాలతో రైతులు తమ పంట దిగు బడిని పొందలేకపోతున్నారు. ఎలాగో కష్టపడి పంటపండిస్తే మార్కెట్లోకి వచ్చాక పండించిన పంటకు సరైన గిట్టుబాటుధర లేక ఆ ధరలను దళారుల చేతిలో మోసపోతున్నారు. చాలా వరకు కొన్ని రాష్ట్రప్రభుత్వాలు వ్యవసాయంకోసం కొన్ని సబ్సిడీలను అందచేస్తున్నాయి. అందులో వ్యవసాయం విద్యుచ్ఛక్తి, ఎరువులు, రుణమాఫీ వంటి పథకాలతో రైతులకు కొంత చేరువైనప్పటికీ అవి పూర్తిగా ఫలప్రదం కావడంలేదనే చెప్పాలి.అలాగే కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి కూడా సెక్యూరిటీగా ఇన్సూరెన్స్‌లను చేయించుకోవాలని,రైతు ఆత్మహత్యలు ఆగిపోతాయని, అప్పులనుండి రైతులు బయటపడే అవకాశం ఉందని భావించి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.అలాగే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని అభివృద్ధిపరచడంకోసం అనేక బృహత్తర కార్యక్రమాలు మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం, నిరంతర విద్యుచ్ఛక్తి వంటివి ఇచ్చినా కాని ఇంకా వ్యవసాయం అనుకొన్న స్థాయిలో జరగడం లేదనే విషయం వాస్తవం.ఇంకా చెప్పాలంటే వ్యవసాయ కేంద్రంలో పనిచేసే శాస్త్రవేత్తలుఎంతో కష్టపడి కొత్త వంగడాలను సృష్టించి వాటిని రైతులకు అందచేయడంలోను, రైతులకు ఖరీఫ్,రబీ సీజన్లలో వాతావరణాలకు అనుకూలంగా రైతుల పంటలు పండించే భూమిలో ఏ విధమైన పంటలుపండుతాయో పరిశీలించిన తర్వాతనే పంటలు వేసుకుంటే రైతుకు లాభదాయకం. లేనట్లయితే పెట్టుబడికి తెచ్చిన డబ్బులు కూడా రాక ఇబ్బందులు పడవలసి వస్తుంది. ఏదిఏమైనా ఊకే వేసిన పంటలే వేయకుండా పంటల మార్పు చేసుకోవాలి. అలాగే అంతర పంటలను ఆరుతడి పంటలను వాతావరణాలకు అనుకూలంగా వేసుకోవాలి.వ్యవసాయంఅంటే ఒక పంటలు పండించడమే కాకుండా పంటల హరితవిప్లవం, చేసిన శ్రమకుతగినంత ఫలితం ఉంటేనే గిట్టుబాటుధర ఉంటేనే రైతు పది కాలాల పాటు చల్లగా ఉంటాడు.యువతను సైతం వ్యవసాయ రంగంవైపు ఆకర్షించాలి. •

# ప్రాగ్ కోర్టులో మగ్గుతున్న నిఖిల్ గుప్తా కేసు!

లక్కాకుల కృష్ణమోహన్

అమెరికా పౌరుడు, ఖలిస్థాన్ వేర్పాటు వాది గురుపత్వంత్ సింగ్ పన్ను హత్యకు భారత ఉన్నతాధికారుల కుట్ర ఉందంటూ అమెరికా ఆరోపిస్తోంది. దీంతో ఇరుదేశాల మధ్య దౌత్యపరమైన సంబంధాలు బెడిసికొట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. అమెరికాలోని భారత రాయబారి కార్యాలయంలో ఉన్నతాధికారి నిఖిల్‌గుప్తా అమెరికాలో కిరాయి హంతకులతో మాట్లాడి పన్నును న్యూయార్క్‌లో కానీ, లేదా కాలిఫోర్నియాలో చంపాలని లక్ష డాలర్లకు బేరం కదుర్చుకున్నట్లు అమెరికా అధికారులు ఆరోపిస్తున్నారు. తీరా గుప్తా మాట్లాడుకున్న కిరాయి ముఠా సభ్యుడు అమెరికాకు సీక్రెట్ ఏజెంట్ కావడంతో సీన్ రివర్స్ అయింది. గత కొన్ని నెలల నుంచి అమెరికా ఇదే విషయంపై భారత్‌పై ఒత్తిడి పెంచుతోంది. ఇటీవల అమెరికా ఉన్నతాధికారులు కూడా ఇండియాకు వచ్చి విదేశాంగమంత్రి జైశంకర్‌ను కలిసి ఈ విషయంపై చర్చించి వెళ్లారు. ఇక నిఖిల్ గుప్తా విషయానికి వస్తే ఆయన ఈ యేడాది జూన్‌లో ఓ శుక్రవారం నాడు ప్రాగ్‌లోని వాక్లావ్ హావెల్ విమానాశ్రయం నుంచి బయటికి వెళ్లే సందర్భంలో అమెరికాకు చెందిన సీక్రెట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గుప్తాను ఓ నల్లటి ఎస్‌యూవీలో తోసేసి సుమారుమూడు గంటల పాటు ఆయనను ప్రాగ్ నగరంలో తిప్పి పన్ను హత్యకు సంబంధించి విచారించారు. ఆయన మొబైల్ ఫోన్‌ను లాక్కుకున్నారు. అటు తర్వాత గుప్తాను చెక్ పోలీసులకు అప్పగించారు. తమ అనుమతి లేకుండా ఆయనను విడుదల చేయరాదని హుకుం జారీ చేసి వెళ్లిపోయారు. గత ఐదు నెలల నుంచి ఆయన ప్రాగ్ జైలులో మగ్గుతున్నారు. ఈ ఐదునెలల తర్వాత అమెరికా ఫెడరల్ ప్రాసిక్యూటర్ 15 పేజీల నేరారోపణ పత్రాన్ని భారతీయ పౌరుడైన నిఖిల్ గుప్తాకు వ్యతిరేకంగా విడుదల చేసింది. ఖలిస్థానీ ఉగ్రవాది గురపత్వంత్ సింగ్ పన్నును హత్య చేయడానికి గుప్తా కిరాయికి మనుషులను మాట్లాడుకున్నాడని నేరారోపణ పత్రంలో వివరించింది. కాగా పన్ను విషయానికి వస్తే ఆయన అమెరికాతో పాటు కెనడాకు చెందిన పౌరుడు ద్వంద పౌరసత్వం కలిగి ఉన్నాడు. ఇదిలా ఉండగా గత శుక్రవారం నిఖిల్ గుప్తా కుటుంబం ఇండియాలోని సుప్రీంకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసింది. ఈపిటిషన్‌లో భారత ప్రభుత్వం చొరవ తీసుకొని ఆయనను సురక్షితంగా భారత్‌కు రప్పించాలని కోరారు.ఇక పిటిషన్ విషయానికి వస్తే మిస్టర్ ఎక్స్ వర్సెస్ ది యూనియన్ ఆఫ్ ఇండియా టైటిల్‌గా పేర్కొన్నారు. పిటిషన్‌లో అమెరికాతో పాటు చెక్ అధికారులపై తీవ్ర ఆరోపణలు గుప్పించారు. గుప్తాను చెక్ జైల్లో చిత్ర హింసలు పెట్టారని, అమెరికా అధికారులు గుప్తాను విచారించిన విషయాన్ని బహిరంగ పర్చలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాగా గుప్తా కుటుంబం రిట్ పిటిషన్‌లో యూఎస్ సదరన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ గ్రాండ్ జ్యూరీ జూన్ 13వ తేదీన సేల్ వేసిన నేరారోపణ కాపీతోపాటు,యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్‌జస్టిస్ ఈ యేడాది ఆగస్టులో చెక్ ప్రభుత్వానికి నిఖిల్ గుప్తాను అమెరికాకు అప్పగించాలని విజ్ఞప్తి చేసిన లేఖను జతపర్చింది. కాగా యూఎస్ డిపార్ట్‌మెంట్ నిఖిల్‌గుప్తా పన్నును హత్య చేయడానికి గల సాక్ష్యాలను కూడా జత చేసింది. వాటిలో అసిస్టెంట్ యూఎస్ అటార్నీ ఆఫ్ సదరన్ డిస్ట్రిక్ట్ ఆఫ్ న్యూయార్క్ ఆష్లే సీ నికోలస్, డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ (డీఈఎ) స్పెషల్ ఏజెంట్ మార్క్ జెఫ్రాంక్స్ వీరంతా గుప్తాకు వ్యతిరేకంగా సాక్ష్యాలు సమర్పించారు.దీంతో యూఎస్‌లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ 15పేజీల నేరారోపణ పత్రాన్ని గత నెల బహిరంగపర్చింది. అయితే గత శుక్రవారం నాడు సుప్రీంకోర్టు గుప్తా తరపున వేసిన పిటిషన్‌దారుడి పేరు మాత్రం బహిరంగపర్చలేదు.బదులుగా మిస్టర్ ఎక్స్ అని మాత్రం ప్రస్తావించారు. అనుబంధ పత్రాల్లో రెండు చోట్ల తప్పించి మిగిలిన చోట్ల గుప్తా పేరు ప్రస్తావించకుండా జాగ్రత్త పడ్డారు. అయితే ఈ యేడాది జూన్ 13వ తేదీన ఆయనపై మోపిన చార్జీల్లో అధికారికంగా గుప్తాను అమెరికాకు అప్పగించాలని కానీ, ఇండియన్ గవర్నమెంట్ ఏజెంట్ ప్రమేయం ఉన్నట్లు ఎక్కడా ప్రస్తావించలేదు. అయితే ఇటీవల విడుదల చేసిన నేరారోపణ పత్రంలో మాత్రం గుప్తా పేరును ప్రముఖంగా ప్రస్తావించారు. తాజాగా గుప్తాపై వచ్చిన ఆరోపణల విషయానికి వస్తే కీలక సమాచారాన్ని నేరారోపణ పత్రంలో వెల్లడించింది. ఈ యేడాది ఆగస్టులో యూఎస్ ఫెడరల్ గ్రాండ్ జ్యూరీ గుప్తాకు వ్యతిరేకంగా నేరారోపణ చేసింది. గుప్తా డబ్బు ఇచ్చిన నాలుగు రోజుల తర్వాతఅంటే జూన్ 13న సౌథరన్ డిస్ట్రిక్ ఆఫ్‌న్యూయార్క్ కౌంట్ క్లర్క్ గుప్తా పేరుపై అరెస్టు వారెంట్ జారీ చేశాడు. ఇక గుప్తా విషయానికి వస్తే అమెరికా ఏజెంట్లు మాత్రం ఆయనపై తీవ్రమైన ఆరోపణలు చేశారు.ఆయన డ్రగ్స్‌తో పాటు ఆయుధాలు స్మగ్లర్ అని 2016నుంచి ఆయన ఫోన్ సంభాషణలు విన్నట్లు తెలిపారు. కొలంబియాకు చెందిన కొకైన్ సప్లయర్స్‌తో సంబంధాలున్నాయని కూడా చెబుతున్నారు.ఈ యేడాది జూన్ 9వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు మధ్యవర్తి ద్వారా 15వేలడాలర్లను ఇచ్చి గుప్తాను చంపాలని బేరం కుదుర్చుకున్నారు. ప్రస్తుత ఈ డబ్బే కీలక సాక్ష్యంగా అమెరికా అధికారులకు లభించింది. ఇదిలా ఉండగా సుప్రీంకోర్టులో గుప్తా కుటుంబం వేసిన పిటిషన్‌లో చెక్ రిపబ్లిక్ జైలులో నిఖిల్‌గుప్తా పట్ల మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆరోపించారు. ఆయనకు సరైన ఆహారం సమకూర్చడం లేదని, శాఖాహారి అయిన గుప్తాకు బీఫ్, పోర్క్ పెడుతున్నారని, వెజిటేరియన్ ఫుడ్ ఇవ్వమన్నా ఇవ్వకుండా వేధించారని చెబుతున్నారు. అదీకాకుండా జైల్లో ఏకాంతంగా విసిరేసినట్లు ఒక్కడిని ఉంచడంతో ఆయన మానసికంగా కుంగిపోతారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇక ప్రాగ్‌లోని భారత రాయబారి కార్యాలయ అధికారులు కూడా గుప్తాను అరెస్టు చేసిన 20 రోజుల తర్వాత మాత్రమే కలిశారు. అటు తర్వాతి నుంచి వారు ముఖం చాటేశారు.కుటుంబసభ్యులతో మాట్లాడడానికి కూడా అవకాశం ఇవ్వడం లేదని గుప్తా ఆరోపిస్తున్నారు. కాగాగుప్తా కుమారుడు ఈ యేడాది అక్టోబర్ 10న విదేశాంగమంత్రి జైయశంకర్‌కు ఈ-మెయిల్‌లో తన తండ్రి పట్ల ప్రాగ్ జైల్లో జరుగుతున్న దారుణాల గురించి ప్రస్తావించారు.మొత్తానికి గత శుక్రవారం నాడు గుప్తా కుటుంబం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణను జనవరి 4కు వాయిదా వేసింది. •

# ఇజ్రాయెల్‌కు షాక్..'ఐరన్ డ్రోమ్'పై హిజ్బుల్లా దాడులు



**జెరూసలెం, డిసెంబరు 19:** హమాస్ నెట్‌వర్క్‌ను అంతం చేయడమే లక్ష్యంగా గాజాపై విరుచుకు పడుతున్న ఇజ్రాయెల్‌కు ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. హమాస్‌కు మద్దతుగా లెబనాన్‌లోని మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లా ఇజ్రాయెల్‌పై ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా అత్యంత దుర్భేధ్యమైన ఐరన్ డోమ్ గగనతల రక్షణ వ్యవస్థపై ఈ సంస్థ దాడి చేసింది. ఈ దాడిలో ఇజ్రాయెల్‌కు గణనీయంగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఉత్తర ఇజ్రాయెల్‌లోని కబ్రి ప్రాంతంలో రెండు ఐరన్ డోమ్ వ్యవస్థలపై దాడి చేసినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. దీంతో రెండు లాంచింగ్ ప్లాట్‌ఫామ్‌లు తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిపింది. అయితే హెచ్‌బొల్లా ప్రకటనపై ఇజ్రాయెల్ సైన్యం స్పందించలేదు. మరోవైపు ఈ మిలిటెంట్ గ్రూప్‌ను లక్ష్యంగా చేసుకుని దక్షిణ లెబనాన్‌పై ఇజ్రయెల్ క్షిపణి దాడులు చేసినట్లు కొన్ని కథనాలు వచ్చాయి. ఈ దాడుల్లో ఎలాంటి ప్రాణ నష్టం జరగనట్లు తెలుస్తోంది. దీంతో ఇజ్రాయెల్-లెబనాన్ సరిహద్దుల్లో ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. అక్టోబర్ 7న హమాస్ దాడి తర్వాత నుంచి గాజాపై ఇజ్రాయెల్ సైన్యం విరుచుకుపడుతున్న విషయం విదితమే. దీంతో హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా రంగంలోకి దిగి పలుమార్లు రాకెట్లు, మోర్టార్ షెల్స్‌ను ప్రయోగిస్తోంది. వాటిని ఐడిఎఫ్ తిప్పికొట్టింది. హెజ్‌బొల్లా ఇలాగే దాడులు కొనసాగిస్తే, లెబనాన్‌ను మరో గాజా వలే మార్చేస్తామని ఇప్పటికే ఇజ్రాయెల్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో తాజాగా ఐరన్ డోమ్‌ను హెజ్‌బొల్లా దాడి చేయడంతో పశ్చిమాసియాలో యుద్ధాన్ని మరింత తీవ్రతరం చేసినట్లయింది. ఐరన్ డోమ్ అనేది ప్రపంచంలోనే అత్యుత్తమ గగనతల రక్షణ వ్యవస్థల్లో ఒకటి. ఇజ్రాయెల్‌కు చెందిన రఫేల్ సంస్థ దీన్ని అభివృద్ధి చేసింది. దీనికి అమెరికా తోడ్పాటు అందించింది. దీన్ని ఇజ్రాయెల్‌లో పలు చోట్ల మోహరించారు. శత్రువులు ప్రయోగించే రాకెట్లను ఐరన్ డోమ్‌లోని డిటెక్షన్ అండ్ ట్రాకింగ్ రాడార్ పసిగట్టి, దాని గమనానికి సంబంధించిన సమాచారాన్ని ఆయుధ నియంత్రణ వ్యవస్థకు చేరవేస్తుంది. ఆ వ్యవస్థ రాకెట్ దిశగా క్షిపణిని ప్రయోగించి ప్రత్యర్థి అస్త్రాన్ని గాల్లోనే ధ్వంసం చేస్తుంది. 2006లో జరిగిన లెబనాన్ ఘర్షణల సమయంలో హెజ్‌బొల్లా ఇజ్రాయెల్‌పై వేల రాకెట్లతో విరుచుకుపడింది. అనేక మంది పౌరులు అప్పట్లో ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి దాడులను తిప్పికొట్టడానికి గగనతలం రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని ఇజ్రాయెల్ నిర్ణయించింది. దీంతో 2011లో ఐరన్ డోమ్‌ను వినియోగంలోకి తీసుకొచ్చింది.

## ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం..

### ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో

### 24 గంటల్లో 110 మంది దుర్మరణం

**జబాలియా (గాజాస్ట్రిప్), డిసెంబరు 19:** హమాస్ మెరుపుదాడి తర్వాత నిరంతరాయంగా కొనసాగిస్తున్న భీకర దాడులను ఇజ్రాయెల్ మరింత



పెంచింది. ఉత్తర గాజాలోని జబాలియా పట్టణంలో గత 24 గంటల్లో ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో 110 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో ఎక్కువ మంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. డజన్లకొద్ది మంది గాయాలపాలయ్యారు. 'శిథిలాల కింద ఇంకా చాలా మంది చిక్కుకున్నారు. నా బంధువుల పిల్లలు ముగ్గురు ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయారు. 110మంది మృతదేహాలను దగ్గర్లోని అల్- ఫలూజా శ్మశానవాటికకు తరలించలేని పరిస్థితి. అక్కడ ఆగకుండా బాంబుల వర్షం కురుస్తోంది. దిక్కులేక దగ్గర్లోని నిరుపయోగంగా ఉన్న పాత శ్మశాన వాటికలో పూడ్చిపెట్టాం' అని గాజా ప్రాంత ఆరోగ్య విభాగ డైరెక్టర్ జనరల్ మునీర్ చెప్పారు.

# చైనా భూకంపంలో 6వేలకుపైగా ఇళ్లు ధ్వంసం



**చైనా, డిసెంబరు 19:** చైనాలో భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రతతో పలు భవనాలు నేలమట్టం కాగా, సుమారు 116 మందికిపైగా మృతి చెందారు. 400 మందికిపైగానే గాయపడినట్లు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చైనాలోని వాయువ్య గన్సు, కింగ్‌హై ప్రావిన్స్‌ల్లో భూకంపం సంభవించినట్లు స్థానిక మీడియా పేర్కొంది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.2గా నమోదైంది. అక్కడి కాలమానం ప్రకారం సోమవారం అర్ధరాత్రి దాటాక భూకంపం సంభవించినట్లు వెల్లడైంది. ప్రస్తుత విపత్తు నేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ రంగంలోకి దిగారు. అధికారులను అప్రమత్తం చేశారు. రాత్రి సమయంలో ఒక్కసారిగా భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనతో రోడ్లపై పరుగులు తీశారు. భూకంపం ధాటికి ఇప్పటి వరకు 6,381 ఇళ్లు నేలమట్టం అయినట్లు తెలుస్తోంది. చాలా ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. రోడ్లు ధ్వంసమయ్యాయి. ఎల్లో రివర్‌పై వంతెన బీటలువారింది. సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. నేలకూలిన భవనాలకు సంబంధించిన ఫోటోలు, విడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కింగ్‌హై ప్రావిన్స్, టిబెట్‌కు సమీపంలో ఉంటుంది. ఆ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తుంటాయి. కింగ్‌హై పక్కన ఉండే గ్జిన్జియాంగ్ ఉయ్‌గుర్‌లో మంగళవారం మరోసారి భూమి కంపించింది. భూకంపం కారణంగా ప్రాణనష్టాన్నితగ్గించేందుకు పూర్తిస్థాయి సహాయక చర్యలు చేపట్టాలని అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధికారులను ఆదేశించారు. తక్షణ సహాయక చర్యలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, గాయపడినవారికి తక్షణమే చికిత్స అందించాలని అధికారులకు స్పష్టంచేశారు. భూకంపం ప్రభావంతో సంభవించే మార్పుల వల్ల పరిస్థితులు మరింత దిగజారకుండా చూడాలన్నారు.

# హెచ్1బి వీసా రెన్యూవల్ ఇక అమెరికాలోనే..

## జనవరి నుంచే అమలు




**వాషింగ్టన్, డిసెంబరు 19:** అగ్రరాజ్యం అమెరికాలో హెచ్1బి వీసాతో ఉద్యోగం చేస్తున్న భారత సంతతి పౌరులకు భారీ ఊరట లభించనుంది. ఇకపై హెచ్1బి వీసా రెన్యూవల్ కోసం ఇండియాకు రావాల్సిన అవసరం లేకుండా అమెరికా చర్యలు చేపట్టింది. వీసా నిబంధనలలో మార్పులు చేసింది. అమెరికాలోనే ఈ వీసాలను రెన్యూవల్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తోంది. పైలట్ ప్రాజెక్టుగా 20వేల హెచ్1బి వీసాలను రెన్యూవల్ చేసే ప్రక్రియకు అమెరికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వచ్చే యేడాది జనవరిలో ఈ ప్రక్రియను అమల్లోకి తీసుకువచ్చేందుకు అక్కడి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో అమెరికాలోని భారత సంతతి ఉద్యోగులకు ఊరట లభించనుంది. ఈ వీసా రెన్యూవల్‌కు సంబంధించి విధివిధానాలపై ప్రస్తుతానికి స్పష్టత లేదని, ఎవరు అర్హులనే విషయం ఫెడరల్ రిజిస్టర్ నోటీసు విడుదలయ్యాకే తెలుస్తుందని బ్లూమ్ బర్గ్‌లా వెల్లడించింది. ఈ ప్రాసెస్‌కు సంబంధించి వైట్ హౌస్ యంత్రాంగం ఈ నెల 15న చర్చించి ఆమోదం తెలిపింది. హెచ్1బి వీసా రెన్యూవల్ కోసం వీసా హోల్డర్లు ఒక్క మెయిల్ చేస్తే సరిపోతుందని అధికారులు తెలిపారు.గతంలో వీసా రెన్యూవల్ కోసం హెచ్1బిహోల్డర్లు అమెరికా దాటి వెళ్లాల్సి వచ్చేది. పక్క దేశాలకు లేదా మాతృదేశానికి వెళ్లి అక్కడి నుంచి రెన్యూవల్ దరఖాస్తు చేసుకునేవారు. గత జూన్‌నెలలో ప్రధాని మోడీ అమెరికాలో పర్యటించినప్పుడు ఈ వీసా రెన్యూవల్ కష్టాలను తప్పించేందుకు డొమెస్టిక్ రెన్యూవల్ పద్ధతిని తీసుకొస్తామని అమెరికా ప్రకటించింది.



# ఐస్‌లాండ్‌లో పేలిన అగ్నిపర్వతం ఉబికివస్తున్న లావా

**ఐస్‌లాండ్, డిసెంబరు 19:** ఐస్‌లాండ్ దేశంలో నైరుతి భాగంలో సోమవారం రాత్రి అగ్నిపర్వతం పేలుడు సంభవించింది. ఆ అగ్నిపర్వతం నుంచి పెద్ద ఎత్తున లావా ఉబికివస్తున్నది. దాంతో పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. ఐస్‌లాండ్ వాతావరణ విభాగం అధికారులు ఈ విషయాన్ని వెల్లడించారు. అగ్నిపర్వతానికి సమీపంలోని పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భూమి కింది శిలలు ద్రవంగా మారడంతో ఐస్‌లాండ్‌లో కొన్ని వారాల క్రితం పలు భూకంపాలు సంభవించాయి. వాటి ప్రభావతంతో ఇప్పుడు రెయిక్‌జాన్స్ ద్వీపకల్పంలో అగ్నిపర్వతంలో పేలుడు సంభవించింది. అగ్నిపర్వతం పేలుతుందన్న అంచనాల నేపథ్యంలో నాలుగువేల మందిని ఖాళీ చేయించారు. ఐస్‌లాండ్ రాజధానికి దక్షిణంగా హాగాఫెల్‌కు దగ్గరలో ఉన్న అగ్నిపర్వతం పేలిందని ఐస్‌లాండ్ అధికారులు తెలిపారు. కాగా, అగ్నిపర్వతం విస్ఫోటనం పరిమాణం, కచ్చితమైన ప్రదేశాన్ని నిర్ధారించడానికి కోస్ట్‌గార్డ్ హెలికాప్టర్ బయలుదేరింది. ఇదిలా ఉంటే ఐస్‌లాండ్ దేశంలో మొత్తం 33 అగ్నిపర్వతాలు ఉన్నాయి. ఇవి తరచుగా పేలుతుండటంతో ఐస్‌లాండ్ ప్రజలు తీవ్ర భయాందోళనలు చెందుతున్నారు.

# శబరిమలలో భారీ రద్దీ, తొక్కిసలాట, లాఠీఛార్జి

**తిరువనంతపురం, డిసెంబర్ 19:** శబరిమలలో అయ్యప్ప భక్తుల రద్దీ రోజురోజుకు పెరుగుతోంది. అయ్యప్ప భక్తుల రద్దీతో శబరిగిరులు కిక్కిరిసిపోతున్నాయి. పంబ నుంచి శబరిమల వరకు అయ్యప్ప భక్తులతో భారీ క్యూలైన్ ఏర్పడింది. దీంతో అధికారులు అయ్యప్ప భక్తుల్ని మధ్యలో నిలిపివేస్తున్నారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు ఇలా చేస్తున్నామని వారు చెబుతున్నారు. ఇక, భక్తులల్ని నియంత్రించే క్రమంలో పోలీసులు వారిపై ఇప్పటికే పలుసార్లు లాఠీచార్జ్ చేశారు. దీంతో కేరళ ప్రభుత్వంపై పోలీసులపై అయ్యప్ప భక్తులు మండిపడుతున్నారు. అయితే, అయ్యప్ప స్వామి దర్శనానికి వచ్చిన భక్తులతో కంపార్ట్‌మెంట్ అన్ని కిక్కిరిసిపోయాయి. స్వామి దర్శనంకోసం దాదాపు 16 గంటలకుపైగా సమయం పడుతుంది. శబరిమల మార్గమధ్యంలోనే భక్తుల్ని గంటల తరబడి పోలీసులు నిలిపివేస్తున్నారు. దీంతో ఆలయ ట్రస్ట్ బోర్డు ట్రావెన్స్‌కోర్ తీరుపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి నిల్చుని ఉండటంతో ఇబ్బంది పడుతున్నామని వారు ఆవేదన చెందుతున్నారు. దాదాపు 10గంటలకు పైగా భక్తులు మార్గమధ్యంలోనే నిలుచుని ఉండాల్సిన పరిస్థితి ఉంది. దాదాపు 2కిలో మీటర్లకు పైగా క్యూలో వేచి ఉన్న అయ్యప్పభక్తులు నిలుచున్నారు. భారీ క్యూ కారణంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తొక్కిసలాట తర్వాతకూడా మారని కేరళ ప్రభుత్వం, ట్రావెన్స్‌కోర్‌తీరు, అధి కారులు పోలీసుల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితిఏర్పడిందని భక్తులు అంటున్నారు.

# ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీ స్పీకర్‌గా రమణ్‌సింగ్ ప్రమాణం

## గతంలో మూడుసార్లు సిఎంగా ఉన్న రమణ్‌సింగ్



**రాయ్‌పూర్, డిసెంబరు 19:** మూడు రాష్ట్రాల్లో విజయకేతనం తర్వాత బిజెపి అనూహ్య నిర్ణయాల పరంపర కొనసాగుతోంది. ఈ మూడు రాష్ట్రాలకు కొత్త ముఖ్యమంత్రులను నియమించి రాజకీయ పండితులను ఆశ్చర్యానికి గురిచేసింది. చత్తీస్‌గఢ్‌కు మూడుసార్లు సిఎంగా విధుల నిర్వర్తించిన రమణ్‌సింగ్‌ను ఈసారి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా ఎంపిక చేసింది. ఆయన మంగళవారం సరికొత్త బాధ్యతలు చేపట్టారు. రమణ్‌సింగ్ స్పీకర్ పదవికి ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. మంగళవారం ప్రతిపక్ష నేత చరణ్‌దాస్ మహంత్, మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘేల్, బిజెపి సభ్యులు రమణ్‌సింగ్ పేరును ప్రతిపాదించారు. దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. రమణ్‌సింగ్ మొత్తం ఏడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రాజ్‌నంద్‌గావ్ నియోజకవర్గం నుంచి ఆయన నాలుగుసార్లు (2008, 2013, 2018, 2023) గెలిచారు. స్పీకర్‌గా ప్రమాణస్వీకారం సందర్భంగా రమణ్‌సింగ్ మాట్లాడుతూ తాను సాధారణ బిజెపి కార్యకర్తనని చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తిస్థాయిలో నిర్వహిస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయ్ ఆయనను అభినందించారు.

**అనూహ్యంగా మిత్రుడికి పీఠం అప్పగించి..**

ఈసారి చత్తీస్‌గఢ్ ఎన్నికల్లో బిజెపి 54 ఎమ్మెల్యే స్థానాలు సాధించి అధికారం చేజిక్కించుకొంది. దీంతో ముఖ్యమంత్రి పీఠం కోసం మాజీ సిఎం రమణ్‌సింగ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్ సావో, ప్రతిపక్ష నేత ధరంలాల్ కౌశిక్, మాజీ ఐఎఎస్ అధికారి ఒపి చౌదరి తీవ్రంగా పోటీపడ్డారు. కానీ, చివరికి అధిష్ఠానం వీరందరినీ కాదని కేంద్ర మాజీ మంత్రి విష్ణుదేశ్‌సాయ్ వైపు మొగ్గు చూపింది. సాయ్ పేరును రమణ్‌సింగే ప్రతిపాదించారు. వారిద్దరూ సన్నిహితులుగా పార్టీలో పేరుంది. ఇప్పుడు తాజాగా స్పీకర్ హోదాలో తన మిత్రుడితో కలిసి రమణ్‌సింగ్ పనిచేయనున్నారు. సాధారణంగా రాజకీయాల్లో ముఖ్యమంత్రి స్థాయి పదవిలో ఒక్కసారి పని చేసినా.. రాష్ట్ర స్థాయిలో మరో పదవి చేయడానికి నేతలు ఇష్టపడరు. కానీ మూడుసార్లు ముఖ్య మంత్రిగా చేసిన రమణ్‌సింగ్ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టడం విశేషం.

# బిజెపి ప్రభుత్వాన్ని కూలదోయడమే 'ఇండియా కూటమి' లక్ష్యం: మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** దేశానికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే బిజెపి ప్రభుత్వ లక్ష్యమని ప్రధాని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. కానీ కేంద్రంలోని తమ ప్రభుత్వాన్ని కూలదోయడాన్నే ఇండియా కూటమి లక్ష్యంగా పెట్టుకుందని ఆయన విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన బిజెపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్షాల వ్యవహారశైలిని ఆయన తప్పుపట్టారు. పార్లమెంటులో జరిగిన భద్రతా ఉల్లంఘనను ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసం ఉన్న ప్రతి ఒక్కరూ ఖండించాలి. కానీ ప్రతిపక్షాలు ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. ఇలాంటి ప్రవర్తన కారణంగా 2024 సార్వత్రిక ఎన్నికల్ల వారి సీట్ల సంఖ్య మరింత తగ్గి, బిజెపి అధిక స్థానాల్లో విజయం సాధిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత ప్రతిపక్షం తీవ్ర నిరాశకు గురైంది. అందుకే పార్లమెంట్ నిర్వహణకు అడ్డుపడుతోంది. దేశానికి ఉజ్వల భవిష్యత్తు అందించాలని బిజెపి లక్ష్యంగా పెట్టుంటే, కేంద్ర ప్రభుత్వాన్ని కూలదోయాలని 'ఇండియా కూటమి' లక్ష్యంగా పెట్టుకుంది అని ప్రధాని నరేంద్ర మోడీ ఎంపీలతో వ్యాఖ్యానించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి మీడియాకు తెలిపారు. ఈ వ్యవహారానికి సంబంధించి బిజెపి ఎంపిలకు ప్రధాని కీలక సూచనలు చేశారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు, విమర్శలకు మర్యాదపూర్వకంగా స్పందించాలని, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంచాలని ఆయన ఎంపీలకు సూచించారు. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఎంపీలు సరిహద్దు గ్రామాల్లో పర్యటిచాలని ప్రధాని కోరినట్లు ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఇండియా కూటమి నేతలు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో మంగళవారం భేటీ అయ్యారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఇండియా కూటమి తొలి సమావేశం ఢిల్లీలో జరగనుంది.

# కర్ణాటకకు కరవు సాయంగా 18177కోట్లు మంజూరు చేయాలి

## ప్రధానిని కోరిన సిఎం సిద్దరామయ్య



మంగళవారం ఢిల్లీ పార్లమెంట్ అనుబంధ సభా ప్రాంగణంలో ప్రధాని మోడీను కలిసిన సిఎం సిద్దరామయ్య,రెవెన్యూశాఖ మంత్రి కృష్ణ బైరేగౌడ

**బెంగళూరు,డిసెంబర్ 19, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్ణాటకలో కరవు వలన 223 తాలూకాల్లో జరిగిన పంటనష్టం నుంచిరైతులకు పరిహారం ఇచ్చి ఆదుకునేందుకు కేంద్రప్రభుత్వం వెంటనే 18177 కోట్లు మంజూరు చేయాలని సిఎం సిద్దరామ య్య ప్రధాని మోడీకి మనవి చేశారు.ఆయన మంగళవారం మధ్యాహ్నం ఢిల్లీ పార్లమెంట్ అనుబంధ సభాంగణంలో ప్రధాని మోదీ ను భేటీచేసి కర్ణాటక కరవు పరిస్థితుల గురించి వివరించారు.ఈ ఏడాది జూన్ నుంచి రాష్ట్రంలో వానలు కురవకపోవటంతో 223 తాలూకాల్లో భీకరమైన కరవు పరిస్థితి నెలకొందని ప్రధానికి తెలిపారు.48లక్షల హెక్టార్లలో సాగుచేసిన పంటలు నీరు లేక ఎండిపోవటంతో రైతులు అప్పుల బాధలో మునిగిపోయారని చెప్పారు.రైతులను ఆదుకునేందుకు కేంద్ర సర్కారు వెంటనే 12577కోట్లు ఎమర్జన్సీ పరిహారం,4663కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ, 566కోట్లు తాగునీరు సరఫరాకు మరియు పశువుల సంరక్షణ కోసం363కోట్లు మంజూరు చేయాలని మనవి చేశారు.కరవు పరిస్థితుల గురించి సెంట్రల్ టీం అధికారులు కర్ణాటకలో పర్యటించి మూడునెలలు దాటిందని ఈమేరకు కేంద్ర అధికారుల బృందం కేంద్రానికి మనవి పత్రం సమర్పించిందని చెప్పారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ సాయంగా4633 కోట్లు విడుదల చేయాల్సిందిగా ప్రధాని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ను ఆదేశించాలని కోరారు. వానలు జాడలేక ఉద్యానవన పంటలు,ఖరీఫ్,రబీ పంటలు పూర్తిగా ఎండిపోయాయని చెప్పారు. కేంద్ర సాయం విడుదల చేస్తే 83లక్షలమంది రైతులకు ఉపయోగం ఉంటుందని పరిహారం దొరుకుతుందని చెప్పారు.రైతులు మళ్లీ స్వల్ప కాలిక పంటలను సాగు చేసుకునేందుకు ఇన్‌ఫుట్ సబ్సిడీ కూడా ఇవ్వాలని మనవి చేశారు.సిఎం మనవికి స్పందించిన ప్రధాని మోదీ తాను అమిత్‌షాతో మాట్లాడి కర్ణాటక పరిహారం గురించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మేరకు సిఎం తెలియ జేశారు. సిఎం వెంట రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి కృష్ణ బైరేగౌడ ఉన్నారు.

# విపక్ష ఎంపిల సస్పెన్షన్ వేళ లోక్‌సభలో 'క్రిమినల్ లా బిల్లుల'పై చర్చ





**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** బ్రిటిష్ హయాం నుంచి అమల్లో ఉన్న భారత శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, సాక్ష్యాధార చట్టాల స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చేందుకు రూపొందిన మూడు నేర శిక్షాస్మృతి బిల్లుల పై లోక్‌సభ చర్చ చేపట్టింది. లోక్‌సభలో 2,3 వంతుల మంది విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేటు అనంతరం ఈ బిల్లులపై దిగువ సభలో చర్చ జరుగుతుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మూడు చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య పేరుతో మూడు కొత్త బిల్లులను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ఈ యేడాది ఆగస్టులో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో తొలిసారి ఈ బిల్లులను ప్రవేశపెట్టారు. అయితే వీటిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో తాజా శీతాకాల సమావేశాల్లో వీటిని కేంద్రం వెనక్కు తీసుకుంది. ఆ తర్వాత వీటిల్లో కొన్ని మార్పులు చేసి, భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య బిల్లు 2023 పేరుతో మళ్లీ కొత్తగా బిల్లులను ప్రవేశపెట్టారు. వీటిపై మంగళవారం లోక్‌సభ చర్చ చేపట్టింది. శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లులను ఆమోదించుకోవాలని కేంద్రం ఆశిస్తోంది. అయితే విపక్ష ఎంపిలపై సస్పెన్షన్ వేళ ఈ బిల్లులపై లోక్‌సభలో చర్చ జరుగుతుండటం గమనార్హం. పార్లమెంట్‌లో ఇటీవల చోటు చేసుకున్న భద్రతా వైఫల్యం ఘటనపై చర్చకు పట్టుబట్టి నిరసన వ్యక్తం చేసిన విపక్ష సభ్యులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. లోక్‌సభలో 95, రాజ్యసభలో 46 మందిని సభల నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ప్రస్తుతం లోక్‌సభలో ప్రతిపక్షాల సంఖ్య మూడో వంతుకు పడిపోయింది. ఈ మూకుమ్మడి సస్పెన్షన్‌పై విపక్షాలు భగ్గుమన్నాయి.

కొన్ని కీలకమైన చట్టాలను ఏకపక్షంగా పార్లమెంట్‌లో ఆమోదించుకునేందుకే తమను సస్పెండ్ చేశారంటూ ప్రతిపక్ష ఎంపిలు కేంద్రంపై మండిపడ్డారు.

# ఎర్రసముద్రంలో ఏకకాలంలో రెండు నౌకలపై దాడి

**సన, డిసెంబరు 19:** ఎర్ర సముద్రంలో హూతీ తిరుగుబాటుదారులు వాణిజ్య నౌకలే లక్ష్యంగా దాడులను మరింత తీవ్రం చేశారు. 'స్వాన్ అట్లాంటిక్' అనే వాణిజ్య నౌకపైకి యెమెన్‌లోని తమ ఆధీనంలో ఉన్న భూభాగం నుంచి ఓ డ్రోన్, యాంటీషిప్ బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించారు. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. సరిగ్గా స్వాన్ అట్లాంటిక్‌పై దాడి జరిగే సమయంలోనే మరో బల్క్ కార్గో షిప్ ఎం/వి క్లారాకు అత్యంత సమీపంలో భారీ పేలుడు జరిగింది. ఈ రెండు దాడుల్లో ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు తమకు సమాచారం లేదని యుఎస్ సెంట్రల్ కమాండ్ చెప్పింది. మరోవైపు హౌతీ వర్గాలు మాత్రం ఈ నౌకలకు ఇజ్రాయెల్‌తో సంబంధాలు ఉండడంతోనే దాడి చేశామని వెల్లడించాయి. తాము చేసే కాల్స్‌కు నౌకలోని సిబ్బంది స్పందించకపోవడంతో బలప్రయోగానికి దిగినట్లు వెల్లడించాయి. కాగా స్వాన్ అట్లాంటిక్ నౌక నార్వేకు చెందినదిగా తెలుస్తోంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై చర్చించేందుకు అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్, టెల్ అవీవ్‌లో ఉన్న వేళ ఈ దాడి జరగడం విశేషం. దీనిపై ఆస్టిన్ స్పందిస్తూ, ఎర్ర సముద్రంలో నౌకలపై జరుగుతున్న దాడులపై చర్చించేందుకు పశ్చిమాసియాలోని రక్షణ మంత్రులతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. నౌకల రక్షణ కోసం తాము 'ఆపరేషన్ ప్రాస్పరిటీ గార్డియన్'ను ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ఈ బహుళపక్ష భద్రతా కార్యక్రమంలో వివిధ దేశాలతో సంయుక్త సముద్ర బలగాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి ఎర్ర సముద్రంలో కార్యకలాపాలు పర్యవేక్షించే 'టాస్క్ ఫోర్స్ 153' నాయకత్వం వహిస్తుందని చెప్పారు. ఎర్ర సముద్రంలో ప్రయాణిస్తున్న వివిధ దేశాల నౌకలపై జరుగుతున్న క్షిపణి, డ్రోన్ దాడులను ఎదుర్కొనేందుకు, అంతర్జాతీయ చట్టాల ప్రకారం ప్రాంతీయ శక్తులు సమష్టిగా పోరాడాలని పేర్కొన్నారు. యెమెన్ నుంచి హౌతీ తిరుగుబాటుదారులు నిర్లక్ష్యంగా చేస్తున్న దాడులు వాణిజ్యానికి, నౌకల్లోని అమాయక సిబ్బందికి, అంతర్జాతీయ చట్టాలకు ప్రమాదకరంగా మారాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా ప్రారంభించిన




కార్యక్రమంలో బ్రిటన్, బహ్రెయిన్, కెనడా, ఫ్రాన్స్, ఇటలీ, నెదర్లాండ్స్, నార్వే, సీషెల్స్, స్పెయిన్ భాగస్వాములు కానున్నాయి.

# ఆటో కార్మికులకు అండగా ఉంటాం

## ఆరు గ్యారంటీలు అమలుచేస్తాం
## 'ఇండియా'ను జీర్ణించుకోని ప్రధాని మోడీ సర్కార్
## గ్యాస్‌దాడి పార్లమెంటరీ వ్యవస్థకు మచ్చ
## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆయన అనుచర బృందం 'ఇండియా' అనే పదాన్ని కూడా జీర్ణించుకోవడంలేదని దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు ప్రజల కోసం ఒక్కటై నిరసిస్తున్నాయని తెలంగాణ రవాణశాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ పార్లమెంట్‌లోకి ప్రవేశించిన అగంతకులు సభ్యులపై టియర్‌గ్యాస్ వదిలిన ఘటన దేశ పాంర్లమెంటరీ వ్యవస్థకే మచ్చ అని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ భద్రతపై ప్రశ్నిస్తే 77 మందిని మోడి ప్రభుత్వం చట్టసభల నుంచి సస్పెండ్ చేయడం దారుణమని ఆవేదన చెందారు. విద్వేషాలు నింపుతూ నియంతవలే మోడీ ఈ దేశాన్ని పరిపాలిస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా విద్వేషాలకు వ్యతి రేకంగా ప్రజాస్వామ్యం రావాలని ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ పాదయాత్ర చేశారు. భారతదేశ వ్యవస్థని చిన్నాభిన్నం చేస్తున్నారని ఎవరైనా ప్రజల పక్షంగా గొంతు విప్పితే బిజెపి అనుబంధ సంస్థలు సిబిఐ, ఇడి, ఐటి దాడులు చేసి అణిచివేత ప్రయోగిస్తున్నాయని ఆరోపించారు.

బిజెపి కార్యకర్తలను రక్షించుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని మేం దేశభక్తులమని చెప్పుకొనే ఎంపిలు ఈ సంఘటనపై ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. తెలంగాణకు వ్యతిరేకంగా బిజెపి మాట్లాడినా బిఆర్‌ఎస్ ఎందుకు నోరు మెదపడంలేదని ప్రశ్నించారు. పార్లమెంటు మీద దాడి జరిగినా ప్రతిపక్షాల ఎంపిలను సస్పెండ్ చేసినా బిఆర్‌ఎస్ ఎంపిలు మాట్లాడరు అని అన్నారు. గతంలో పవర్ పాయింట్ ప్రజంటేషన్‌కు టిఆర్‌ఎస్ ప్రభుత్వం లేదా బిఆర్‌ఎస్ ప్రభుత్వం అనుమతి ఇచ్చిఇందా అని పొన్నం ప్రభాకర్ నిలదీశారు. రాష్ట్రఆర్థిక పరిస్థితి ఏవిధంగా వుందో శ్వేతపత్రం ద్వారా ప్రజలకు తెలుపుతాం అని ఆయన ప్రకటించారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడిన మాటలు కెటిఆర్ హరీశ్‌రావులు చెప్పించారా అని అనుమానం వ్యక్తం చేశారు. ప్రభుతం మారింది, దానికి అనుగుణంగా వ్యవహరించాలి అని ఆయన చెప్పారు. మీరు చేసింది బంగారమైతే ప్రజలు మార్పు కోరుకునేవారు కాదని భాష్యంచెప్పారు. ఆటో కార్మికులకు అండగా వుంటాం ఆరుగ్యారెంటీ స్కీంలు వంద రోజుల్లో అమలు చేస్తాం అని ఆయన ప్రకటించారు.


మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని రద్దు చేయాలి

## బస్‌భవన్ ముట్టడికి ఆటో కార్మికుల యత్నం
### సమస్య పరిష్కారంపై దృష్టి సారిస్తాం : మంత్రి పొన్నం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని వెంటనే రద్దు చేయాలన్న డిమాండ్‌తో మంగళవారం భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఆటో కార్మికులు బస్ భవన్ ముట్టడికి యత్నించారు. పలు డిమాండ్లు పరిష్కరించాలంటూ నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ క్రమంలో బస్ భవన్ వైపు ఆటో కార్మికులు దూసుకెళ్లే యత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తుండటంతో తమ కుటుంబాలు ఇబ్బందులలో పడుతున్నాయని ఆటో కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. బ్యాంకులు, ప్రైవేటు సంస్థల నుంచి రుణాలు తీసుకుని ఆటోలు, సెవన్ సీటర్లను కొనుగోలు చేశామనీ, ఇప్పుడు మహాలక్ష్మి పథకంతో ప్యాసింజర్లు లేక ఆర్థికంగా నష్టాల పాలయ్యామని పేర్కొన్నారు. తమ ఆటోలలో ఎక్కువగా మహిళలు, కళాశాల విద్యార్థినులే ప్రయాణిస్తుంటారనీ, ఇప్పుడు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో వారంతా బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారని వెల్లడించారు. తమ జీవనోపాధిని దెబ్బ తీస్తున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగా ఓలా, ఊబెర్, రాపిడోలతో కూడా ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వాటిని కూడా రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఆటో డ్రైవర్ల సమస్యపై దృష్టి సారిస్తాం : మంత్రి పొన్నం**

ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కారంపై దృష్టి సారిస్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లు ఇచ్చిన ఫిర్యాదుపై ఆయన స్పందించారు. ఈ మేరకు ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా మంత్రి పొన్నం హామీ ఇచ్చారు.

# కొవిడ్ కొత్త వేరియంట్‌పై ఆందోళన వద్దు.. అప్రమత్తంగా ఉండాలి

## మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** కొత్త కోవిడ్ వేరియంట్‌పై ఆందోళన అవసరం లేదని, అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. డిసెంబరు 13న పార్లమెంటులో నిందితుల కలర్ స్ప్రే అటాక్ చేశారని, రెండు దశాబ్దాల క్రితం అందే రోజున పాకిస్తాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అటాక్ చేశారన్నారు. ఈ రెండు ఘటనల్లో కుట్రకోణం దాగి ఉందన్నారు. ఇందులో పాత్రదారులు, కుట్రదారులు ఎవరో తెలుసుకోవాలని స్పీకర్ దర్యాప్తు సంస్థలను ఆదేశించిందన్నారు. నిందితులు తాము వాడిన ఫోన్‌లు పగులగొట్టి దర్యాప్తు సంస్థలకు ఆదారాలు దొరకకుండా చేశారన్నారు. ఇటీవల శాసనసభకు జరిగిన రాష్ట్రాల్లో పరాజయం పాలైన కాంగ్రెస్ ఈ ప్రయత్నం చేస్తుందన్నారు. పాత్రదారులు, కుట్రదారులు ఎవరనేది త్వరలోనే తెలుస్తుందన్నారు. దర్యాప్తు సంస్థలకు ప్రతిపక్షాలు సమయం ఇవ్వాలన్నారు. కరోనా వేరియంట్ నుంచి జాగ్రత్తగా ఉండాలని, ప్రజల భయాందోళన చెందవద్దన్నారు. జెఎన్ 1 వేరియంట్‌పై తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాన్నారు. కొత్త వేరియంట్‌పై ఆందోళన అవసరం లేదన్నారు. ప్రజల మధ్యకు వెళ్లినప్పుడు తప్పనిసరిగా మాస్కు ధరించాలన్నారు.



గతంలో వ్యాక్సిన్ తీసుకున్న వారికి కొత్త వేరియంట్‌ను తట్టుకునే శక్తి ఉందన్నారు. కేంద్రం విడుదల చేసిన గైడ్‌లైన్స్‌ను ప్రజలు తప్పక పాటించా లన్నారు. కోవిడ్ వ్యాప్తి చెందకుండా అందరూ సహకరించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# సిసిఎస్, సైబర్ నేరాలు, మహిళా భద్రతపై కొత్వాల్ సమీక్ష

## మెరుగైన ఫలితాలు సాధించాలని అధికారులకు ఆదేశం


సిసిఎస్, సైబర్ నేరాలు, మహిళా భద్రతపై కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** జంట నగరాలలో నేరాల నివారణ, సైబర్ నేరాల కట్టడికి తీసుకోవాల్సిన చర్యలు, మహిళల భద్రతకు తీసుకుంటున్న చర్యలపై సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నాడు ఆయా విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. బంజారాహిల్స్ లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంలో తన కార్యాలయంలో కమిషనర్ ఈ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు సిసిఎస్ జాయింట్ సిపి గజారావు భూపాల్, డిసిపి శిల్పవల్లి, మహిళా భద్రతా విభాగం డిసిపి కవిత ఇతర అధికారులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సాధారణ నేరాల నివారణకు తీసుకుం టున్న చర్యలను మరింత పగడ్బందీగా అమలు చేయాలని, నేరగాళ్ల పట్టివేత, శిక్షల అమలు విషయంలో తాత్సారం చేయరాదని ఆదేశించారు. కేసుల విచారణ లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎక్కడా ఆలస్యం జరగరాదని, శిక్షల శాత ం మరింత పెంచాలని ఆయన కోరారు. సైబర్ నేరాల నివారణకు మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని, ఈ విభాగం పోలీసులు వృత్తి పరంగా మరింత నైపుణ్యం పెంపొందించుకోవాలని కొత్వాల్ ఆదేశించారు. విధి నిర్వహణ లో నిర్లక్ష్యం వహించే వారు, అవినీతికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు.

# మేడిగడ్డ అక్రమాలపై సిబిఐతో విచారణ జరిపించాలి

## కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ లోపాలను దాచిన గత ప్రభుత్వం
## పార్లమెంట్ భద్రతపై చర్చకు భయపడుతున్న బిజెపి సర్కారు
### టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** మేడిగడ్డ బ్యారేజి కుంగుబాటుకు కారణమైన అక్రమాలపై సిబిఐతో విచారణ జరిపి అసలు నిందితులను చట్టపరంగా శిక్షించాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ డిమాండ్ చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ సిబిఐ విచాణకు ఆదేశించాలని ఢిల్లీ హైకోర్టులో నవంబర్ 25న మేం పిటిషన్ దాఖలు చేశామని తెలిపారు. మేడిగడ్డ నిర్మాణంలో జరిగిన లోపాలను బిఆర్‌ఎస్ ప్రభుత్వం గతంలో దాచిపెట్టిందని ఆరోపించారు. మేడిగడ్డ బ్యారేజి నిర్మాణంలో అనేక లోపాలు ఉన్నాయనని కేంద్ర డ్యామ్ సేఫ్టీ అథారిటి సంస్థ నివేదిక ఇచ్చింది కాని ఆనాటి ప్రభుత్వం అటువంటిది జరుగలేదనని బుకాయించిందని విమర్శించారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు దానికి అనుబంధంగా ఏర్పాటుచేసి అనేక నిర్మాణాల లోపాలను గత ప్రభుత్వం దాచిపెట్టింది. పార్లమెంట్ భద్రతపై చర్చకు బిజెపి మోడి పాలకులు భయపడుతున్నారని హేళన చేశారు. 78 మంది ఎంపిలను ఒకే రోజు సస్పెండ్ చేయడం పార్లమెంటు చరిత్రలో ఇదే మొదటిసారి అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. లోక్‌సభలో ఇద్దరు అగంతకులు ప్రవేశించి భయబ్రాంతులు చేయడం దానిపై స్పందిచేవారిని అడ్డుకోవడం ఇదేనా వికసిత భారత్ అంటే అని ఎకసెక్కాలు చేశారు. హోమ్‌మంత్రి ఎందుకు స్పందించడంలేదు పార్లమెంట్‌పై దాడి జరిగిన రోజునే ఇది జరగడం సిగ్గుచేటు అని అన్నారు.

# కండక్టర్ కుటుంబానికి బాసటగా టిఎస్ఆర్టీసి

## ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం : సజ్జనార్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఉద్యోగుల సంక్షేమానికి టీఎస్ఆర్టీసీ అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని ఆ సంస్థ ఎండి విసి సజ్జన్నార్ అన్నారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్థిక ప్రయోజనాలతో కూడిన సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్‌గా ఉద్యోగుల ఖాతాలను యాజమాన్యం మార్చడం జరిగిందని చెప్పారు. మంగళవారం రోడ్డు ప్రమాదంలో అకాల మరణం పొందిన కండక్టర్ అంజయ్య కుటుంబానికి సజ్జన్నార్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో రూ.40 లక్షల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సజ్జన్నార్ మాట్లాడుతూ ట్రిబుల్ రైడింగ్‌తో ర్యాష్ డ్రైవింగ్ కారణంగా నిబద్ధతతో విధులు నిర్వర్తించే అంజయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. ఇంటిపెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యులకు సంస్థ అండగా నిలిచిందనీ, వారు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ఉండేందుకు బాధిత కుటుంబానికి ఉచిత ప్రమాద బీమా ఎంతగానో ఉపకరిస్తుందని పేర్కొన్నారు.

# ఓటమి జీర్ణించుకోలేని బిఆర్‌ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదు

## సభ్యులను సస్పెండ్‌చేసి సమావేశాలు నడుపుతున్న కేంద్రం
## కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి మృత్యుంజయం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్ నేతలకు నిద్రపట్టడంలేదు ప్రభుత్వం వచ్చి 10 రోజులు కూడా కాలేదు అపుడే శాపనార్థాలు పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విద్వేషం కక్కుతున్నారని కాంగ్రెస్ సీనియర్ అధికార ప్రతినిధి మృత్యుంజయం విమర్శించారు. మంగళవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ఓటమిని జీర్ణించుకోలేక పిచ్చిగా మాట్లాడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేస్తే మాకు కూడా అవకాశం ఇవ్వాలని హరీశ్‌రావు వాదించడం విడ్డూరంగా వుందని అన్నారు.

పది సంవత్సరాలు మీరు దోచుకున్నది ప్రజలకు కనిపిస్తున్నది కాబట్టే ప్రజలు మిమ్మల్ని ఓడించారు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని ఆయన వివరించారు. నీటిపారుదల, ఆర్థిక, విద్యుత్ శాఖలలో తీవ్ర దోపిడి జరిగిందని మృత్యుంజయం తెలిపారు. ఎందరో ముఖ్యమంత్రులను దగ్గర నుంచి చూశా కానీ రేవంత్‌రెడ్డిలా వేగంగా చురుకుగా గతంలో ఎవరు పనిచేయలేదని మృత్యుంజయం కితాబు ఇచ్చారు. ఒక్కొక్క హామీ అమలు చేస్తుంటే బిఆర్‌ఎస్ బెంబేలెత్తుతున్నారు. ప్రపంచంలో గొప్ప ప్రాజెక్టు అని చెప్పుకుంటున్న కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ తో ఎన్ని వేల ఎకరాలకు నీరు ఇచ్చారని నిలదీశారు. కాళేశ్వం నుంచి కాంట్రాక్టర్లకు కాంట్రాక్టర్లనుంచి కెసిఆర్ కుటుంబానికి ముడుపులు ముట్టాయని అన్నారు. బిజెపి మదం ఎక్కి 94 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేసి సమావేశాలు నడుపుకుంటున్నదని విమర్శించారు.

# రికార్డుల మాయం.. తలసాని ఓఎస్డీపై విచారణ

**హైదరాబాద్, డిసెంబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని తెలిసి పశుసంవర్ధక కార్యాలయంలో రికార్టుల మాయమైన కేసుకు సంబంధించి మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓఎస్డీ గుండమరాజు కళ్యాణ్‌ను నాంపల్లి పోలీ సులు మరోమారు విచారించారు. నగరంలోని మాసాబ్‌టాంక్‌లోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో కీలకమైన డాక్యుమెంట్లు తస్కరించడంతోపాటు ఫర్నీచర్‌ను ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించి కళ్యాణ్‌తో పాటు మరో నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి వారం రోజుల క్రితమే కళ్యాణ్‌ను పోలీసులు విచారించారు. ఆదనపు సమాచారం కోసం సోమవారం కళ్యాణ్ న్యాయవాదుల సమక్షంలో సుదీర్ఘంగా విచారించారు. డిసిపీ శ్రీనివాస్, ఎసిపి సంజయ్ కుమార్, సిఐ బేగరి అభిలాష్ విచారించి మొత్తం రికార్టు చేశారు. కేసుకు సంబంధించి కళ్యాణ్ నుంచి కీలకసమాచారంరాబట్టినట్లు సమాచారం.

# నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

## రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జెఎసి డిమాండ్


అభివాదం చేస్తున్న జెఎసి నాయకులు


**హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచితంగా రవాణ సౌకర్యం కల్పించడం వల్ల రాష్ట్రంలోని లక్షలాది మంది ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయినందున తక్షణమే అదుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జెఎసి డిమాండ్ చేసింది. వారం రోజుల్లోగా ప్రభుత్వం అదుకోకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తామని జెఎసి హెచ్చరించింది. మంగళవారం ఎఐటియుసి భవన్‌లో జెఎసి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో జెఎసి నాయకులు బి.వెంకటేశం, వి.కిరణ్ తదితరులు మాట్లాడుతూ మహాలక్ష్మి పథకానికి తాము వ్యతిరేకం కాదని, అయితే ఆటో వృత్తిని నమ్ముకున్న తమకు న్యాయం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆటో డ్రైవర్లకు ఇఎస్ఐతో కూడా ఆటో మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఆటో మీటర్ ఛార్జీలను పెంచాలని, ఆటోలకు ప్రభుత్వమే బీమా సౌకర్యం కల్పించాలని, రాష్ట్రంలో నిరుద్యోగులకు, గ్రేటర్ హైదరాబాద్‌లో కొత్త ఆటోలకు పర్మిట్లు ఇవ్వాలని, ఆటో డ్రైవర్లకు ఏడాదికి 12 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెఎసి నాయకులు అశోక్‌మాదిగ, బిక్షపతియాదవ్, లతీఫ్, ఉమర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# లాసెట్ కౌన్సెలింగ్ తుది విడతలో 3,331 సీట్ల కేటాయింపు

## 23 వరకు కాలేజీల్లో చేరాలి
## అడ్మిషన్ల కన్వీనర్ రమేశ్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహిం చిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్ రెండో, ఫైనల్ ఫేజ్ సీట్ల కేటాయింపు పూర్తి చేశారు. తుది విడతలో లాసెట్‌లో 3331 సీట్ల కేటాయింపు చేసినట్టు లా సెట్ కౌన్సెలింగ్ అడ్మిషన్ల కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 సంవత్సరాల లా కోర్సుతోపాటు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో చేరడం కోసం లాసెట్-2023ని.. పీజీ లా కోర్సుల్లో చేరడానికి పీజీ లాసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. రెండో విడతలో కన్వీనర్ కోటాలో 34447 సీట్లు ఉండగా.. వాటిలో 3331 సీట్లను కేటాయించారు. సీటు పొందిన వారు నేటి(బుధవారం) నుంచి 23 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. మొత్తం 10,375 మంది వెబ్ ఆప్షన్లు ఇవ్వగా.. వారిలో 3331 మందికి సీట్ల కేటాయింపు చేశారు. డిసెంబర్ 4 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మూడు సంవత్సరాల లా కోర్సులో 4064 సీట్లు.. 5 సంవత్సరాల కోర్సులో 1903 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక పీజీ లాసెట్‌లో 927 సీట్లు అందబాటులో ఉండగా.. వాటిలో మూడు సంవత్సరాల కోర్సులో 3589 సీట్లను.. 5 సంవత్సరాల కోర్సులో 1579 సీట్లను.. ఎల్ఎల్ఎంలో 744 సీట్లను కేటాయించారు. మొత్తంగా 5912 సీట్లను మొదటి విడత సీట్ల కేటాయింపులో చేపట్టగా అందులో 3729 మంది కాలేజీల్లో చేరారు. రెండో విడతలో 3 సంవత్సరాల కోర్సులో 2097 సీట్లను, 5 సంవత్సరాల కోర్సులో 793 సీట్లు, ఎల్ఎల్ఎంలో 441 సీట్లను కలిపి మొత్తం 3331 సీట్లను కేటాయించారు.

# సిసిఎస్ జాయింట్ సిపిగా బాధ్యతలు స్వీకరించిన రంగనాథ్


సిసిఎస్ జాయింట్ సిపిగా బాధ్యతలు స్వీకరించిన రంగనాథ్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** నగర సిసిఎస్ జాయింట్ పోలీసు కమిషనర్‌గా నియమితులైన ఎ.వి రంగనాథ్ మంగళవారం బాధ్యతలు చేబట్టారు. బషీర్ బాగ్‌లోని సిసిఎస్ కార్యాలయంలో ఇప్పటి వరకు ఆ బాధ్యతలు నిర్వహించిన గజారావు భూపాల్ నుంచి ఆయన బాధ్యతలు చేబట్టారు. ఇంతకు ముందు రంగనాథ్ సిటీ ట్రాఫిక్ డిసిపిగానూ, జాయింట్ పోలీసు కమిషనర్‌గానూ పనిచేయడం తెలిసిందే. కొంతకాలం వరంగల్ కమిషనర్‌గా కూడా ఆయ న పనిచేశారు. ఈ సందర్భంగా సిసిఎస్ అధికారులు రంగనాథ్‌కు స్వాగతం పలికి అభినందించారు.

**ట్రాఫిక్ డిసిపిగా బాధ్యతలు చేబట్టిన సుబ్బరాయుడు**

ఇదిలావుండగా హైదరాబాద్ నగర ట్రాఫిక్ డిసిపి 1 గా సుబ్బరాయుడు మంగళవారం బాధ్యతలు చేబట్టారు. ఎన్నికల సమయంలో రామగుండం కమిషనర్‌గా వున్న ఆయనను ఎన్ని కల సంఘం బదలీ చేయడం తెలిసిందే. దీని తరువాత కొత్త సర్కారు ఆయనను సిటీ ట్రాఫిక్ డిసిపిగా ని యమించింది. పబ్లిక్ గార్డెన్స్ వద్ద గల సిటీ ట్రాఫిక్ కాంప్లెక్స్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు చేబట్టారు.


ట్రాఫిక్ 1 డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన సుబ్బరాయుడు

# చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తా

## పరిశ్రమ ప్రతినిధులతో మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్ డిసెంబరు 19, ప్రభాతవార్త:** సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మంగళవారం తెలుగు చలనచిత్ర వాణిజ్యమండలి (టిఎఫ్‌సిసి) అధ్యక్షుడు, నిర్మాత దిల్‌రాజు ఆధ్వర్యంలో లోటస్‌పాండ్‌లోని మంత్రి నివాసంలో కలిసి సత్కరించారు. దర్శకులు కె.రాఘవేంద్ర రావు, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ గొట్టిముక్కల పాండురంగారావు, ప్రముఖ నిర్మాతలు దగ్గుబాటి సురేశ్ బాబు, సుధాకర్‌రెడ్డి, సునీల్ నారంగ్, దామోదర్, ప్రసాద్, సి.కల్యాణ్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ఫిల్మ్‌ఛాంబర్ సభ్యుడు, ఫిల్మ్ ఫెడరేషన్ నాయకులు మంత్రిని కలిసి వారిలో ఉన్నారు. మంత్రి కోమటిరెడ్డి ఆరోగ్య పరిస్థితులను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రితో చర్చించిన సినీపెద్దలు, సిఎం రేవంత్‌రెడ్డికి సినీపరిశ్రమ తరపున ఘన సన్మానం చేయాలని నిర్ణయించుకున్నట్లు మంత్రికి వివరించారు. సినీ పరిశ్రమ సమస్యలపై సాను కూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిశ్రమ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు.


మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన దిల్ రాజు, రాఘవేంద్రరావు, సి.కల్యాణ్, గొట్టిముక్కల పాండురంగారావు తదితరులు

# సమ్మక్క, సారక్క 'వర్సిటీకి రాష్ట్రపతి ఆమోదం

## చట్టబద్ధత లభించిన గిరిజన విశ్వవిద్యాలయం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలోని ములుగులో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయతలపెట్టిన సమ్మక్క, సారక్క కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయానికి చట్ట బద్ధత లభించింది. ఈ మేరకు దీనికి సంబంధించి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆమోద ముద్ర వేశారు. ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపి నిర్వహించిన ప్రచార కార్యక్రమం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రధాని హామీ మేరకు ఇటీవల పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ మేరకు కేంద్ర విశ్వవిద్యాలయాల చట్టం-2009లో తెలంగాణలోని ములుగు జిల్లాలో ఏర్పాటు చేస్తున్న సమక్క, సారక్క కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం పేరును చేరుస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ సవరణ బిల్లు ఈ నెల 7వ తేదీన లోక్‌సభ, 13వ తేదీన రాజ్యసభ ఆమోదం తెలిపాయి.

ఈ బిల్లుకు రాష్ట్రపతి తాజాగా ఆమోద ముద్ర వేయడంతో అది చట్ట రూపం దాల్చింది. దీంతో న్యాయ శాఖ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఏడేళ్లలో రెండు దశల్లో ఈ విశ్వవిద్యాలయానికి 889.7 కోట్ల రూపాయలను కేంద్రం ఖర్చు చేయనుంది. ఈ ఖర్చు మొత్తాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ బడ్జెట్ కింద అందచేస్తుంది. కాగా ఈ విశ్వవిద్యాలయం కోసం ములుగు సమీపంలోని గట్టమ్మగుడి పరిసర ప్రాంతాల్లో 335 ఎకరాల స్థలాన్ని సేకరించారు. భూ సేకరణ నిమిత్తం గిరిజన సంక్షేమ శాఖ 10 కోట్ల రూపాయలను కేటాయించింది. దీంతో గిరిజన విశ్వవిద్యాలయాని ఏర్పాటు చేసేందుకు యుద్ధ ప్రాతిపదిక అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారుల బృందం ఇటీవల గిరిజన విశ్వవిద్యాలయ ఏర్పాటు కోసం ములుగు గట్టమ్మ వద్ద రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 350 ఎకరాల స్థలాన్ని సందర్శించారు.

అవసరమైన స్థలాలు, తాత్కాలిక తరగతుల నిర్వహణకు కావాల్సిన భవనాలను పరిశీలించింది. అనంతరం గిరిజన విశ్వవిద్యాలయానికి సంబంధించి తాత్కాలికంగా తరగతుల నిర్వహణ నిమిత్తం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) పరిధిలోని జాకారం వైటీసీని కూడా పరిశీలించారు. తదుపరి గిరిజన యూనివర్సిటీ నిర్మాణానికి అనువుగా ఉందని నిర్ధారించింది.



# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో ఎన్ఆర్ఐ ప్రతినిధుల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 19:** డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను ఎన్ఆర్ఐ ప్రతినిధులు మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలిశారు. ఈనెల 23న సాయంత్రం రవీంద్రభారతిలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సేవా డేస్' ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని కోరుతూ ఈ సంఘం అధ్యక్షుడు వంశీరెడ్డి,ప్రతినిధులు మలిపెద్ది నవీన్, కవితారెడ్డి, సురేష్‌రెడ్డి, గణేష్, జ్యోతిరెడ్డి,మనోజ్‌రెడ్డి, దుర్గాప్రసాద్,మనోహర్ తదితరులు ఆహ్వానించారు. డిసెంబర్ 10 నుంచి 23వ తేదీ వరకు రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాల గురించి వారు డిప్యూటీ సిఎంకు వివరించారు. అలాగే వరంగ్‌లో 38 కంపెనీల సహకారంతో జాబ్ మేళా నిర్వహించగా 16,000 మంది హాజరయ్యారని,అందులో 1500 మంది నిరుద్యోగులను ఉద్యోగాలకు ఎంపిక చేశామని తెలిపారు. 2024 మే 24 నుంచి 26 వరకు అమెరికాలోని వాషింగ్టన్‌లో నిర్వహించే తెలంగాణ అమెరికా తెలుగు సంఘం మహాసభలకు కూడా రావాలని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రంలో రెండు రోజులు చలితీవ్రత అధికం

### అప్రమత్తంగా ఉండాలన్న వాతావరణ శాఖ

### ఆదిలాబాద్‌లో 9.4 డిగ్రీల నమోదు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** రెండు రోజుల పాటు తెలంగాణలో చలి తీవ్రత అధికం అవుతుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ రెండు రోజులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో 11 డిగ్రీల నుండి 15 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. మరోపక్క రాష్ట్రంలో ఇప్పటికే గత వారం రోజుల నుండి రాష్ట్రంలో చలి తీవ్రత మరింత కావడంత ప్రజలు బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. దీంతో ప్రజలు స్వెట్టర్లు వంటి వాటిని ఆశ్రయిస్తున్నారు. గడచిన 24 గంటలో ఆదిలాబాద్ జిల్లాలో 9.4 డిగ్రీల ఉష్ణోత్రలు రికార్డయ్యాయి. దీంతో పాటు, రాష్ట్రంలోని నిర్మల్, ఆసిఫాబాద్, జగిత్యాల, వికారాబాద్, సంగారెడ్డి, నిజామాబాద్, సిద్దిపేట్, మెదక్, కామారెడ్డి, భూపాలపల్లి, రంగారెడ్డి, సిరిసిల్లా జిల్లాల్లో 10.4 డిగ్రీల నుండి 13.7 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. భవనగిరి, జనగాం, ములుగు, పెద్దపల్లి, మల్కాజిగిరి, కరీంనగర్, వరంగల్, మంచిర్యాల, హన్మకొండ జిల్లాల్లో 14 డిగ్రీల నుండి 14.9 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు తగ్గిపోయాయి.

# కాళేశ్వరం అవినీతిపై సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు

## సిఎం రేవంత్‌రెడ్డికి బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రశ్న



మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి విషయంలో సిఎం రేవంత్‌రెడ్డి సిబిఐ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదని బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రశ్నించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాళేశ్వరంపై వివరాలు ఇవ్వాలని కాగ్ పలు దఫాలుగా కోరినా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని తెలిపారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ చేయించాలని రేవంత్‌రెడ్డి గతంలో డిమాండ్ చేశారని గుర్తుచేశారు. కాళేశ్వరం పేరుతో కెసిఆర్ లక్ష కోట్లు దోచుకున్నాడన్నారు. ఆ డబ్బులను వసూలు చేసి పేద ప్రజల అకౌంట్స్ లో వేస్తానని గతంలో రాహుల్ అన్నారని గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు సిబిఐ విచారణకు ఎం దుకు ఆదేశిం చడం లేదన్నా రు. కాళేశ్వరం ప్రాజెక్టును మేడిగడ్డ వరకే పరి మితం చేయా లనన్న కు ట్ర జరుగు తుం దన్న అను మానం కాం గ్రెస్ పార్టీ మీద వ్యక్తం చేశారు. కాళేశ్వరం మొత్తం మీద విచారణ జరగాలన్నారు. స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఒక వ్యక్తి చేసి అతిపెద్ద అవినీతి ప్రాజెక్టు కాళేశ్వరం అన్నారు.

సాక్ష్యాధరాలు ఉన్నాయని గతంలో రేవంత్‌రెడ్డి హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారన్నారు. ఇప్పుడు సిఎం తన దగ్గర ఉన్న ఆధారాలను పంపాలని డిమాండ్ చేశారు. 2016లో రూ.63 వేల కోట్ల డిపిఆర్ అంచనాను రూ.1.49లక్షల కోట్లకు పెంచారన్నారు. ఒక ఏజెన్సీని కాపాడేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అనుమా నాలు జరుగుతు న్నాయ న్నారు. తెలంగాణ ప్రజలకు దక్కాల్సిన సొమ్మును అవినీతి పరుల నుంచి కక్కించాల న్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన ఏజెన్సీ మీద సిబిఐ విచారణకు ఆదేశించాలన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఉమారాణి, రాణా ప్రతాప్‌లు పాల్గొన్నారు.

# హామీలు ఇచ్చే ముందు ఆలోచించరా?

### కర్ణాటక సిఎం వైరల్ విడియోపై కెటిఆర్ ట్వీట్

### కెటిఆర్ కామెంట్స్‌పై సిద్దరామయ్య కౌంటర్ అటాక్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 19:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యల మధ్య మంగళవారం ట్విట్టర్ వార్ సాగింది.' ఎన్నికల్లో ఓట్ల కోసం ఎన్నో హామీలు ఇస్తాం... అంత మాత్రాన ఫ్రీగా ఇవ్వాలా? మాకు ఇవ్వాలనే ఉంది. అయితే డబ్బులు లేవు' అని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య అసెంబ్లీలో మాట్లాడారంటూ ఓ వీడియో వైరల్ అవుతోంది. దీనిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కెటిఆర్ స్పందించారు. ఈ వీడియోను రీపోస్ట్ చేస్తూ... కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఈ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడానికి డబ్బులు లేవని సిద్దరామయ్య అంటున్నారు. అలా హామీల ప్రకటన ఇచ్చే ముందు ఆలోచన చేయరా? తెలంగాణ భవిష్యత్తు కూడా ఇలాగే ఉంటుందా? అని కెటిఆర్ ప్రశ్నించారు. కాగా సోషల్ మీడియాలో తనపై జరుగుతున్న ప్రచారాన్ని కర్ణాటక సిఎం సిద్దరామయ్య ఖండించారు.' బిజెపి నేతలు అశ్వత్ నారాయణ, సిటి రవి దుష్ప్రచారం చేస్తున్నారు. ' నా వ్యాఖ్యలు వక్రీకరించి ఎడిట్ చేసిన వీడియో ప్రసారం చేస్తున్నారు. ఎన్నికల హామీల అమలులో అసమర్థతను అంగీకరించినట్లు దుష్ప్రచారం చేస్తున్నారు. 2018లో హామీలు నెరవేర్చడంలో బిజెపి విఫలమైంది' అని సిద్దరామయ్య వ్యాఖ్యానించారు. కెటిఆర్ షేర్ చేసిన వీడియోను ఆయన కొట్టిపారేశారు. కెటిఆర్ తెలంగాణ ఎన్నికల్లో ఈ పార్టీ ఎందుకు ఓడిపోయిందో తెలుసా? ఎందుకంటే ఏది ఫేక్ వీడియోనో... ఏది ఒరిజనల్ వీడియోనో కూడా మీరు తెల్చుకోలేకపోతున్నారు. ఫేక్ వీడియోలను బిజెపి సృష్టిస్తుంటే... వాటిని మీరు ప్రచారంలోకి తెస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ బిజెపికి నిజమైన బీ టీంగా వ్యవహరిస్తోందని మరోసారి రుజువు చేశారు' అంటూ సిద్దరామయ్య... కెటిఆర్‌కు రీ కౌంటర్ ఇచ్చారు.

# కొత్వాల్ శ్రీనివాస్‌రెడ్డికి పోలీసు అధికారుల సంఘం నేతల అభినందనలు



నూతన పోలీసు కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి అభినందిస్తున్న సిటీ పోలీస్ అధికారుల సం ఘం నేతలు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** నగర నూతన పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డిని నగర పోలీసు అధికారుల సంఘం నేతలు మంగళవారం నాడు కలిసి అభినందించారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సంఘం అధ్యక్షుడు శంకర్ రెడ్డి సహా నాయకులు శ్రీశైలం, విక్టర్ తదితరులున్నారు.

# 20 యేళ్ల తర్వాత ఢిల్లీలో కెసిఆర్ అధికారిక నివాసం నేమ్‌ప్లేట్ మార్పు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 19:** ఢిల్లీ తుగ్లక్ రోడ్డు నివాసం వద్ద మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేరుతో ఉన్న నేమ్ ప్లేట్‌ను అధికారులు మార్చారు. గత 20 ఏళ్లుగా తుగ్లక్ రోడ్డులోని 23వ నెంబర్ బంగ్లా కెసిఆర్ ఆధికారిక నివాసంగా ఉండేది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత కెసిఆర్ ఆ బంగ్లాను ఖాళీ చేశారు. ఆయన వ్యక్తిగత వస్తువులను సిబ్బంది వేరే చోటకి తరలించారు. 2004 నుంచి 2014 వరకు ఎంపీగా,మంత్రిగా తుగ్లక్ రోడ్డు నివాసం నుంచే కెసిఆర్ కార్యకలాపాలు నిర్వహించారు. ఆ తర్వాత 2014 నుంచి 2023 డిసెంబర్ తొలివారం వరకు అదే బంగ్లా ముఖ్యమంత్రి హోదాలో కెసిఆర్ అధికారిక నివాసం ఉంది. ఎన్నికల ఫలితాల అనంతరం కెసిఆర్ సిబ్బంది... బంగ్లాను ఖాళీ చేసి తెలంగాణ భవన్ అధికారులకు అప్పగించారు. తుగ్లక్ రోడ్డులోని బంగ్లా దాదాపు 20 ఏళ్ల పాటు కెసిఆర్ అధికారిక నివాసంగా ఉంది. సిఎంగా ప్రమాణ స్వీకారం తర్వాత మంగళవారం తొలిసారిగా ఈ బంగ్లాను రేవంత్‌రెడ్డి సందర్శించారు. ఎంఎస్ ఫ్లాట్స్ యమున అపార్ట్‌మెంట్‌లో 902 ఫ్లాట్ ప్రస్తుతం రేవంత్ నివాసంగా ఉంది. త్వరలో ఆయన ఆ ఫ్లాట్‌ను ఖాళీ చేయనున్నట్లు సమాచారం. తుగ్లక్‌రోడ్డు బంగ్లాలో మార్పుల చేర్పుల తర్వాత పూజ చేసి అధికారికంగా బంగ్లాను వినియోగించుకోవాలనే యోచనలో రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది.

# హామీలు ఎగ్గొట్టేందుకే శ్వేతపత్రాల డ్రామాలు

### అమలు చేయకపోతే కాంగ్రెస్‌కు కౌంట్‌డౌన్ గ్యారంటీ

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 19:** కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి ఆర్ నిప్పులు చెరిగారు. గ్యారంటీలను గాలికొదిలేసి... శ్వేతపత్రాలతో గారడీ చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలు ఎగగొట్టేందుకే శ్వేత పత్రాల డ్రామాలకు తెరలేపిందన్నారు.

శ్వేతపత్రాల తమాషాలు,పవర్ పాయింట్ షోలు దేనికోసమని అని ప్రశ్నించారు. ప్రచారంలో హామీలను ఊదరగొట్టి... అధికారంలోకి రాగానే మభ్య పెడతారా? కుంటి సాకులతో పథకాలకు పాత రేస్తారా?అని ట్విట్టర్(ఎక్స్) వేదికగా ప్రశ్నించారు. ఏరు దాటినంక తెప్ప తగలెయ్యడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారా అని మండిపడ్డారు.

గద్దెనెక్కి నంక వాగ్దానాలను గంగలో కలపడానికి రంగం సిద్ధం చేసుకుం టున్నరా? అని ప్రశ్నించారు. శ్వేత పత్రాల తమాషాలు... పవర్ పాయింట్ షోలు దేని కోస మని నిలదీశారు. అప్పుడు అరచేతిలో వైకుంతం చూపించి అధికార పీఠం దక్కగానే... మొండి చేయి చూపించడానికి తొండి వేషాలు వేస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాష్ట్రంలో నేర గణాంకాలను విడుదల చేసిన సిఐడి

### పెరిగిన మూడు రకాల నేరాలు

### దేశంలో మూడో సురక్షిత నగరంగా హైదరాబాద్



డిజిపి కార్యాలయంలో మంగళవారం నేర గణాంకాల నివేదికను విడుదల చేసిన దృశ్యం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** తెలంగాణలో నేర గణాంకాలకు సంబంధించిన నివేదికను సిఐడి మంగళవారం విడుదల చేసింది. ఈ నివేదికను డిజిపి రవి గుప్తా తన కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సిఐడి చీఫ్ మహేష్ భగవత్ సహా పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి రవి గుప్తా మాట్లాడుతూ సిఐడి విడుదల చేసిన నేర గణాంకాల నివేదికలో తెలంగాణలో సైబర్ నేరాలు, ఆర్థిక నేరాల పెరుగుదల ఎక్కువగా వుందని తె లిపారు. ఈ విషయంలో మరిన్ని చర్యలు తీసుకోవాల్సి న అవసరం వుందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో ప్రజలు కూడా జాగ్రత్తగా వుండాలని ఆయన కోరారు. చీటింగ్‌తో పాటు ఇంకొన్ని రకాల మోసాలకు సంబంధించిన కేసులు కూడా పెరిగినట్లు నివేదిక వెల్లడిస్తోందని డిజిపి తెలిపారు. వీటిని కూడా కట్టడి చేయాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో పది లక్షలకు పైగా సిసి కెమెరాలు వున్నాయని, సిసి కెమెరాల ఆధారంగా 18 వేల పైచిలుకు కేసులను సిఐడి పరిష్కరించి దీనికి సంబంధించి న నేరగాళ్లను అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇక భద్రతా పరంగా హైదరాబాద్ నగరానికి దేశంలో మూడవ స్థానం లభించడం శుభపరిణామని డిజిపి రవి గుప్తా తెలిపారు.

# గురుకుల ఉపాధ్యాయులను సమస్యలను పరిష్కరించాలి

### మైనారిటీ గురుకుల కార్యదర్శికి పిఆర్‌జిటిఎ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ప్రొగ్రెసీవ్ రికగ్నైజ్ గురుకుల టీచర్స్ అసోసియేషన్(పిఆర్‌టిజిఎ) డిమాండ్ చేసింది. ఈ మేరకు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దిలీప్ కుమార్ రెడ్డి నేతృత్వంలో సంఘం నేతలు మంగళవారం మైనారిటీ గురుకుల సొసైటీ కార్యదర్శి షఫీఉల్లాను కలిసి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా చూడాలని కోరారు. కొత్తగా ఏర్పడిన అసోసియేషన్‌కు మైనారిటీ గురుకుల కారయదర్శి అభినందనలు తెలుపుతూ ఉపాధ్యాయుల సమస్యల సంక్షేమం కొరకు పాటుపడాలని సూచించారు.

రాష్ట్రంలో ఉన్న అన్ని గురుకులాల ఉపాధ్యాయుల సమస్యలపై త్వరలోనే అన్ని గురుకుల కార్యదర్శులకు కూడా వినతిపత్రం ఇవ్వనున్నట్లు దిలీప్‌రెడ్డి తెలిపారు. మైనారిటీ గురుకుల కార్యదర్శిని కలిసిన వారిలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు అశోక్, శ్రీనివాసాచారి, నిర్మలానదం, రామకృష్ణారెడ్డి, మైనారిటీ గురుకుల అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ పానుగంటి విజయ్‌కుమార్, కో కన్వీనర్ లక్ష్మారెడ్డి, రంగారెడ్డి తదిరులు ఉన్నారు.

# చెలరేగిన దక్షిణాఫ్రికా

### భారత్‌పై ఘన విజయం.. 8 వికెట్ల తేడాతే 215 పరుగులు చేసిన దక్షిణాఫ్రికా

### 211 పరుగులకు భారత్ ఆలౌట్.. టీమిండియా బ్యాటింగ్‌లో వైఫల్యం

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** భారత్‌పై దక్షిణాఫ్రికాగా ఘన విజయం సాధించింది. కేవలం రెండు వికెట్ నష్టానికి భారత్ నిర్దేశించిన లక్ష్యాన్ని అవలీలగా అధికమించింది. 8 వికెట్ల తేడాతే 215 పరుగులు చేసి దక్షిణాఫ్రికా భారత్‌ను ఓడించింది. ఇందులో టోనీ డి జిర్జి తొలి నుండి చివరి వరకూ 119 పరుగులు చేయడం విశేషం. దక్షిణాఫ్రికా జట్టు విజృంభించడంతో దాని ధాటికి భారత్ జట్టు బిత్తరపోయింది. ప్రధానంగా జోనీ డి జిర్జి చెలరేగిపోయాడు. తొలుత బ్యాటింగ్ ప్రారంభించినప్పటి నుండి ఎక్కడా ఔట్ కాకుండా సెంచరీని దాటేశాడు. మరో రిజ్జా హెంద్రిక్స్ 81 బంతుల్లో 52 పరుగులు చేసి టోనీకి సహకరించాడు. రిజ్జా అవుట్ కావడంతో టోనీకి దూస్సాన్ జత కలిశాడు. అయితే దుస్సాన్ 51 బంతుల్లో 36 పరుగులకే అవుట్ అయ్యాడు. అప్పటికే 207 పరుగులు చేశారు. ఆడం మార్కరమ్ టోనీకి జత కలిసి దక్షిణాఫ్రికాను విజయ తీరాల వైపునకు తీసుకెళ్లాడు. ఈ నేపథ్యంలో బ్యాటింగ్ ప్రారంభించిన తొలి నుండ టోనీ 122 బంతుల్లో 119 పరుగులతో 9 ఫోర్లు, 6 సిక్సర్లతో చివరి వరకూ రెచ్చిపోయి భారత్‌ను ముప్పుతిప్పలు పెట్టాడు. దీంతో కేవలం రెండు వికెట్ల నష్టానికి 207 పరుగులుభారత్-దక్షిణాఫ్రికా మధ్య గబెరా వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా యువ బ్యాటర్లు తడబడ్డారు. బ్యాటింగ్‌లో విఫలం కావడంతో 211 పరుగులకే భారత్ ఆలౌట్ కావాల్సి వచ్చింది. సుదర్శన్, కెఎల్ రాహుల్ మినహా మిగిలినారంతా విఫలమయ్యారు. సఫారీ పేసర్లలో నంద్రె బర్గర్ మూడు వికెట్లు పడగొట్టాడు. గబెరాలోని సెంయింట్ జార్జ్ పార్క్ వేదికగా మంగళవారం జరిగిన రెండో వన్డేలో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న దక్షిణాఫ్రికా భారత్‌కు వరుసగా షాక్‌లు ఇచ్చింది. తొలి బంతిఏ బౌండరీ బాదిన రుతురాజ్ గైక్వాడ్ రెండో బంతికి వికెట్ల ముందు దొరికిపోయాడు. వన్ డౌన్‌లో వచ్చిన తిలక్ వర్మ 10 పరుగులకే విఫలమయ్యాడు.

ఈ రెండు వికెట్లూ బర్గర్‌కే దక్కాయి. 46 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన భారత్‌ను సాయి, రాహుల్ ఆదుకున్నారు. నెమ్మదిగా బ్యాటింగ్ చేసి స్కోరు బోర్డును ముందుకు నడిపించారు. ఈ జోడీ మూడో వికెట్‌కు 68 పరుగులు జోడించారు. అరంగేట్రం చేసిన తొలి వన్డేలోనే అర్థ సెంచరీ చేసిన సాయి సుదర్శన్ ఈ మ్యాచ్‌లో కూడా మరో ఫిఫ్టీ పూర్తి చేసుకున్న తర్వాత లిజాడ్ విలియమ్స్ వేసిన 27వ ఓవర్లో వికెట్ కీపర్ క్లాసెన్‌కు క్యాచ్ ఇచ్చాడు. రాకరాక వచ్చిన ఈ అవకాశాన్ని నంజూ శాంసన్ 12 పరుగులతో వినియోగించుకోలేకపోయాడు. ఓపెనర్ సాయి సుదర్శన్ 83 బంతుల్లో 62 పరుగులు, 7 ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టాడు. కెప్టెన్ కె ఎల్ రాహుల్ 64 బంతుల్లో 56 పరుగులతో 7 ఫోర్లు చేశాడు. వీరిద్దరు మినహా మిగిలినవారంతా పెవిలియన్‌కు క్యూ కట్టడంలో మాత్రం పోటీ పడ్డారు. తొలి వన్డే ఆడుతున్న రింకూ సింగ్ 17 పరుగులు, అక్షర్‌పటేల్ 7 పరుగులతో చతికిలపడగా, కులదీప్ యాదవ్ అలా వచ్చి ఒక పరుగు చేసి ఇలా వెళ్లాడు. చివర్లో అర్ష్‌దీప్ సింగ్ 17 బంతుల్లో 18 పరుగులతో ఒక ఫోర్, ఒక సిక్స్ చేసి భారత్ స్కోరును రెండు వందల మార్కును దాటించాడు. ఫలితంగా భారత్ 46.2 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌట్ అయింది. సఫారీ పేసర్లలో నంద్రె బర్గర్ మూడు వికెట్లు (3/30) రాణించాడు.

# ప్రజావాణి దరఖాస్తుల కోసం ఆన్‌లైన్ పోర్టల్

### రిఫరెన్స్ నంబర్‌తో అప్లికేషన్ స్టేటస్

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వాణికి భారీగా స్పందన వస్తోంది. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం, మంత్రుల దృష్టికి తీసుకెళ్లేందుకు బారులు తీరుతున్నారు. దరఖాస్తుల రూపంలో తమ సమస్యలను వివరిస్తున్నారు. అయితే, ప్రజా వాణి కార్యక్రమంలో సమర్పించిన దరఖాస్తు స్టేటస్ ఏమిటో తెలియక చాలా మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల నుంచి భారీగా దరఖాస్తులు వస్తున్న నేపథ్యంలో ఫిర్యాదుల పరిష్కారం ఏ దశలో ఉందో తెలుసుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఆన్‌లైన్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఫిర్యాదు సందర్భంగా ఇచ్చిన రిఫరెన్స్ నెంబర్ ఆధారంగా అప్లికేషన్ స్టేటస్‌ను తెలుసుకునే వెసులుబాటు కల్పించింది.

# కాల్వపల్లికి కదిలిన యంత్రాంగం.. మెడికల్ క్యాంప్ ఏర్పాటు

### పొటాషియం, కాల్షియం పడిపోతున్నట్లు గుర్తింపు

### వ్యాధి అదుపులోనే ఉంది.. ఆందోళన అవసరంలేదు

### వైరల్ ఫీవర్‌గా అనుమానం: వైద్యులు వెల్లడి



కాల్వపల్లిలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో అనారోగ్య బాధితులు

**గరిడేపల్లి, డిసెంబరు 19, ప్రభాతవార్త :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కాల్వపల్లి గ్రామానికి యం త్రాంగం కది లింది.. మంగళవారం వార్తలో కాల్వ పల్లిలో వింత వ్యాధి అనే శీర్షికన వచ్చిన కథనానికి సంబంధిత అధికార యంత్రాంగం స్పందించింది. మంగళవారం వైద్యబృందం తో పాటు ఇతర శాఖల అధికారులు గ్రామంలో పర్యటించారు. ఇంటిఇంటికి తిరిగి వివరాలు సేకరిం చారు. జ్వరంతో, నొప్పులతో ఇబ్బంది పడుతున్న సుమారు 27మంది బాధితుల నుంచి రక్త నమూనాలను సేకరించారు. బాధితుల ఇతర ఆసుపత్రులలో చూపించుకున్న మెడికల్ రిపోర్ట్స్‌ను పరిశీలించారు. గ్రామంలో ఉన్న వారితో పాటు ఇతర ప్రాంతాలకు చికిత్స కోసం వెళ్లిన వారి వివరాలు కూడా సేకరించారు. గ్రామంలో ఉన్న వా టర్ టా ంక్ నుంచి సరఫరా జరిగే నీటితో పాటు గ్రామానికి ఫ్యూర్‌ఫైడ్ వాటర్ సరఫరా చేస్తున్న వారి వివరాలు సేకరించి అక్కడి నుంచి కూడా నీటిని సేకరించి పరీక్షకు పంపాలని పంచాయతీ కార్యదర్శిని వైద్యాధికారులు ఆదేశించారు. ఇప్పటివరకు బాధితుల నుంచి సేకరించిన రక్త నమూనాల పరీక్షల అనంతరం వైరల్ ఫీవర్‌గా వైద్యాధికారులు అనుమానిస్తు న్నారు. ఖమ్మం, కోదాడ, హుజుర్‌నగర్ తదితర ప్రాంతాల్లో బాధితులు చేయించుకున్న రక్త పరీక్షల రిపోర్ట్సును, వైద్య బృందం సేకరించిన రక్త నమూనాల పరీక్షలలో అధికంగా పొటాషియం, కాల్షియం తగ్గినట్లుగా గుర్తించినట్లు వైద్యాధికా రులు తెలిపారు. మొదట జ్వరం వచ్చి రెండు రోజులలో తగ్గిన తర్వాత కీళ్ల నొప్పులు, వాపులు, ముఖం,మెడ భాగంలో దురద వస్తుందని బాధితులు తెలిపారు. కాని రక్త పరీక్షల్లో ఎవరికి కూడా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటివి ఉన్నట్లు గుర్తించలేదని వైద్యబృందం పేర్కొన్నారు. గ్రామంలో జ్వరం వచ్చిన వారు వెంటనే వైద్య బృందానికి విషయాన్ని తెలియపర్చాలని, మాస్కులు ధరించాలని, ఇతర అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో పరిస్థితిన బట్టి ప్రస్తుతం మెడికల్ క్యాంప్ కొన సాగించ నున్నట్లు తెలి పారు. బాధితులకు అవస రమైన మందులు అందిం చారు. కార్య క్రమంలో సబ్‌యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస రాజు, మండల వైద్యాధికారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండర్ నోటీసు
ఎస్.ఐ.టి.నం.: షార్ట్ ఎస్.ఐ.టి.నం.23/ఈ.ఈ/డి.బి/హెచ్.డి/2023-2024 తేది: 16.12.2023. 6 పనులు : రోడ్డు మరమ్మతుల పనులు. అంచనా మొతం : రూ.13.30 లక్షలు. వేలం వేయుటకు ప్రారంభ తేది మరియు చివరి తేది: 20.12.2023 నుండి 27.12.2023, మ.3.30గం.వరకు. టెక్నికల్ బిడ్ ప్రారంభ తేది : 27.12.2023 మ.3.30గం. ప్రైస్ బిడ్ ప్రారంభ తేది: 27.12.2023 సా.4.00గం. ఇతర వివరములకు www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించగలరు.
సం/-. కార్యనిర్వాహక అభియంత (ర.మ.భ) పరిధి, నిజామాబాదు.
DIPR.No. 2300-DP/CL/Advt/1/2023-24
తేది: 19.12.2023

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
టెండర్ ప్రకటన
CTN. నం.సంక్షిప్త CTN.No.24/EE/DB/HD/2023-2024 తేది: 16.12.2023
పనుల సంఖ్య: OR వర్క్స్ కొరకు 2నం॥లు. అంచనాల యొక్క మొత్తం : రూ.1.60 లక్షలు. టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ మరియు బిడ్ డాక్యుమెంట్ దాఖలు తేదీ: 20.12.2023 నుండి 27.12.2023 మ.3.00గం. టెక్నికల్ బిడ్ తెరచు తేదీ: 27.12.2023 మ.3.30గం. ప్రైస్ బిడ్ తెరచు తేదీ: 27.12.2023 సా.4.00గం.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) డివిజన్, నిజామాబాద్.
DIPR.No. 2299-DP/CL/Advt/1/2023-24
తేది: 19.12.2023



## క్లాష్‌పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్

సంక్రాంతి రేసులో వచ్చేఏడాది పలు భారీచిత్రాలు ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. వాటిలో సూపర్‌స్టార్‌మహేష్‌బాబు గుంటూరు కారం.కూడ ఉంది. అంతేకాదు యంగ్‌హీరో తేజ సజ్జ మూవీ హను-మాన్‌కూడ ఉంది.. ఈ రెండుచిత్రాల మధ్య కొంత క్లాష్ ఉంది.. దీనిపై హను-మాన్ మూవీ దర్శకుడు ప్రశాంత్‌వర్మ ఆసక్తికర కామెంట్స్ చేశారు.. తాను కూడ మహేష్ అభిమానినే అని ఆరోజు నేను గుంటూరు కారం సినిమా చూస్తాను..అని తెలిపారు.. తాము ఆ డేట్ ఖాళీగా ఉందని ఆ టైంకి వస్తే సినిమా రీచ్ ఎక్కువ ఉంటుంది అని నాకు తెలిసి ఆ డేట్‌ను మేమే ముందు అనౌన్స్‌చేశామని అక్కడి నుంచి అన్ని చోట్ల అగ్రిమెంట్స్ కూడ పూర్తిచేసుకోవటంతో ఇక మాకు వేరే డేట్‌కి వెళ్లటానికి లేదని అందుకే అదే డేట్‌కి వస్తున్నామని తెలిపారు.

## 'దేవర' క్లైమాక్స్ సీక్వెన్స్‌పై కసరత్తు



యంగ్‌టైగర్ ఎన్టీఆర్ హీరోగా స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'దేవర'.. పాన్‌ఇండియా స్థాయిలో రాబోతోంది.. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. జనవరి మొదటివారంలో జరిగే షెడ్యూల్‌లో సైఫ్ ఆలీఖాన్, ఎన్టీఆర్‌లపై రెండు భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను ప్లాన్‌చేస్తున్నారు. క్లైమాక్స్‌లో వచ్చే ఈ యాక్షన్ సీక్వెన్స్‌లను అద్భుతంగా తెరకెక్కించాలని ఇప్పటికే అన్నిరకాల కసరత్తులు చేవారు. ప్రముఖ స్టంట్ మాస్టర్ పీటర్ హెయిన్ నేతృత్వంలో ఈ ఫైట్స్ చిత్రీకరించనున్నారు. జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ తనపాత్రకు తగ్గట్టు మేకోవర్ అయ్యారు.

## 'డంకీ' డైరీల ఆవిష్కరణ

కింగ్‌ఖాన్ షారూక్‌ఖాన్, రాజ్‌కుమార్ హిరానీ కాంబినేషన్‌లో రూపొందిన భారీ చిత్రం డంకీ.. డిసెంబర్ 21న ఈచిత్రం వరల్డ్‌వైడ్‌గా విడుదల కానుంది.. సమయం దగ్గరపడేకొద్దీ ఈసినిమా రిలీజ్ ఎపుడెప్పుడు అవుతుందా? అని ఆసక్తిగా ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. అందరిలోనూ క్యూరియాసిటీ పెరిగిపోయింది.. షారూక్ సహా ఎంటైర్ టీం డంకీ ప్రమోషనల్ యాక్టివిటీస్‌లో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం షారూక్ గ్లోబల్ విలేజ్‌గా ప్రసిద్ధికెక్కిన దుబాయ్‌లో ఏర్పాటుచేసిన గ్రాండ్



ఈవెంట్‌లో ఈచిత్రాన్ని ప్రమోట్‌చేశారు. అందులో భాగంగా దుబాయ్‌లోని వోక్స్ సినిమాను సందర్శించారాయన.. ఈ కార్యక్రమంలో లక్షలాది అభిమానులు పాల్గొన్నారు.. అభిమానులకు మరో సర్‌ప్రైజ్ ఇస్తూ డంకీ డైరీస్‌ను ఆవిష్కరించారు. ఇందులో డంకీ సినిమాను రూపొందించే క్రమంలో మర్చిపోలేని జ్ఞాపకాలు, ఎదుర్కొన్న ఆటుపోట్లు, సరదాలు, సంతోషాలను పొందుపరిచారు. కార్య క్రమంలో రాజ్‌కుమార్, షారూక్, తాప్సీ పాల్గొన్నారు. అందరి హృదయాలను తప్పకుండా గెలుస్తుందనే నమ్మకాన్ని పెంచిన డంకీ సినిమాకు సంబంధించిన ప్రశ్నలకు వారు ఆసక్తికరమైన సమాధానాలిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రం క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 21న భారీస్థాయిలో విడుదల కానుంది.

## 'మహతి' గ్రాండ్‌గా ప్రారంభం

యంగ్ టాలెంటెడ్ హీరో సందీప్ మాధవ్ హీరోగా శివప్రసాద్ స్వీయ దర్శక నిర్మాణంలో శ్రీ పద్మిని సినిమాస్ ప్రొడక్షన్ నెంబర్3గా రూపొందుతున్న చిత్రం మహతి.. సుహాసిని మణిరత్నం , దీప్సిక కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మంగళవారం చిత్రం పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది. తొలి సన్నివేశానికిన చంద్రమౌళి క్లాప్ ఇచ్చారు. పద్మ కెమెరా స్విచ్ఛాన్



చేశారు. సుహాసిని మణిరత్నం మేకర్స్‌కు స్క్రిప్టును అందించారు.. తొలి షాట్‌కు రాజారవీంద్ర గౌరవ దర్శకత్వం వహించారు.సుహాసిని మణిరత్నం మాట్లాడుతూ, మహతి సినిమా సందర్భంగా అందరినీ కలుసుకోవటం ఆనందంగా ఉందన్నారు. నా తొలిసినిమా విడుదలై సరిగ్గా నేటి 43 సంవత్సరాలు అవుతోందన్నారు. పరిశ్రమలో 44వ ఏడాదిగా మహతి సినిమాతో ప్రారంభిస్తున్నానని తెలిపారు. ఇపుడు తొలిసినిమా చేస్తున్న అనుభూతితోనే ఈచిత్రాన్ని చేస్తున్నానని తెలిపారు.

## 'రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి'

తన్విక్ అండ్ మొక్షిక క్రియేషన్స్ పతాకంపై నూతన తారలు రవితేజ నున్న, నేహా జురెల్ హీరోయిన్‌గా రూపొందుతున్న చిత్రం రాజుగారి అమ్మాయి..నాయుడు గారి అబ్బాయి..



సత్యరాజ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రానికి రామిసెట్టి సుబ్బారావు, ముత్యాల రామదాసు నిర్మాతలు.. యువ ప్రతిభావంతులు కలిసి రూపొందిస్తున్నారు. చిత్రం నుంచి విడుదలైన ఐలవ్‌యు గీతం ఆకట్టుకుంది.. తాజాగా శృంగార గీతం ధిర ధిరన లిరికల్ వీడియోను విడుదల చేశారు.. ప్రముఖ సంగీత దర్శకుడు కోటి తనయుడు రోషన్ సాలూరి సంగీతం అందిస్తున్నారు.. సాహితి చాగంటి ఆలపించారు.. రెహమాన్ సాహిత్యం అందించారు.. యువతను ఆకట్టుకునేలా ఉంది. ఈతరం ప్రేక్షకులకు కొత్త అనుభూతి కల్గిస్తుందని యూనిట్ పేర్కొంది.. టీజర్ ఇప్పటికే ఆకట్టుకుంది.. త్వర లో ట్రైలర్‌ను విడుదల చేయ నున్నట్టు మేకర్స్ తెలిపారు.. కొద్ది రోజుల్లో థియేటర్లలో కుటుంబ ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమ వుతోంది.



లేటెస్ట్ ఫొటో షూట్: శ్రీలీల

## దుబాయ్‌లో 'గామా' అవార్డుల వేడుకకు భారీ సన్నాహాలు

దుబాయ్‌లో ఏటా అంగరంగవైభవంగా జరిగే 'గామా' అవార్డుల వేడుక గల్ఫ్ తెలుగు సినీ అవార్డుల చరిత్రలో ఒక ట్రెండ్ సృష్టించింది.. అదే స్ఫూర్తితో 2024మార్చి 3న మరింత భారీగా ఈకార్యక్రమం నిర్వహించనున్నారు.. నేషనల్ అవార్డు విన్నర్ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ ప్రత్యేక అతిథిగా పాల్గొననున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు, వేలాది మంది తెలుగు, తమిళ, మలయాళ, సినీ ప్రముఖుల మధ్యలోదుబాయ్ గామా వేదికపై ప్రత్యేక సత్కారం చేయాలని భావిస్తున్నట్టు గామా అవార్డుల చైర్మన్ కేసరి త్రిమూర్తులు తెలిపారు. మార్చి 3న దుబాయ్‌లో జరిగే



ఈ అవార్డుల కార్యక్రమానికి తెలుగు సినిమా రంగానికి చెందిన పలువురు ప్రముఖులు హాజరుకా నున్నారు.2021, 2022, 2023 సంవత్సరాల్లో ఉత్తమ చిత్రాలు, నటులు, దర్శకులు, సంగీత విభాగాల్లో గామా అవార్డులు అందజేయన్నుట్టు తెలిపారు. అలాగే ఈటివి యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేస్తూ, ఈసారి కూడ గామా అవార్డు వేడుకను ప్రసారం చేయనుండటం సంతోషంగా ఉందన్నారు. ఆస్కార్ అవార్డు అందుకున్న ఎంఎం కీరవాణి, చంద్రబోస్‌గార్లను ప్రత్యే కంగా గామా గౌరవ్ సత్కార్‌తోపాటు ఎస్పీబాలు స్మృతిగా గామా ఎస్పీబి గోల్డెన్ వాయిస్ అవార్డును గాయకుడు మనోకు అందిస్తున్నామని గామా అవార్డుల దర్శకులు ప్రసన్న సాలంకి తెలిపారు. మరో సారి ఈవేడుకకు జ్యూరీ సభ్యురాలిగా వెళ్లనుండటం ఆనందంగా ఉందని ఎంఎం శ్రీలేఖ తెలిపారు.

## 'సిద్ధార్థ్ రాయ్' నుంచి మరో పాట



టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్ హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు దీపక్ సరోజ్ సిద్ధార్థ్ రాయ్ మూవీతో హీరోగా అరంగేట్రం చేయబోతున్నాడు.హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి.యశస్వి దర్శకత్వం వహిస్తు న్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అలాగే స్టార్ కంపోజర్ రధన్ స్వరపరిచిన పాటలు ఆకట్టుకున్నాయి.. ఇపుడు థర్డ్‌సింగిల్ 'నువ్వెవరో..మరి' పాటను విడుదల చేశారు.. రధన్ ఈపాట కోసం సోల్ ఫుల్ నెంబర్‌ను కంపోజ్‌చేశారు. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, నిహాన్, విహాన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన కలిసి నిర్మిస్తున్నారు.. ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.

## ట్రైలర్ కంటే సినిమా పదిరెట్లు అద్భుతంగా ఉంటుంది

హనుమాన్ ట్రైలర్ రోజువచ్చింది.. హీరో తేజ సజ్జ, దర్శకుడు ప్రశాంత్ వర్మ మాగ్నమ్ ఓషన్ హను-మాన్ మాస్ థియేట్రికల్ ట్రైలర్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు.. దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, నిర్మాత నమ్మకం ఇవ్వటంతో ఎప్పటినుంచో అనుకుంటున్న సూపర్‌హీరో సినిమా చేయాలని నిర్ణయించుకున్నానని, మనందరి ఇష్టదైవం హనుమంతుడు అని..ఆయనే రియల్ హీరో .అన్నారు.. టీజర్‌కంటే ట్రైలర్ నచ్చిందని భావిస్తున్నానని, ట్రైలర్‌కంటే సినిమా పదిరెట్లు



అద్భుతంగా ఉంటుందన్నారు. తప్పకుండా థియేటర్లలో చూడాల్సిన మూవీ అన్నారు. సంక్రాంతి పండక్కి ఇలాంటి సినిమా రావటం కరెక్ట్ అని నమ్మామని తెలిపారు.. హిందీలో కూడ మంచి స్పందన వచ్చిందన్నారు. మా దగ్గర పెద్దస్టార్స్ ఎవరూ లేరని, మా దగ్గరున్న ఒకే ఒక్కస్టార్ హనుమంతుడు అని అన్నారు. ఇంతకంటే పెద్దస్టార్ ఇండియాలో ఎవరూ లేరని నమ్ముతున్నానని అన్నారు. కంటెంట్‌పై ఉన్ననమ్మకంతో ప్రేక్షకుల వద్దకు రాబోతున్నామని తెలిపారు. కార్యక్రమంలో హీరో తేజ సజ్జ మాట్లాడుతూ, అందరినీ అలరించాలని ఈసినిమా కోసం వందకి వందశాతం కంటే ఎక్కువ కష్టపడి పనిచేశానని అన్నారు. విజయం వరిస్తుందనే ఆశిస్తున్నానని అన్నారు. మామూలు కుర్రాడికి దేవుని ఆశీస్సులతో సూపర్ పవర్స్ వస్తే వాడు చేసే అసాధరణ పనులు ఏమిటనేది ఈ సినిమా కథ అన్నారు. ఇపుడు నా పరిస్థితి కూడఅలాగేఉందన్నారు. వరలక్ష్మీశరత్‌కుమార్, అమృత అయ్యర్, నిర్మాత నిరంజన్‌రెడ్డి,చైతన్య తదితరులు మాట్లాడారు.. వచ్చే ఏడాది సంక్రాంతి పండక్కి జనవరి12న విడుదల కానుంది.


## తెలుగుతెరపై ఫ్యాషన్ ప్రపంచం

సుదీప్ వెంకట్, అంకిత సాహ హీరో,.హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ఫాషన్.. ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజీ నేపథ్యంలో సాగే ప్రేమకథ ఇది.. ఈసినిమాను తోలు బొమ్మలాట ఫిల్మ్స్ బ్యానర్‌పై డాక్టర్ అరుణ్ మొండితోక, నరసింహ, ఏ.పద్మనాబరెడ్డి నిర్మిస్తున్నారు. ఫాషన్ చిత్రంతో ఫ్యాషన్ డిజైనర్ అరవింద్ జోషువా దర్శకుడిగా తెలుగుతెరకు పరిచయం అవుతున్నారు. మంగళవారం హైదరా బాద్‌లో ఫాషన్ చిత్రం లాంఛనంగా ప్రారంభమైంది. ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల క్లాప్ ఇవ్వగా, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ మొండితోక కెమెరా స్విచ్ఛాన్ చేయగా, దర్శకుడు వేణు ఊడుగుల గౌరవ దర్శకత్వం వహించారు.. నిర్మాత పద్మనాభరెడ్డి స్క్రిప్టును దర్శకుడు అర వింద్ జోషువాకు అందించారు. శేఖర్ కమ్ముల మాట్లాడుతూ, ఈ స్టోరీ రాయ టం, దాన్ని నవలగా ప్రచురించటం, సినిమా తీసే ప్రయత్నం.. నాకు అన్నీ తెలియజేస్తూ ఉన్నాడు అరవింద్ అన్నారు.. ఇది చాలా మంచి కథ అన్నారు.. నేడు అంతా కొత్తవాళ్లతో తీసిన హ్యాపీడేస్‌లా ఫాషన్ కూడ యూత్‌ను ఆకట్టుకుని ఇన్‌స్పైర్‌చేసే మంచి సినిమా అవుతుందని అన్నారు. నిర్మాత అరుణ్ మొండితోక, దర్శకుడు వేణు, నిర్మాత ఏ.పద్మనాభరెడ్డి, దర్శకుడు అరవింద్ జోషువా మాట్లాడారు. సందీప్ వెంకట్, అంకిత సాహ నటిస్తున్నారు.



## సుహాస్, సంకీర్త విపిన్ జోడీగా కొత్త చిత్రం

నటుడిగా గుర్తింపు పొందిన కలర్‌ఫొటో ఫేమ్ సుహాస్‌హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్ ప్రొడక్షన్ నెం4 చిత్రంఆ సోమవారం లాంఛనంగా ప్రారంభమైంది... సందీప్ రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తున్నారు. సంకీర్త విపిన్ హీరోయిన్. ప్రముఖ నిర్మాత శిరీష్ సమర్ప



కుడిగా ఉన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు సినీ ప్రముఖులు హాజరయ్యారు. తొలిసన్నివేశానికి ప్రశాంత్‌నీల్ క్లాప్ కొట్టారు.. అనిల్ రావిపూడి కెమెరా స్విచ్ఛాన్‌చేశారు.. బలంగ వేణు గౌరవ దర్శకత్వం వహించారు.. దిల్‌రాజు, శిరీష్ స్క్రిప్టును అందజేశారు.. బలగం తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్‌లో రెండో చిత్రమిది..

## 'అభిరామ్' టీజర్

లెజెండరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీనివాసులు నిర్మాతగా రామకృష్ణార్జున్ దర్శ కుడిగా వస్తున్న సినిమా అభిరామ్.. ఈసినిమాకు సంబంధించిన టీజర్‌ను ఇటీవలే ప్రముఖ నిర్మాత ప్రసన్నకుమార్ చేతులమీదుగా విడుదల చేశా రు.అనంతరం ప్రసన్నకు మార్ మాట్లాడారు.. ఇప్పటికే ఆడియో టిప్స్ మ్యూజిక్ లో విడుదలై మంచి సక్సెస్‌ను అందుకుందన్నారు. పాటలకు చాలా మంచి స్పందన వచ్చిందన్నారు. ఈసినిమా ఒక మంచి లవ్‌స్టోరీతో కూడిన కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కన్పిస్తోందన్నారు.



## 'కరీంనగర్స్ మోస్ట్ వాంటెడ్'

పొలిటికల్ క్రైమ్ డ్రామా వెబ్‌సిరీస్ 'కరీంనగర్స్ మోస్ట్ వాంటెడ్' .. ఇపుడు టాక్ ఆఫ్‌ది టౌన్‌గా మారింది.. స్ట్రీట్ బీట్జ్ సినిమా నిర్మాణంలో బాలాజీ భువనగిరి దర్శకత్వం వహించారు.. ఈవెబ్‌సిరీస్ డిసెంబర్ 22న ఆహా ఓటిటిలో విడుదల కానుంది.. ప్రస్తుతం ట్రైలర్, కరీంనగర్‌న వాలే పాటకు మంచి స్పందన వస్తోంది.. కరీంనగర్‌లో నలుగురు సామాన్య కుర్రాళ్ల జీవితాలను ఆసక్తికరంగా పరిచయంచేస్తూ మొదలైన ట్రైలర్, యాక్షన్, డ్రామా, ఎమోషన్స్‌తో కట్టిపడేసింది. ట్రైలర్‌లో అద్భుతమైన పెర్ఫామెన్స్‌లు కన్పించాయి..



# స్వశక్తితో ఎదిగిన వ్యాపార సామ్రాజ్ఞులు




ఆంత్రప్రెన్యూర్‌షిప్.. అంటే వ్యాపారం మొదలు పెట్టడం మాత్రమే కాదు! ఆలోచనతో మెప్పించాలి. దాన్ని విజయ తీరాలకు నడిపించాలి. దీనిలో ప్రధాన పాత్ర నాయకత్వానిదే. అలా తమ ఆలోచనను ముందుకు తీసుకెళ్లి విజయవంతమైన నాయకురాళ్లు వీళ్లు. హురున్ ఇండియా స్వశక్తితో ఎదిగిన మహిళల జాబితాకెక్కిన అతిపిన్న వ్యాపార సామ్రాజ్ఞులు.

**బిడ్డ కోసం ఆలోచిస్తే...** రోజుకు రూ.1200 ఒకప్పుడు గజల్ అలఘ్ జీతం. అప్పుడు అమ్మను ఆనందంగా షాపింగ్‌కు తీసుకెళ్లడం. భర్తతో సంతోషంగా జీవించడంపైనే దృష్టంతా. తనది హరియాణ. పంజాబ్ యూనివర్సిటీ నుంచి బిసిఎ, న్యూయార్క్ అకాడమీ ఆఫ్ ఆర్ట్ నుంచి మోడరన్ ఆర్ట్‌లో కోర్సునీ పూర్తిచేశారు. కార్పొరేట్ ట్రైనర్‌గా కెరియర్ ప్రారంభించారు. అప్పటిదాకా వ్యాపార ఆలోచనే లేదు. అమ్మయ్యాక మాత్రం తన ప్రపంచమంతా బాబే! వాడికేమో బేబీ ఉత్పత్తుల్లో రసాయనాల కారణంగా అలర్జీ మొదలైంది. ఎంత ప్రయత్నించినా సహజ ఉత్పత్తులే దొరకలేదు. దీంతో సొంతంగా పరిశోధించి రసాయనాల్లేని ఉత్పత్తుల తయారీ ప్రారంభించారు. తన పిల్లలు సరే.. ఇతరుల పరిస్థితును ఆలోచించాక 2016లో భర్తతో కలిసి 'మమా ఎర్త్' ప్రారంభించారు. తర్వాత స్కిన్‌కేర్, బ్యూటీ ఉత్పత్తులనూ అందుబాటులోకి తెచ్చారు. ఆసియాలోనే తొలి 'సేఫ్లీ మాన్యుఫాక్చర్డ్ సర్టిఫైడ్ బ్రాండ్‌'గా నిలిపారు. ఆన్‌లైన్ సేవలతోపాటు దేశవ్యాప్తంగా స్టోర్లనీ తెరిచారు. ' మా ప్రతి ఉత్పత్తినీ స్వయంగా ప్రయత్నిస్తా. నా పిల్లలకు ఉపయోగించను అన్న దేన్నీ మార్కెట్‌లోకి ప్రవేశపెటాననే 35 ఏళ్ల గజల్ పార్చ్యాన్, ఫోర్బ్స్ 'శక్తిమంతమైన మహిళ' జాబితాల్లో నిలిచారు. షార్క్‌ట్యాంక్ ద్వారా పలు సంస్థల్లో పెట్టుబడులూ పెట్టారు. తాజాగా ఐపిఓకి తన సంస్థ విలువ రూ.9800 కోట్లు.

**ఆటకు బాధ్యతను జోడించి...** ప్రముఖ సంస్థల్లో ఉద్యోగం.. మంచి సంపాదన ఉంటే స్థిరపడిపోయాం అనిపిస్తుంది. సౌమ్యసింగ్ రాథోడ్ మాత్రం ఎప్పుడూ కొత్తగా ప్రయత్నిం చాలంటారు. ఢిల్లీకి చెందిన ఈమె సైకాలజిస్ట్. యూనివర్సిటీ ఆఫ్‌మాంచెస్టర్ నుంచి పిజి పూర్తిచేశారు. మూడేళ్ల కార్పొరేట్ జీవితాన్ని కాదని.. జోరూమ్స్, జోస్టెల్ సంస్థల్లో భూగస్వామురాలయ్యారు. అప్పుడే కొత్తగా ప్రయత్నించా లంటారు. డిల్లీకి చెందిన ఈమె సైకాలజిస్ట్. యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్ నుంచి పిజి పూర్తిచేశారు. మూడేళ్ల కార్పొరేట్ జీవితాన్ని కాదని.. జోరూమ్స్, జోస్టెల్ సంస్థల్లో భాగ స్వామురాలయ్యారు. అప్పుడే ఆమెను గేమింగ్ రంగం ఆకర్షించింది. దీంతో 2018లో స్నేహితుడితో కలిసి 'విన్‌జో' ప్రారంభించారు. నిజానికి దానికంటే ముందు.. దేశంలో ఎన్నో యాప్‌లున్నా కొద్దికాలానికే ఎందుకు వెనుదిరుగుతున్నాయని సౌమ్య పెద్ద పరిశోధనే చేశారు. భాషే పెద్ద అడ్డంకి అని తెలిశాక స్థానిక భాషల్లో ఆటలను అందుబాటులోకి తెచ్చారు. అదేమో విజయం సాధించి.. పెట్టుబడులను ఆకర్షించింది. మూడేళ్లలోనే ధోనీతో ప్రకటనలు చేయించే స్థాయికి ఎదిగారు. 'లాభాలే ప్రధానమని ఆలోచించలేదు. అందుకే గేమ్ ప్లాట్‌ఫామ్‌లో రకరకాల చెక్ పాయింట్స్‌ను ఏర్పాటు చేశాం. 2 గంటల కంటే ఎక్కువ సమయం కేటాయిస్తే హెచ్చరిస్తాం. ఉచిత ట్యూటోరియల్స్‌నీ అందించాం. అందుకే పది కోట్ల మందికి చేరువయ్యాలనే 35 ఏళ్ల సౌమ్య లక్షలమంది ఇన్‌ఫ్లుయెన్సర్లకీ ఉపాధినిస్తున్నారు. హురున్, ఫోర్బ్స్ జాబితాల్లోనూ స్థానం సంపాదించారు. తన సంస్థ విలువ రూ.3వేల కోట్లకు పైమాటే.




**ఆహారం, అంత్రప్రెన్యూర్‌ని చేసింది...** 'ఓటమిని అంగీకరించ డానికి వెనకాడొద్దు.. అప్పుడే గెలుపు వరిస్తుందంటారు 36 ఏళ్ల రాజోషి ఘోష్, ఆ తీరే ఆమెను యూనికార్న్ సంస్థ




'హసుర'కి అధినేత్రిని చేసింది. తనది బెంగళూరు. నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ నుంచి కంప్యూటేషనల్ జీనోమిక్స్‌లో డిగ్రీ పూర్తయ్యాక రాజోషి బయోఇన్ఫర్మాటిక్స్ రిసెర్చర్‌గా చేరారు. కానీ అది తనకు ఆసక్తిగా అనిపించలేదు. దీంతో ఆదరణ పెరుగుతున్న టెక్నాలజీ, బిజినెస్ స్కిల్స్ కోర్సులు చేసి, చెన్నూ వచ్చారు .కొన్ని సంస్థలకు టెక్నికల్ సేవలందించారు. తను భోజన ప్రియురాలు. కానీ స్థానిక రుచులను ప్రయత్నించే వీలే చిక్కలేదు. ఆన్‌లైన్ సేవల కోసం వెదికినా దొరకలేదు. దీంతో తనే సొంతంగా 'ఫైండ్ ఎ కడాయి' ప్రారంభించారు. యాప్‌లో లోపాలను సరిదిద్దడానికి స్నేహితుడు తన్మయ్ సాయం కోరారు. అది విజయవంతం అవడంతో ఇద్దరూ కలిసి 34 క్రాస్ ప్రారంభించారు. దాని ద్వారా కొంత మొత్తం తీసుకొని ఎన్నో సంస్థలకు యాప్‌ల పరంగా సాయ మందించారు. దీన్నే వ్యాపారంగా మలిస్తే అన్న ఆలోచన వచ్చింది రాజోషికి. అలా 2017లో 'హసుర' ప్రారంభమైంది. స్టార్టప్‌లకు కన్సల్టేషన్ అప్లికేషన్ తయారీ వంటివన్నీ చేసేస్తుందీ సంస్థ. కొత్త ఆలోచనతో పెట్టుబడులు ఆకర్షించడమే కాదు. గత ఏడాది 'హసుర' యూనికార్న్ హోదానీ దక్కించుకుంది. ❑

# 4వ పాశురం

**ఆళి మళైక్కణ్ణా! ఒన్రు నీ కూకరవేల్,**
**ఆళియుళ్ పుక్కుముకన్దు కొడార్తేఱి**
**ఊళిముత్వన్ ఉరువమ్బోల్ మెయ్‌కఱుత్తు**
**పాళియన్దోలుడైప్పఱ్బనాపన్‌క్కైయిల్**
**ఆళాపోల్ మిన్ని వలమ్బురిపోల్ నిన్ఱతిర్న్దు**
**తాళాదే శార్ఙముదైత్త శరమళై పోల్**
**వాళవులకినిల్ పెయ్‌తిడాయ్, నాంగళుమ్**
**మార్గళి నీరాడ మకళ్‌న్దేలో రెమ్బావాయ్ .**



## తిరుప్పావై

**భావం :** వరుణదేవుడు గంభీరస్వభావము కలవాడు. సముద్రములోని నీటిని పీల్చుతాడు. ఆకాశమును అధిరోహిస్తాడు. నీలిమేఘశ్యాముడు సర్వవ్యాపి. విశాలమైన సుందర భుజములు గలవాడు. పద్మనాభుడు. అతని చేతిలోని చక్రమువలె ప్రకాశించునట్లుగా మెరయాలి. పాంచజన్యము చేయు శబ్దములా ఉరుమాలి. దక్షిణబాహువునగల సుదర్శన చక్ర మువలె మెరయాలి. శార్‌ఙ్గమునుండి వెలువడు బాణములవలె ఆలస్యముకాకుండ వర్షించాలి. లోకములు సుఖించాలి. సంతోషంగా ఆ వర్షములో మార్గ శిర స్నాముచేద్దాం అనుచు గోపికలను రండి అంటు కోరుతున్నది.

**ఫలం :** 'సత్సంగం లభిస్తుంది ' ❑

# ముందే మాట్లాడుకోవడం మంచిది

భార్యాభర్తల మధ్య ఎంత ప్రేమైనా ఉండొచ్చు. కానీ కొన్ని హద్దులు మాత్రం తప్పనిసరిగా ఉండాలి. అవే భవిష్యత్తులో మీరు ఇబ్బందుల బారిన పడకుండా చూస్తాయి.


- పెళ్లి నిశ్చయం అవగానే అతనితో ప్రతి చిన్న విషయాన్నీ చర్చించడం మొదలు పెడుతున్నారా? ఈ తీరు సరి కాదు. అప్పటికి అవి సంతోషంగా అనిపించినా తర్వాత అవే సమస్యలుగా మారతాయి. మన ఇష్టాయిష్టాలను పంచుకోవడంలో తప్పులేదు. కానీ మన గతం గురించి పూసగుచ్చినట్లు ప్రతిదీ చెబితే భవిష్యత్తులో వైవాహిక జీవితంలో సమస్యలు తలెత్తవచ్చు.
- మీ బలహీనతలను అవతలి వారితో విపులంగా పంచుకోవడమూ మంచిది కాదు. భవిషత్తులో అవే వారికి ఆయుధాలుగా మారతాయి.
- మనమధ్యలో డబ్బు ప్రస్తావన రాకూడదు లాంటి మాటలు పక్కనపెట్టి.. ఆర్థికాంశాల



గురించి తప్పనిసరిగా మాట్లాడుకోవాలి. జీతం.. ఖర్చులు వంటివి ముందుగానే ప్రణాళిక వేసుకుంటే మంచిది. ఇద్దరూ ఉద్యోగస్థులైతే ఇంటిపని పంచుకోవడం వంటివి చర్చించుకోవడం తప్పనిసరి. అవతలి వ్యక్తి వీటికి సానూలంగానే ఉన్నారా తెలుసుకోండి. లేదంటే పెళ్లి తర్వాత చిన్న విషయాలు అనుకున్నవే పెద్దగా మారి ఇబ్బందులు తెచ్చిపెడతాయి. ❑

# మురికి దువ్వెనకి.. వెనిగర్ !

దువ్వెనలో మురికి పేరుకుని నల్లగా కనిపిస్తే తప్ప దాన్ని శుభ్రం చేయాలన్న ధ్యాసే ఉండదు కొందరికి. కానీ ఆ నిర్లక్ష్యం మనకి ఎంత చేటు చేస్తుందో తెలుసా? తల్లో చుండ్రు, ఇన్‌ఫెక్షన్లు రావడానికి ఈ మురికే కారణం. అందుకే ఎప్పటికప్పుడు దువ్వెనలని ఇలా శుభ్రం చేసేకుందాం...



- బేకింగ్ సోడాలో కాసిని నీళ్ల కలిపి ఈ మిశ్రమంలో దువ్వెనను కనీసం అరగంట నాననివ్వాలి. ఆపై టూత్ బ్రష్‌తో తేలిగ్గా శుభ్రం చేసేయొచ్చు.
- వెడల్పాటి గిన్నెలో కొద్దిగా షాంపూ వేసి, తగినన్ని నీళ్లు కూడా వేసి ఆ నీటిలో హెయిర్ బ్రష్‌ను ఓ ఐదు నిమిషాలు ఉంచాలి. మురికంతా పోయి దువ్వెన శుభ్రపడుతుంది.
- వెనగర్ సహజ క్రిమిసంహారకం. ఒక బౌల్‌లో కొద్దిగా వెనిగర్ వేసి తగినన్ని నీళ్ల కలిపి దువ్వెనలని ఉంచాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో కడగాలి. వెనిగర్‌కి బదులుగా నిమ్మరసాన్నీ ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చు. ఇవి మురికిని తొలగించడంతోపాటు చక్కని పరిమళాన్ని కూడా ఇస్తాయి. ❑

# మెనోపాజ్ దశలో బరువు తగ్గేందుకు !

చాలామంది మహిళలు మెనోపాజ్ దశలో బరువు పెరగడం సహజం. శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల స్థాయులు తగ్గిపోవడం, వయసు పెరిగే కొద్దీ కండరాల దారుఢ్యం తగ్గి.. శరీరంలో కొవ్వు పేరుకుపోవడం మొదలైన కారణాలే ఈ సమస్యకు కారణమవుతాయంటున్నారు నిపుణులు. అలాగే వయసు పైబడే కొద్దీ శరీరంలో జీవక్రియల రేటు మందగించడం వల్ల క్యాలరీలు కరిగించే శక్తి కూడా రోజు రోజుకీ క్షీణిస్తుంది. అయినప్పటికీ క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, సరైన ఆహార నియమాలు పాటించడం.. వంటి వాటి వల్ల బరువు తగ్గే అవకాశం ఉంది. ఈ క్రమంలో మెనోపాజ్ దశలో బరువు తగ్గాలంటే ఎలాంటి విషయాలు దృష్టిలో ఉంచుకోవాలో తెలుసుకుందాం..

**సమతులాహారం..** మెనోపాజ్ దశలోకి చేరిన మహిళలు బరువు పెరగకుండా ఉండాలంటే క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడంతో పాటు సమతులాహారం తీసుకోవడం కూడా ముఖ్యమే. దీనికోసం తాజా పండ్లు, కూర గాయలు, వంటి పోషకాలు ఎక్కువగా లభించే ఆహార పదార్థాల్ని తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. అలాగే సంబంధత నిపుణులను సంప్రదించి వాళ్ల సలహా మేరకు ఆహారంలో మార్పులు చేసుకుంటే మెరుగైన ఫలితాలు పొందచ్చు.



**వ్యాయామం...** వయసు పైబడే కొద్దీ రకరకాల ఆరోగ్య సమస్యలతో పాటు బరువు పెరగడం కూడా ఒక పెద్ద సమస్యగా మారుతుంది. ముఖ్యంగా మెనోపాజ్ దశలోకి చేరిన మహిళల విషయంలో పెరిగే బరువుతో పాటు పలు అనారోగ్యాలూ వేధిస్తాయి. వీటి నుంచి విముక్తి పొందాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ఓ మార్గం. ఇంట్లో రోజువారీ పనులతో పాటు ఉదయం లేదా సాయంత్రం వాకింగ్ చేయడం, నిపుణుల సలహాతో జిమ్‌లో చేరడం, పలు వ్యాయామాలు చేయడం అవసరం. దీనివల్ల బరువు తగ్గడం మాత్రమే కాదు.. ఆరోగ్య సమస్యలకూ చెక్ పెట్టచ్చు.

**ఒత్తిడి నుంచి విముక్తికి ...** మెనోపాజ్ దశలో చాలామందికి ఎదురయ్యే రకరకాల ఒత్తిళ్ల వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. ఫలితంగా ఈ సమస్యలు బరువు పెరగడానికి దారితీస్తాయి. మరి దీన్నుంచి విముక్తి పొందాలంటే మెడిటేషన్, యోగా.. వంటి శిక్షణ తరగతుల్లో చేరడం ఉత్తమం. దీనివల్ల అటు ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత సొంతమవుతుంది. ఇటు రాత్రుళ్లు నిద్ర కూడా బాగా పడుతుంది. ఫలితంగా బరువు తగ్గచ్చు.

**సంకోచం వద్దు...** కొంతమంది మహిళలు కొన్ని రకాల ఆరోగ్య సమస్యల గురించి డాక్టర్ వద్ద చెప్పడానికి వెనకాడుతుంటారు. మెనోపాజ్ తర్వాత వచ్చే సమస్యల విషయంలోనూ అలాగే చేస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. మీ సమస్యలన్నింటినీ ఎటాంటి సంకోచం లేకుండా చెప్పగలిగినప్పుడే, ఒకవేళ ఈ దశలో అవసరమైతే.. హార్మోన్ రీప్లేస్‌మెంట్ థెరపీ బ్యాలన్సింగ్ థెరపీ.. లాంటి చికిత్సల గురించి వైద్యులు సూచించే అవకాశం ఉంటుంది. ఆయా చికిత్సల వల్ల కూడా మెనోపాజ్ దశలో బరువు పెరగడాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. ❑

## చలికాలంలో స్నానం ఇలా ..

చలి కాలంలో శరీరాన్ని స్వెటర్లు, క్యాప్‌లతో కప్పేసినా చర్మం పొడిబారి నిర్జీవంగా మారడం, పెదాలు, పాదాల పగుళ్లు, పొడిబారిన జుట్టు వంటి సమస్యలు ఎదురవుతుంటాయి మరి ఇలాంటి వాతావరణ పరిస్థితుల నుంచి మన చర్మాన్ని సంరక్షించుకోవడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకోక తప్పదు.

- ఎలాంటి రసాయనాలు లేకుండా సహజమైన పదార్థాలతో తయారు చేసే ఆర్గానిక్ సోప్‌ని మాత్రమే స్నానానికి ఉపయోగించాలి.
- అలాగే గోరు వెచ్చటి నీటిలో కొన్ని చుక్కల కొబ్బరి నూనె వేసుకుంటే చర్మం పొడిబారకుండా ఉంటుంది.
- స్నానం పూర్తయిన తర్వాత టవల్‌తో చర్మాన్ని మృదువుగా తుడవాలి. అదే పనిగా గట్టిగా రుద్దితే చర్మం పాడైపోతుంది.
- ఆ తర్వాత శరీరాన్ని మాయిశ్చరైజ్ చేయాలి.




ఇందుకోసం స్వచ్ఛమైన పాలను ఉపయోగిస్తే మంచి ఫలితం ఉంటుంది. ఈ క్రమంలో మృదువైన మస్లిన్ వస్త్రాన్ని తీసుకుని పాలలో ముంచి దానిని చర్మంపై మెల్లగా అద్దాలి. ఆ తర్వాత సుమారు 15 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ❑

# చర్మాన్ని సంరక్షించే మాస్క్ !

బొగ్గు పొడితో (యాక్టివేటెడ్ చార్‌కోల్) తయారుచేసిన కొన్ని పూతలు చర్మాన్ని తాజాగా ఉంచుతాయంటున్నారు నిపుణులు.

- కాలమేదైనా చాలామందిని జిడ్డు చర్మం ఇబ్బంది పెడుతుంటుంది. ఇలాంటి వారు యాక్టివేటెడ్ చార్‌కోల్‌తో తయారుచేసిన మాస్క్ క్లెన్సర్‌ని వాడితే అతిగా విడుదలయ్యే నూనెలు తొగిపోతాయి. చర్మం మృదువుగానూ మారుతుంది. అలాగే ఈ మాస్క్ క్లెన్సర్ చర్మం సహజ నూనెల్ని కోల్పోకుండా చేస్తుంది.
- వాతావరణంలో ఉండే దుమ్మూ-ధూళి చర్మంపై చేరడం వల్ల స్వేద రంధ్రాలు మూసుకుపోయే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలో కొద్ది బొగ్గుపొడి కలిసిన ఫేస్ మాస్క్ ఉపయోగిస్తే అది మృతకణాలను తొలగిస్తుంది. మురికి బయటకు వచ్చేలా చేస్తుంది.



అయితే ఈ మాస్కులు వాడే విషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల సలహా మేరకు చర్మ తత్వాన్ని బట్టి ఎంచుకోవాల్సి ఉంటుంది. ❑

# క్రిస్మమస్ స్పెషల్ కుకీస్

## సాఫ్ట్ కుకీస్..

**కావలసినవి :** మైదా-మూడున్నర కప్పులు, వంటసోడా - టీ స్పూను, ఉప్పు-అరటీస్పూను, పంచదార-ఒకటిన్నర కప్పులు, బటర్ కప్పు, గుడ్డు-రెండు, వెనీలా ఎసెన్స్-రెండు టీ స్పూన్లు.



**తయారీ విధానమిలా : ..**

- మైదా, వంటసోడా, ఉప్పుని ఒక గిన్నెలో వేసి కలిపి పక్కన పెట్టుకోవాలి. బటర్‌లోపి పంచదార వేసిక్రీమ్‌లా మారేంతవరకు బీటర్‌తో కలపాలి. తరువాత ఈ క్రీమ్‌ను రెండు గంటలు రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి. రెండు గంటల తరువాత బటర్ క్రీమ్‌లో గుడ్లసొన, వెనీలా ఎసెన్స్, మైదా మిశ్రమం వేసి ముద్దగా కలుపుకోవాలి పిండి ముద్దను రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి.
- రెండు గంటల తరువాత పిండి ముద్దను రొట్టెల్లా వత్తుకోవాలి. ఈ రొట్టెను క్రిస్మమస్ ట్రీ, స్టార్స్, బొమ్మల ఆకారంలో కట్ చేసి బేకింగ్ ట్రేలో పెట్టాలి. కుకీస్ ఆకారాన్ని బట్టి ఫుడ్ కలర్ వేసుకోవచ్చు. ఈ బేకింగ్ ట్రేను 400 డిగ్రీల ఫారిన్ హీట్ వద్ద పదినిమిషాలు బేక్ చేస్తే ఎంతో రుచికరమైన క్రిస్మమస్, సాఫ్ట్‌కుకీస్ రెడీ.

## సుగర్ కుకిస్

**కావలసినవి :** బటర్-పావు కప్పు, క్రీమ్ చీజ్-పావు కప్పు, పంచదార - ఒకటిన్నర కప్పులు, గుడ్లు-రెండు, వెనీలా ఎసెన్స్-ఒకటిన్నర టీస్పూన్లు, బాదం ఎసెన్స్-పావు టీస్పూను, మైదా-రెండున్న కప్పు, కార్న్‌స్టార్స్-టేబుల్ స్పూను, వంటసోడా-టీస్పూను, ఉప్పు-పావుటీస్పూను, ఎరుపు, పచ్చరంగు కలిపిన పంచదార -గార్నిష్‌కు సరిపడా.

**తయారీ విధానమిలా :.....** ఒక పెద్దగిన్నెలో బటర్, క్రీమ్ చీజ్, పంచదార, గుడ్లు, వెనీలా, బాదం ఎసెన్స్ వేసి హ్యాండ్ మిక్సర్‌తో ఐదు నిమిషాల పాటు కలపాలి. తరువాత మైదా, ఆర్న్ స్టార్స్, వంటసోడా, ఉప్పు వేసి పిండి ముద్దలా కలపాలి. ఈ పిండి ముద్దను రిఫ్రిజిరేటర్‌లో పెట్టాలి. రెండు గంటల తరువాత తీసి చిన్న చిన్న ఉండలుగా చేసి బేకింగ్ ట్రేలో పెట్టాలి.ఫోర్క్ సాయంతో ఉండపైన ఇంటూ ఆకారంలో ముద్ర పడేటట్లు వత్తాలి. ఇలా అన్నిటినీ వత్తుకున్నాక ఎరుపు, పచ్చరంగు పంచదారను ఈ కుకీస్‌పైన చల్లాలి. ఇప్పుడు బేకింగ్ ట్రేని అవెన్‌లో పెట్టి 350 డిగ్రీల ఫారిన్ హీట్స్ వద్ద పదిహేను నిమిషాలు బేక్ చేస్తే సుగర్ కుకీస్ రెడీ. ❑



## ముత్యాలముగ్గు

14 చుక్కలు
4 వరుసలు
4వరకు సరి చుక్కలు





సి . రాజ్యలక్ష్మి
ఎస్ఆర్ నగర్

## ముగ్గులకు ఆహ్వానం

☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి. ☛ పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి. ☛ ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి. ☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి. ☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి. ☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం. ☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ☛ గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.



**మా చిరునామా:** ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080. మెయిల్ : cheli@vaartha.com

# ఐపిఎల్ వేలంలో రికార్డు బ్రేక్

## రూ.24.75 కోట్లు కొల్లగొట్టిన స్పీడ్‌స్టర్ స్టార్క్

### కమిన్స్‌ను రూ.20.5 కోట్లకు దక్కించుకున్న హైదరాబాద్ సన్‌రైజర్స్




**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ 17వ సీజన్ మినీ వేలంలో ఆస్ట్రేలియా స్పీడ్‌స్టర్ మిచెల్ స్టార్క్ సంచలనం సృష్టించాడు. దుబాయ్ వేదికగా మంగళవారం జరిగిన 2024 ఐపీఎల్ వేలంలో గత రికార్డులన్నీంటినీ స్టార్క్ బద్దలు కొట్టాడు. ఈ లెఫ్టార్మ్ పేసర్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలికాడు. 24.75 కోట్ల రూపాయలతో తన సహచరుడు ప్యాట్ కమిన్స్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ వేలంలో ఇప్పటి వరకూ 20.5 కోట్ల రూపాయలతో ప్యాట్ కమిన్స్‌ను రికార్డును తాజాగా స్టార్క్ అధికమించాడు. 2 కోట్ల రూపాయల కనీస ధర ఉన్న ఈ యార్కర్ కింగ్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్, గుజరాత్ టైటాన్స్ నువ్వా నేనా అన్నట్లు పోటీ పడ్డాయి. ఈ రెండు ఫ్రాంచైజీలు తగ్గేదేలే అన్నట్లు స్టార్క్ కోసం ప్రయత్నించాయి. కానీ చివరకు కోల్‌కతా భారీ ధరకు స్టార్క్‌ను కొనుగోలు చేసింది. ఇదే వేలంలో ఆసిస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను 20.50 కోట్ల రూపాయలకు సన్ రైజర్స్ కొనుగోలు చేసింది. 2 కోట్ల రూపాయల బేస్ ప్రైజ్ వద్ద ప్రారంభమైన బిడ్డింగ్‌లో సన్‌రైజర్స్-రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు జట్టు కమిన్స్‌ను దక్కించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించాయి. చివరకు ఈ బిడ్డింగ్ నుండి బెంగుళూరు డ్రాప్ అవ్వడం వల్ల కమిన్స్‌ను హైదరాబాద్ సొంతం చేసుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఐపీఎల్ హిస్టరీలోనే అత్యధిక ధరకి కొనుగోలైన ఆటగాళ్లుగా స్టార్క్, కమిషన్స్ నిలిచారు. కాగా వీరిద్దరూ ఆస్ట్రేలియా బౌలర్లే కావడం విశేషం. మరోపక్క న్యూజిలాండ్ బ్యాటర్ డారిల్ మిచెల్ కూడా తొలిసారి వేలంలోనే భారీ ధరకు అమ్ముడయ్యాడు. అతడిని చెన్నై సూపర్ కింగ్స్ 14 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్ కప్‌లో మిచెల్ అద్భుతమైన ప్రదర్శన కనపర్చాడు. 9 ఇన్నింగ్స్‌లో 60 సగటుతో 552 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్‌లో టాప్ 5 భారీ కొనుగోళ్లలో స్టార్క్, కమిన్స్ కాకుండా ఇంగ్లాండ్‌కు చెందిన శామ్ కరన్ 18.50 కోట్ల రూపాయలతో పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేయగా, ఆస్ట్రేలియాకు చెందిన కామెరూన్ గ్రీన్‌ను 17.50 కోట్ల రూపాయలకు ముంబాయి ఇండియన్స్, ఇంగ్లాండ్ ఆటగాడు బెన్ స్టోక్స్‌ను 16.25 కోట్ల రూపాయలకు చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకున్నాయి. అలాగే భారత్‌కు చెందిన హర్షల్ పటేల్‌ను 11.75 కోట్ల రూపాయలతో పంజాబ్ కింగ్స్, వెస్టిండీస్‌కు చెందిన అల్జారి జోసెఫ్‌ను 11.50 కోట్ల రూపాయలకు బెంగుళూరు రాయల్ ఛాలెంజర్స్ వేలంలో పాడుకున్నాయి. కాగా యువ ఆటగాళ్లు సమీర్ రిజ్వి, శుభమ్ దూబేలు జాక్ పాక్ కొట్టారు. జాతీయ జట్టుకు ఇంత వరకూ ఆడని ఈ అన్‌క్యాప్డ్ ప్లేయర్స్‌ను వేలంలో ఎవరూ ఊహించని ధర దక్కించుకున్నారు. ఫినిషర్ అయిన శుభమ్ దూబేను రాజస్థాన్ రాయల్స్ 5.8 కోట్ల రూపాయలతో దక్కించుకోగా, సమీర్ రిజ్విని చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా 8.4 కోట్లతో సొంతం చేసుకుంది. దేశవాళీలో విదర్భకు ఆడే శుభమ్ దూబే ఎడమ చేతి వాటం బ్యాటర్‌గా గుర్తింపు ఉంది. ఫినిషర్‌గా గుర్తింపు దక్కించుకున్న దూబేను దక్కించుకోవడానికి రాజస్థాన్ రాయల్స్‌తో పాటు, ఢిల్లీ క్యాపిటల్స్‌లు పోటీ పడ్డాయి. అయినా చివరకు రాయల్స్ అతడిని పాడుకుంది. అన్ క్యాప్డ్ బ్యాటర్ల జాబితాలో 20 లక్షల రూపాయల బేస్ ప్రైస్‌తో వేలంలోకి వచ్చిన దూబే ఏకంగా 5.8 కోట్ల రూపాయలు దక్కించుకోవడం గమనార్హం. అతడి కనీస ధరకు ఇది 29 రెట్లు అధికం. మిడిలార్డర్‌లో మెరుపులు మెరిపించే దూబే ఇటీవలే ముగిసిన సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నమెంట్‌లో ఏడు ఇన్నింగ్స్‌లో 221 పరుగులు చేశాడు. ఇక ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌కు చెందిన రిజ్వీ కోసం చెన్నై, గుజరాత్‌లు పోటీ పడ్డాయి. అన్‌క్యాప్డ్ లిస్ట్‌లో ఉన్న రిజ్వీ కూడా 20 లక్షల రూపాయలతో బరిలోకి దిగి ఏకంగా 8.4 కోట్ల రూపాయల ధర దక్కించుకున్నాడు. రిజ్వీ కోసం ఢిల్లీ కూడా పోటీలోకి వచ్చినా ఆల్ రౌండర్ కోసం చూస్తున్న సీఎస్‌కే అతడి కోసం భారీ ధరకు కూడా వెనుకాడ లేదు. ఇటీవలే ముగిసిన యూపీ టీ 20 లీగ్‌లో 9 ఇన్నింగ్స్‌లోనే 455 పరుగులు చేశాడు. అదే విధంగా వెస్టిండీస్ ఆటగాడు రోవ్‌మన్‌ను 7.4 కోట్ల రూపాయలకు ఢిల్లీ క్యాపిటల్స్, ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్‌ను 6.80 కోట్ల రూపాయలకు హైదరాబాద్ సన్‌రైజర్స్, భారత్ ఆటగాడు ఉమేశ్‌యాదవ్‌ను 5.8 కోట్ల రూపాయలకు గుజరాత్ టైటాన్స్, దక్షిణాఫ్రికాకు చెందిన గెరాల్డ్ కోయెట్జీను 5 కోట్ల రూపాయలకు ముంబై ఇండియన్స్ కొనుగోలు చేసింది. అలాగే ఇంగ్లాండుకు చెందిన క్రిస్ వోక్స్‌ను 4.2 కోట్ల రూపాయలకు పంజాబ్ కింగ్స్, హ్యారీ బ్రూక్‌ను 4 కోట్లకు ఢిల్లీ క్యాపిటల్స్, భారత్‌కు చెందిన శార్దూల్ ఠాకూర్‌కు 4 కోట్ల రూపాయలతో చెన్నై సూపర్ కింగ్స్, న్యూజిలాండ్ రచిన్ రవీంద్రను 1.8 కోట్ల రూపాయలకు చెన్నై సూపర్ కింగ్స్ వేలంలో దక్కించుకున్నాయి.

# వార్నర్‌ను బ్లాక్ చేసిన సన్ రైజర్స్

## అభిమానుల ఆగ్రహం




**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** హైదరాబాద్ అభిమానులంతా వార్నర్ బాయ్ అని పిలుచుకునే ఈ ఆసిస్ ఓపెనర్‌ను సన్ రైజర్స్ తన ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్ ఖాతాలలో బ్లాక్ చేసింది. ఈ విషయాన్ని స్వయంగా వర్నేరే స్క్రీన్ షాట్స్ తీసి మరీ వెల్లడించాడు. సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఏకైక ఇండియన్ ప్రీమియర్ లీగ్ ట్రోఫీని అందించిన డేవిడ్ వార్నర్‌కు మరో అవమానం జరిగినట్లయింది. దీంతో హైదరాబాద్ అభిమానులు ఈ ఫ్రాంచైజీపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2021లో అతడిన కెప్టెన్సీ నుండి తప్పించి దారుణంగా అవమానించిన హైదరాబాద్ సన్స్ రైజర్స్ మరోసారి ఇప్పుడు అదే పనిచేసింది. అసలేం జరిగిందనేఇ తెలుసుకుంటే ఇండియన్ ప్రీమియర్ లీగ్ మినీ వేలం-2024 సందర్భంగా ఆసీస్ సూపర్ స్టార్స్ పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్‌లు భారీ ధర దక్కించుకున్న విషయం తెలిసిందే కమిన్స్‌కు 20.50 కోట్ల రూపాయలు వెచ్చించిన హైదరాబాద్ సన్ రైజర్స్ ట్రావిస్ హెడ్‌కు 6.8 కోట్ల రూపాయలకు పెట్టింది. ఈ ఇద్దరికీ శుభాకాంక్షలు చెప్పేందుకు గాను వార్నర్ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టాలని చూశాడు. కానీ సన్ రైజర్స్ మాత్రం వార్నర్‌ను బ్లాక్ చేసింది. సన్ రైజర్స్ తనను బ్లాక్ చేసిందని స్క్రీన్ షాట్స్ షేర్ చేస్తూ ట్రావిస్ హెడ్ షేర్ చేసిన పోస్టును రీపోస్ట్ చేయాలని ప్రయత్నిస్తే సన్ రైజర్స్ నన్ను బ్లాక్ చేసిందని ట్విట్టర్ వేదికగా వెల్లడించాడు. వార్నర్ ఈ పోస్టు చేసిన వెంటనే అతడి అభిమానులు హైదాబాద్ ఫ్రాంజైజీపై తీవ్ర ఆగ్రహాలు వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల క్రితం వార్నర్‌ను సారధిగా తప్పించిన అతడిని అవమానించింది చాలక ఇప్పుడు ఇలా కూడా చేసి సన్ రైజర్స్ మరింత దిగజారిందని మండిపడుతున్నారు. తమ జట్టుకు ఆడి ట్రోఫీ కూడా అందించిన సారధిపై ఆ జట్టుకు ఏ మాత్రం గౌరవం లేదని అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.


# బౌలర్లకు అనుకూలంగా క్రికెట్‌లో కొత్త రూల్

## బ్యాట్, బంతి మధ్య రసవత్తర పోరు

**హైదరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** టీ 20 క్రికెట్ అంటే సాధారణంగా బౌండరీల వర్షం కురుస్తుంది. ఎంతటి బౌలర్ అయినా 20 ఓవర్ల ఆటలో బ్యాటర్లపై ఆధిపత్యం చూపించడం చాలా అరుదు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అయితే బ్యాటర్ల దెబ్బకు బౌలర్లు బలవ్వాల్సిందే. ఫ్రీ హిట్, పవర్ ప్లే అంటూ బ్యాటర్లకు ఎన్నో అనుకూల మార్పులు చేయడం బౌలర్ల పాలిట శాపంగా మారింది. అయితే బౌలర్లకు ఊరటనిస్తూ ఇండియన్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ) ఒక కొత్త రూల్‌ను ప్రతిపాదించింది. ప్రధానంగా బ్యాట్, బంతి మధ్య పోరు రసవత్తరంగా మార్చే ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా ఇకపై ఒక ఓవర్లో ఫాస్ట్ బౌలర్లకు రెండు బౌన్సర్లు సంధించేందుకు అనుమతించారు. ఇప్పటి వరకూ ఫాస్ట్ బౌలర్లు క్రికెట్‌లో ఒక ఓవర్లో ఒక్క బౌన్సర్ మాత్రమే వేసే నిబంధన ఉంది. ఈ ఏడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ప్రతీ ఓవర్‌లో రెండు బౌన్సర్లకు చాన్స్ ఇచ్చారు. ఈ ప్రయోగాత్మక నిబంధన విజయవంతం కావడంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024కు ఈ నిబంధన కొనసాగనుందని బారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు స్పష్టం చేసింది. కాగా ఈ ఏడాది ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఇంపాక్ట్ రూల్ తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఫిట్ నెస్ లేని ఆటగాళ్లతో పాటు, విశ్రాంతి కావాలనుకున్న వారికీ ఈ రూల్ బాగా కలిసొచ్చింది. అయితే ఈ నిబంధన కారణంగా ఆల్ రౌండర్లకు అవసకాలు రావట్లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో మరి ఓవర్‌కు రెండు బౌన్సర్ల నిబంధన బౌలర్లకు మారుతుందో లేదో చూడాల్సి ఉంది.

# అంతరిక్షం నుంచి తొలిసారి వీడియో ప్రసారం

## లేజర్ కమ్యూనికేషన్‌తో సాధ్యం చేసిన నాసా!



**వాషింగ్టన్, డిసెంబర్ 19:** అంతరిక్ష పరిశోధనల్లో నాసా కీలక పురోగతిని సాధించింది. లేజర్ కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా అంతరిక్షం నుంచి తొలి అల్ట్రా హెచ్‌డీ వీడియోను భూమికి పంపింది. సుమారు 31 మిలియన్ కిలోమీటర్ల దూరం నుంచి ఈ వీడియో ప్రసారం కావడం విశేషం. ఇది భూమి, చంద్రుడి మధ్య దూరం కంటే 80 రెట్లు ఎక్కువ 15 సెకన్ల నిడివి ఉన్న ఈ వీడియోలో అంతరిక్షంలోని వ్యోమనౌకలో ఉన్న టాటర్స్ అనే పిల్లి లేజర్ లైట్‌ను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. డీప్‌స్పేస్ ఆప్టికల్ కమ్యూనికేషన్ ప్రయోగం లో భాగంగా ఈ వీడియోను ప్రసారం చేసినట్లు ట్వీట్ చేసింది. ఈ సాంకేతికత ద్వారా భవిష్యత్తులో అంతరిక్షం నుంచి భూమి మీదకు డేటా, ఫొటో/వీడియోలు పంపేందుకు మానవుల అంగారక యాత్రకు ఉపయోగపడుతుందని తెలిపింది. అంతరిక్షంలో అంగారక -గురు గ్రహాల మధ్య ఉంటూ సూర్యుని కక్ష్యలో తిరుగుతున్న గ్రహ శకలం పైకి ఈ ఏడాది అక్టోబరులో నాసా సైక్లీ అనే వ్యోమనౌకను పంపింది. కొద్ది రోజుల క్రితం దీనిలో ట్రాన్సీవర్ భూమి మీదకు విజయవంతంగా లేజర్ సంకేతాన్ని పంపింది. వ్యోమనౌక నుంచి ఎన్‌కోడెడ్ ఇన్‌ఫ్రారెడ్ సిగ్నల్‌ను అమెరికాలోని శాన్ డియాగో కంటీలో ఉన్న కాల్‌టెక్ పలోమర్ అబ్జర్వేటరీ కేంద్రంలోని హాలే టెలిస్కోప్ అందుకుంది. ఆ తర్వాత దానిని కాలిఫోర్నియాలోని నాసా జెట్ ప్రొపల్షన్ పరిశోధనా కళాశాలకు పంపింది. అక్కడ వీకోడ్ చేసినట్లు డీకోడ్‌చేసినట్లు జేపీఎల్ ప్రాజెక్ట్ మేనేజర్ బిల్ క్లిప్ స్టేయిన్ తెలిపారు. దీంతో మిలియన్ మైళ్ల దూరం నుంచి బ్రాండ్ బ్యాండ్ వీడియోలను ప్రసారం చేయాలన్న తమ లక్ష్యం నెరవేరిందని వెల్లడించారు.

# 255 సార్లు ట్రాఫిక్ ఉల్లంఘించిన స్కూటీ!

## రూ. 1.34 లక్షల జరిమానా

**బెంగళూరు, డిసెంబరు 19:** వాహనాలు రోడ్డు ఎక్కుతున్నాయంటే చాలు.. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే వారిని ట్రాఫిక్ పోలీసులు నిఘా వేసి మరీ పట్టుకుంటారు. తమ వద్ద ఉన్న కెమెరాలతో నెంబర్ ప్లేట్లను క్లిక్‌మనించి చలాన్లు వేస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే వాహనదారులు కూడా ట్రాఫిక్ పోలీసుల నుంచి తప్పించుకునేందుకు అన్నిరకాల ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అయితే ఓ వ్యక్తి మాత్రం ఏకంగా 255 సార్లు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. దీంతో అతడి స్కూటీపై భారీగా జరిమానాలు విధించారు. ఎంతలా అంటే ఆ స్కూటీ మీద ఉన్న ట్రాఫిక్ చలాన్ల మొత్తం చూసి పోలీసులే నోరెళ్ల బెట్టారు. ఎందుకంటే 255 చలాన్లకు మొత్తంగా రూ. 1.34 లక్షల జరిమానాలు వేశారు. ఈ సంఘటన కర్ణాటక రాష్ట్రంలో జరిగింది. బెంగళూరుకు చెందిన ఎలుమలై అనే వ్యక్తి పేరుమీద ఉన్న స్కూటీ గత రెండేళ్ల నుంచి 255 సార్లు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించింది. ఇందుకు ఆ వ్యక్తికి బెంగ ళూరు ట్రాఫిక్ పోలీసులు రూ. 1.34 లక్షల జరిమానా విధించారు. అయితే ఇటీవల పెండింగ్ ట్రాఫిక్ చలాన్ల లెక్క తీసిన బెంగళూరు ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సెంటర్.. ఈ వ్యక్తిపై నమోదైన చలాన్లను చూసి ఖంగుతిన్నారు. దీంతో వెంటనే బకాయిలు చెల్లించాలని ఎలుమలైకి నోటీసులు జారీ చేశారు.

# ఆర్థిక వ్యవస్థలను కుదిపేసిన ద్రవ్యోల్బణం!

**ముంబై, డిసెంబరు 19:** కేవలం భారత ఆర్థిక వ్యవస్థను మాత్రమే కాకుండా యావత్ ప్రపంచాన్ని ద్రవ్యోల్బణం కుదిపేసింది. ప్రజలు కూడా పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణ భారాన్ని మోశారు. అక్టోబరులో నాలుగు నెలల కనిష్ఠ స్థాయి అయిన 4.8శాతానికి పడిపోయింది. అయితే నవంబర్‌లో భారత దేశ రిటైల్ ద్రవ్యోల్బణం పుంజుకుని 5.55 శాతానికి పెరిగింది. ముఖ్యంగా ఈ నెలలో ఆహార ద్రవ్యోల్బణం 8.70శాతంగా నమోదైంది. టోకు ద్రవ్యోల్బణం నవంబరులో పెరుగుదలకు యంత్రాలు, ఖనిజాలు, ఆహార వస్తువులతో పాటు ఇతర రంగాలు దోహదపడినట్లు ఇటీవల వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపింది. రిటైల్ ద్రవ్యోల్బణం కాకుండా ఆహార ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 2.53 శాతం నుంచి నవంబర్‌లో 8.18శాతానికి పెరిగింది. అంతే కాకుండా ఉల్లిపాయల ద్రవ్యోల్బణం నవంబర్‌లో 101.24శాతానికి పెరిగింది. వరి, పండ్ల ద్రవ్యోల్బణం వరుసగా 10.44 శాతం, 8.37శాతంగా ఉంది. నవంబర్‌లో బంగాళదుంపల ద్రవ్యోల్బణం 27.22శాతం వద్ద తక్కువగా ఉంది. ప్రస్తుతం దేశంలో రిటైల్ ఆహార ధరల కంటే హోల్‌సేల్ ఆహార ధరలలో పెరుగుదల ఎక్కువగా ఉందని బార్క్లేస్ పేర్కొంది. దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా పెరిగిన ద్రవ్యోల్బణం ప్రజల జీవన వ్యయాన్ని ప్రభావితం చేసింది. దీని కారణంగా తరచుగా వస్తువులు, సేవల ధరలుపెరుగుదల నమోదైంది. తద్వారా ప్రజలు, కుటుంబాల జీవన వ్యయాలు అనూహ్యంగా పెరుగు తుంది. అలాగే వారి కొనుగోలు స్థోమత తగ్గుతుంది. పెరుగుతున్న ఇంధన ధరలు నేరుగా వస్తువులు, సేవల ధరలను పెంచడం ద్వారా ద్రవ్యోల్బణానికి దోహదం చేస్తాయి. పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా వేతనాలు పెరగకపోతే ప్రజలు ఇబ్బందిపడతారని నిపుణులు అంటున్నారు.





# జెఎస్ లాజిస్టిక్స్ లిస్టింగ్ అదుర్స్




**ముంబై, డిసెంబరు 19:** లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ సొల్యూషన్ ప్రొవైడర్ ఎస్‌జె లాజిస్టిక్స్ ఐపిఒ మంగళవారం స్టాక్ మార్కెట్లలో విజయవంతంగా జాబితా చేయబడింది. ఈ క్రమంలో కంపెనీ గొప్ప లిస్టింగ్ నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ షేర్ల ఇష్యూ ధర కంటే 40 శాతం ప్రీమియం రేటు రూ.175 వద్ద ఎన్ఎస్ఇలో జాబితా చేయబడ్డాయి. లిస్టింగ్ అయిన వెంటనే స్టాక్ రూ.181 రేటుకు చేరాయి. అయితే ఐపిఒ లిస్టింగ్ అయిన కొద్దిసేపటికే ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ కోసం అమ్మకాలకు దిగడంతో స్టాక్ ధర 4శాతం మేర తగ్గించి రూ.167.50 వద్దకు చేరుకుంది. ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం ఐపిఒ డిసెంబరు 12న ప్రారంభమై డిసెంబరు 14న ముగిసింది. ఈ క్రమంలో ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందనను పొందింది. బిడ్డింగ్ చివరి రోజున ఇష్యూ 316 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడి మంగళవారం ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో జాబితా చేయబడ్డాయి. దీని ద్వారా కంపెనీ మార్కెట్ల నుంచి రూ.48 కోట్లను సమీకరించింది. ఇష్యూ కోసం ప్రైస్ బ్యాండ్ ధరను 121-125 రూపాయలుగా కంపెనీ నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా నిర్ణయించింది. జెఎస్ లాజిస్టిక్స్ అనేది లాజిస్టిక్స్, సరఫరా గొలుసు పరిష్కారాలను అందించే వ్యాపారంలో నిమగ్నమైన మల్టీ మోడల్ ట్రాన్స్‌పోర్ట్ ఆపరేటర్. సంస్థ ముఖ్య సేవల్లో ఫ్రైట్ ఫార్వార్డింగ్, కస్టమ్ క్లియరెన్స్, రవాణా నిర్వహణ సేవలు ఉన్నాయి. పైగా కంపెనీకి రెండు సబ్సిడరీ కంపెనీలు కూడా ఉన్నాయి.

# బియ్యం ధరలపై కేంద్రం కీలక నిర్ణయం..



**న్యూఢిల్లీ, డిసెంబరు 19:** బియ్యం ఎగుమతులపై కేంద్రం గతంలోనే ఆంక్షలు విధించింది. అయినా అంతకంతకూ పెరుగుతూ పోతున్న బియ్యం ధరలు సామాన్యుడికి షాక్ ఇస్తూనే ఉన్నాయి. ఈ పరిస్థితిని కంట్రోల్ చేసేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. బియ్యం రిటైల్ ధరను తక్షణమే తగ్గించాలని రైస్ ఇండస్ట్రీ అసోసియేషన్లను కేంద్రం ఆదేశించింది. బాస్మతీయేతర బియ్యం ధరలను సమీక్షించడానికి ప్రజా పంపిణీ శాఖ కార్యదర్శి సంజీవ్ చోప్రాను రంగంలోకి దింపింది. రైస్ ప్రాసెసింగ్ పరిశ్రమ ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ ఖరీఫ్‌లో మంచి దిగుబడి, ఎఫ్‌సిఐలో పుష్కలంగా నిల్వలు, ఎగుమతులపై పరిమితులు ఉన్నప్పటికీ బియ్యం ధరల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండేళ్లుగా బియ్యం వార్షిక ద్రవ్యోల్బణం దాదాపు 12శాతానికి చేరుకోవడం ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశీయ మార్కెట్లో ధరలను సరైన స్థాయికి తగ్గించాలని కోరారు. ఈ ప్రయోజనాన్ని త్వరితగతిన వినియోగదారులకు అందచేయాలని సూచించారు. అదే సమయంలో లాభార్జనపై ఆచితూచి వ్యవహరించాలన్నారు. ఈ మేరకు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. తగినంత స్థాయిలో నాణ్యమైన బియ్యం అందుబాటులో ఉన్నట్లు రైస్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ఎఫ్‌సిఐ స్పష్టం చేసింది. ఒఎంఎస్ఎస్ కింద రిజర్వ్ ధర కిలో 29 చొప్పున అందచేయగలమని వెల్లడించింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని సహేతుకమైన మార్జిన్‌తో వినియోగదారులకు విక్రయించేలా చర్యలు చేపట్టాలని కోరింది. తద్వారా రాబోయే రోజుల్లో బియ్యం ధరలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, డిసెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన మిశ్రమ సంకేతాలతో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్నాయి. రిలయన్స్, ఐటిసి, నెస్లే ఇండియా వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 122.10 పాయింట్లు పెరిగి 71,437.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 34.45 పాయింట్లు పెరిగి 21,453.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.18గా ఉంది. నెస్లే ఇండియా, ఎన్‌టిపిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఐటిసి వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. విప్రో, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మెటల్, ఫార్మా, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్, ఎఫ్ఎంసిజి వంటి షేర్లు రాణించగా, ఆయిల్, కేపిటల్ గూడ్స్, రియాల్టీ, ఐటి షేర్లు డీలాపడ్డాయి. దివాలా పరిష్కార ప్రక్రియలో ఉన్న విమానయాన సంస్థ గోఫస్ట్‌ను కొనుగోలు చేసేందుకు స్పైస్‌జెట్ ఆసక్తి చూపుతున్నట్లు ఆ సంస్థ ధృవీకరించింది. దీంతో మంగళవారం కూడా ఆ కంపెనీ షేర్లు లాభపడ్డాయి.

## వాణిజ్యం

# రెండవ డివిడెండ్‌ను ప్రకటించిన వేదాంత



**ముంబై, డిసెంబరు 19:** వేదాంత సంస్థ తాజాగా రెండవ మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. ఇన్వెస్టర్లకు కంపెనీ ఒక్కో షేరుపై ఏకంగా రూ.11 చొప్పున డివిడెండ్ చెల్లించాలని నిర్ణయించింది. దీని కోసం రికార్డు తేదీని ఫిక్స్ చేసింది. కంపెనీ చేసిన అతిపెద్ద ప్రకటనతో సోమవారం మార్కెట్లు ముగిసే సమయానికి స్టాక్ 1.34 శాతం పెరిగి రూ.260.60 వద్ద ఉంది. అయితే మంగళవారం ఎన్ఎస్ఇలో రూ.262.40 వద్ద స్టాక్ ట్రేడింగ్ కొనసాగించింది. కంపెనీ ఇచ్చిన సమాచారం ప్రకారం డిసెంబరు 18న మార్కెట్ ముగిసిన తర్వాత అర్హత గల పెట్టుబడిదారులకు రూ.1 ముఖ విలువ కలిగిన షేర్‌పై 1100శాతం డివిడెండ్ ఇవ్వబడనుంది. రెండవ మధ్యంతర డివిడెండ్ కోసంకంపెనీ డిసెంబరు 27, 2023ను రికార్డ్ డేట్‌గా నిర్ణయించింది. అంటే ఈ తేదీ నాటికి షేర్లు కలిగి ఉన్న అర్హులైన ఇన్వెస్టర్లకు డివిడెండ్ సొమ్ము చెల్లించబడుతుంది. దీనికి ముందర మే నెలలో కంపెనీ తన పెట్టుబడిదారులకు ఒక్కో షేరుపై రూ.18.50 డివిడెండ్ చెల్లించింది. పైగా ఏప్రిల్ నెలలో అర్హత గల ఇన్వెస్టర్లకు రూ.20.50 డివిడెండ్ ఒక్కో షేరుపై ప్రకటించింది. అంటే మొత్తంగా ఈ యేడాది ఇప్పటి వరకు కేవలం డివిడెండ్ రూపంలోనే ఒక్కో షేరుపై కంపెనీ రూ.50 పెట్టుబడిదారులు అందుకున్నారు. గత నెలలో వేదాంత షేరు ధరలు దాదాపు 9శాతం పెరిగాయి. అలాగే గత యేడాది కాలంలో ఈ షేరు 17శాతం పడి పోయింది. అయిదేళ్లలో వేదాంత కేవలం 30శాతం రాబడిని ఇవ్వడంలో విజయం సాధించింది. వేదాంతా యేడాది గరిష్ట ధర 340.75 రూపాయలుగా ఉండగా, యేడాది కనిష్ట ధర 207.85 రూపాయలుగా ఉంది.

# 'గోఫస్ట్' ఎయిర్‌లైన్స్‌పై స్పైస్‌జెట్ ఫోకస్




**ముంబై, డిసెంబరు 19:** బడ్జెట్ విమానసేవల సంస్థ గోఫస్ట్ నగదు కొరతతో ఈ యేడాది గ్రౌండ్ అయిన సంగతి విదితమే. అయితే దీనిని కొనుగోలు చేసేందుకు తాజాగా స్పైస్‌జెట్ చూస్తున్నట్లు మంగళవారం స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో వెల్లడించింది. బలమైన విమానయాన సంస్థను నిర్మించడంలో ఈ కొనుగోలు సహాయపడుతుందని స్పైస్‌జెట్ భావిస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ ఆర్థిక స్థితిని బలోపేతం చేసేందుకు అనుకూలంగా 270 మిలియన్ డాలర్ల మూలధనాన్ని సేకరించేందుకు డైరెక్టర్ల బోర్డు కూడా ఆమోదం తెలిపింది. ప్రాట్ అండ్ విట్నీ ఇంజిన్ల సరఫరాలో సమస్యల కారణంగా గో ఫస్ట్ మే 3 నుంచి విమాన సేవలను నిలిపివేసింది. కంపెనీ ప్రస్తుతం దివాలా పరిష్కార ప్రక్రియను కొనసాగిస్తోంది. ఈ క్రమంలో స్పైస్‌జెట్ కాకుండా మరో రెండు సంస్థలు గో ఫస్ట్‌ను కొనుగోలు చేయడానికి ఆసక్తిని కనబరిచినట్లు వెల్లడైంది. వీటిలో ఆఫ్రికాకు చెందిన సఫ్రిక్ ఇన్వెస్ట్‌మెంట్స్, షార్జాకు చెందిన స్పైవన్ ఉన్నాయి. గతంలో గోఫస్ట్ దివాలా ప్రక్రియ కింద ఆఫర్ చేయడానికి గడువు 22 నవంబరు 2023న ముగిసింది. అయితే ఇచ్చిన గడువు సమయంలో ఎవరూ గోఫస్ట్‌ను కొనుగోలుచేసేందుకు ఆసక్తి చూపలేదు. గడువు ముగిసిన తర్వాత రుణదాతలకు గడువును పొడిగించడానికి లేదా లిక్విడేషన్ మార్గంలో కొనసాగడానికి రెండు ఆప్షన్లు ఉన్నాయి. అయితే ఇప్పుడు స్పైస్‌జెట్ దీనిపై ఆసక్తి చూపింది. ఈ వార్తల నేపథ్యంలో గత రెండు రోజులుగా కంపెనీ షేర్లు 29శాతానికిపైగా పెరిగాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.